




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 18 | వెల : 4 | మంగళవారం 31 డిసెంబర్ 2024 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12




- భారతరత్న ఇవ్వాలంటూ ప్రత్యేక తీర్మానం
- ఆర్థిక రూపశిల్పి అని కొనియాడిన సిఎం రేవంత్
- మన్మోహన్ దేశ గతిని మార్చిన నేత అని మంత్రుల కితాబు

# మన్మోహన్‌కు శాసనసభ ఘన నివాళి

/హైదరాబాద్,డిసెంబర్30: దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘనంగా నివా ళి అర్పించింది. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆయన సేవలను కొనియాడుతూ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో శ్రద్ధాంజలి ఘటిం చారు. మన్మోహన్ ఆర్థిక సంస్కరణల రూప శిల్పి అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. మన్మోహన్ మృతి నేపథ్యం లో తెలంగాణశాసనసభ ప్రత్యేక సమావే శంలో ఆయన సంతాప తీర్మానం ప్రవేశపె ట్టి మాట్లాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహా దారుగా, ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారని చెప్పారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధాని గా దేశానికి సేవలందించారని పేర్కొన్నా రు. 1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థ కు ఆయన ఊపిరిలూదారని మిగతా 2లో...

## రేవంత్ ఎందులో గొప్పో పవన్‌కే తెలియాలి

- పుష్ప-2 కలెక్షన్లలో రేవంత్‌కు 14శాతం వాటా
- కేంద్రమంత్రి బండి సంచలన కామెంట్స్

/కరీంనగర్,డిసెంబర్30: ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై పరోక్షంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు గొప్పో పవన్ కళ్యాణ్‌కే తెలియాలని అన్నారు. రాష్ట్ర ంలో ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లుగా పవన్ కళ్యాణ్ భావి స్తున్నారా అని ప్రశ్నించారు. పుష్ప -2 మూవీ కలెక్షన్లలో రేవం త్‌కు 14 శాతం వాటా ముట్టిందేమోననే అనుమానం తనకు ఉందని సంచలన ఆరోపణలు చేశారు. మిగతా 2లో...





## మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పివి

- రాజకీయాలకు అతీతంగా ఆర్థిక బాధ్యతలు అప్పగించిన పివి
- మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలన్న తీర్మానానికి ఆమోదం
- పివికి కూడా ఢిల్లీలో గుర్తింపు దక్కాలని కోరిన కెటిఆర్

/హైదరాబాద్,డిసెంబర్30: మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదని చెప్పా రు. మన్మోహన్ సింగ్ హాయాంలోనే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని మన్మోహన్ సింగ్‌ను కేసీఆర్ కోరారని గుర్తుచేశారు. మన్మోహ న్‌కు నివాళి కోసం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అయింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సభ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'దివంగత మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీఆర్ ఎస్ తరఫున పూర్తిగా మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. మన్మో హన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలనే ప్రతిపాదనతో సంపూ ర్ణంగా ఏకీభవిస్తున్నామని అన్నారు. మన్మోహన్ సింగ్ గొప్ప దనాన్ని, సామర్థ్యాన్ని మొదటిసారిగా గుర్తించింది మన తెల ంగాణ బిడ్డ పీవీ నరసింహా రావు అనేది మిగతా 2లో...

## మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్

- ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులకు వినతి



/హైదరాబాద్,డిసెంబర్30: తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని మైక్రోసాఫ్ట్ సిఇవో సత్యనాదెళ్లను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. సత్య నాదెళ్లను ఆయన నివాసంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ ప్రతిపాదనలు.. ఏఐ సిటీలో ఆర్‌అండ్‌డీ ఏర్పాటుకు సహకారంపై చర్చించారు. క్లౌడ్ కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చర్చిస్తూ.. క్లౌడ్ కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కీలక పాత్ర పోషించాలని సీఎం కోరారు. ఓపెన్ ఏఐ నుంచి ఉచిత క్రెడిట్ ఇవ్వాలని మిగతా 2లో...




## ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో పడకండి

- యువతకు ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ హెచ్చరిక

## తెలంగాలో పది మంది ఐపిఎస్‌ల బదిలీ

/హైదరాబాద్,డిసెంబర్30: తెలంగాణలో 10 మంది ఐపీఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన ఐపీఎస్ ఆఫీసర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ ఏఎస్పీగా కాజల్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని భువనగిరి ఏఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, ఆసిఫాబాద్ ఏఎస్పీగా చిత్తరంజన్, కామారెడ్డి ఏఎస్పీగా బొక్కా చైతన్య, జనగామ ఏఎస్పీగా పందిరే చైతన్య రెడ్డి, భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్, కరీంనగర్ రూరల్ ఏఎస్పీగా నగ్రాలే శుభం ప్రకాశ్, నిర్మల్ ఏఎస్పీగా రాజేశ్ మీనా, దేవరకొండ ఏఎస్పీగా పీ మౌనిక బదిలీ అయ్యారు.




## నుమాయిష్‌కు ఏర్పాట్లు పూర్తి

వివరాలు 2లో

- 3న ప్రారంభించనున్న సిఎం రేవంత్

## ప్రజలను ఆకట్టుకునేందుకు కేజ్రీవాల్ విశ్వ ప్రయత్నాలు

వివరాలు 2లో

## విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా సర్వ శిక్షా ఉద్యోగులు సమ్మె విరమించి విధుల్లో చేరండి

25 రోజులుగా కేజీబీవి స్కూల్‌లలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు సమ్మె విరమిస్తే మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతాం

- సర్వ శిక్షా ఉద్యోగుల సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,సీతక్క



/హైదరాబాద్,డిసెంబర్30: గత 25 రోజులుగా సమ్మె చేస్తున్న దాదాపు 19,500 మంది సర్వ శిక్షా ఉద్యోగులు కేజీబీవి ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్ శ్రేయస్సు దృష్ట్యా తక్షణమే సమ్మె విరమించాలని మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క కోరారు. సమ్మె చేయడం వల్ల విద్యార్థులు నష్టపోతు న్నారని కేజీబీవీ పాఠశాలల్లో బడగు బలహీన వర్గాల పిల్లలు చదువుతున్నారని సమ్మె చేస్తూ వారిని అక్కడ చదువుతున్న విద్యార్థులను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయవద్దని సర్వ శిక్షా ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. తాము సుదీర్ఘ కాలంగా కస్తూర్బా గాంధీ పాఠశాలలో చేస్తున్నామని తమని రెగ్యులరైజ్ చేయడం లేదా ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కూల్ మిగతా 2లో...

## న్యూ ఇయర్ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

- సైబరాబాద్ పరిధిలో ఫ్లై ఓవర్ల మూసివేత
- డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు యధాతథం
- అర్ధరాత్రి వరకు మెట్రో రైల్ సర్వీసులు



/హైదరాబాద్,డిసెంబర్30: ఆంగ్ల నూతన సంవత్సరాది మరి కొన్ని గంటల్లో రానుంది. ఈ క్రమంలో ప్రపంచమంతా వేడు కల కు సిద్ధం అవుతుంది. న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో సైబరా బాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ఆంక్షలు విధి ంచారు. డిసెంబరు 31 రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఐటీ కారిడార్‌లో ఫ్లై వర్లను మూసివేయను న్నట్లు పోలీసులు తెలిపారు. ఓఆర్ఆర్‌పై భారీ వాహనాలు, ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనాలను మాత్రమే అనుమ తిస్తా మన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. సిగ్నల్ జంపింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతారని చెప్పారు. మద్యం సేవించిన వారికి పబ్‌లు, బార్ల యాజమానులు ప్రైవేటు వాహనాలు, డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని పోలీ సులు సూచించారు. న్యూఇయర్ వేడుకల దృష్ట్యా డిసెంబరు 31న రాత్రి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు మిగతా 2లో...

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రేవంత్ ఎందులో గొప్పో పవన్‌కే తెలియాలి

(మొదటి పేజీ తరువాయి)

పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ ఎందుకు పెట్టారంటే.. అల్లు అర్జున్ కోసం అన్నట్లుగా ఉందని విమర్శించారు. అల్లు అర్జున్‌కు రేవంత్‌కు ఎక్కడో చేడిందని ఆరోపించారు. ఒక వ్యక్తి గురించి ఇంతగా అసెంబ్లీలో మాట్లాడాల్సిన అవసరం ఏంటని బండి సంజయ్ నిలదీశారు. కాంగ్రెస్‌లో అంత్యర్యుద్ధం జరుగుతోందని బండి సంజయ్ విమర్శించారు. మిాషన్ల విషయంలో మంత్రుల మధ్య సఖ్యత లేదని అన్నారు. కాంగ్రెస్‌లో ఏమైనా జరగొచ్చు.. వాళ్లలో వాళ్లు ఏమైనా చేసుకోవచ్చని షాకింగ్ కామెంట్స్ చేశారు. 14 శాతం కమిాషన్ మిాదే ప్రభుత్వం బతుకుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ముగ్గురు మంత్రుల బండారం బయట పెడతానని హెచ్చరించారు. బ్రోకర్లను పెట్టుకుని బిల్లులు మంజూరు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మంత్రులందరికీ సీఎం కావాలని ఉందని అన్నారు. ఢిల్లీకి డబ్బులు పంపడం వల్లే.. సీఎం పదవి నిలబడుతోందని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకుంటే మంత్రుల కుర్చీలు కూడా ఉండవని బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో పడకండి

**- యువతకు ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ హెచ్చరిక**

హైదరాబాద్,డిసెంబర్30: బెట్టింగ్ యాప్‌లు ఎంతో మంది ప్రాణాలను బలి తీసుకుంటున్నాయని టీజీఆర్టీసీ ఎండీ, ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ అన్నారు. కాసులకు కక్కుర్తిపడి వాటికి ప్రచారం చేయొద్దని సోషల్ మిాడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఆయన సూచించారు. ఈమేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు.'రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావొచ్చని.. ఇన్‌ఫ్లుయెన్సర్లు సోషల్ మిాడియాలో విడుదల చేసే వీడియోల వల్ల అమాయకులు ఆన్‌లైన్ బెట్టింగ్ మహమ్మారికి బానిసలవుతున్నారు. బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. స్వలాభం కోసం ప్రజాశ్రేయస్సును విస్మరించడం ఎంత వరకు సమంజసం? సమాజ క్షేమం పట్టని మిా పెడధోరణులు క్షమించరానివి. కష్టపడకుండానే కాసులు పోగేసుకోవాలన్న ఆలోచన అనర్థమని యువత గుర్తించాలి. స్వార్థ సోషల్ మిాడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల మాటలు నమ్మి ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో పడకండి. ఇలాంటి సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండండి' అని సజ్జనార్ పేర్కొన్నారు.

# నుమాయిష్‌కు ఏర్పాట్లు పూర్తి

**- 3న ప్రారంభించనున్న సిఎం రేవంత్**

/హైదరాబాద్,డిసెంబర్30: ప్రతిష్టాత్మక అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన నుమాయిష్‌కు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. దేశంలోనే అతిపెద్దదైన ఈ ఎగ్జిబిషన్ ప్రతి సంవత్సరం జనవరి 1న నాంపల్లి గ్రౌండ్‌లో వేడుకగా నిర్వహిస్తారు. కానీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా వారం రోజులు సంతాపదినాలుగా ప్రకటించడంతో ఈసారి జనవరి 3కి వాయిదా పడింది. జనవరి 3 నుంచి ఫిబ్రవరి 15 వరకూ జరగనున్న నుమాయిష్ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్‌లు హాజరుకానున్నట్లు సమాచారం. నుమాయిష్‌కు.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి లభించింది. ప్రతి సంవత్సరం కనీసం 25 లక్షల మంది సందర్శకులు ఈ ప్రదర్శనకు తరలివస్తుంటారు. షెడ్యూల్ ప్రకారం ఏటా 46 రోజుల పాటు సాగే ఈ ప్రదర్శన ఈసారి 44 రోజులే జరగనుంది. ఇప్పటికే నాంపల్లి గ్రౌండ్స్‌లో ఎగ్జిబిషన్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేశారు నిర్వాహకులు. నుమాయిష్ ద్వారా ఈసారి 10వేల మంది లబ్ది పొందబోతున్నారు. నాంపల్లి గ్రౌండ్స్‌లోని 26 ఎకరాల్లో ఏర్పాటు అయ్యే నుమాయిష్‌లో.. ఈసారి దాదాపు 2300 స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి. ఇందులో కళాత్మక వస్తువులు, వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్, పిల్లలకు టాయ్స్, ప్లే థీమ్స్, ఫుడ్ కోర్టులు, అమ్యూజ్‌మెంట్ పార్కులు ఇంకా రకరకాల వస్తువులు ప్రదర్శిస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ, ప్రైవేటు వ్యాపారులు ఈ ఎగ్జిబిషన్‌లో స్టాళ్లు నిర్వహిస్తుంటారు. ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్న వారికి స్టాళ్ల కేటాయింపు పూర్తయినట్లు ఎగ్జిబిషన్ నిర్వాహకులు వెల్లడించారు. నుమాయిష్‌లో ఈసారి కొన్ని ప్రత్యేకతలు ఉండబోతున్నాయి. అవేంటంటే, జనవరి 6న మహిళలకు, జనవరి 31న పిల్లలకు స్పెషల్ డేలుగా కేటాయించారు. వాటర్‌కలర్ పెయింటింగ్స్, రంగోలి, ఫ్లవర్ అరేంజ్‌మెంట్స్, మెహందీ పోటీలు ఉండనున్నాయి. సందర్శకులు ఎంట్రీ అయిన 45 నిమిషాల వరకూ ఉచిత వై÷ సదుపాయం కల్పించనున్నారు నిర్వాహకులు. 'ఎగ్జిబిషన్ యాప్' ద్వారా ముఖ్యమైన సమాచారం తెలుసుకోవచ్చు. నుమాయిష్ వెళ్లేవారి కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది.

# మన్మోహన్‌కు శాసనసభ ఘన నివాళి

(మొదటి పేజీ తరువాయి)

సీఎం వివరించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా తెలంగాణ ఏర్పడింది. మన్మోహన్ సింగ్ ఎల్‌పీజీ విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలిపారు. 2004-14 మధ్య ప్రధానిగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. ఉపాధిహామిా, ఆర్టీఐ, ఎన్‌హెచ్‌ఆర్‌ఎంను ప్రారంభించారు. ఆర్థిక స్థితిగతులు మార్చే నిర్మాణాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని సిఎం అన్నారు. సామాజిక విప్లవ కార్యక్రమమైన ఆధార్‌ను మన్మోహన్ ప్రారంభించారు. సరళీకృత ఆర్థిక విధానాలు తెచ్చి ప్రపంచంతో పోటీపడేలా పునాది వేశారు. ఆయన సేవలు భావితరాలు గుర్తుంచుకోవాలి. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఈ సభ తీర్మానం చేస్తోంది. ప్రపంచం గర్వించదగ్గ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు. ఆయన నీతి, నిజాయతీ, నిబద్ధత కలిగిన నేత. జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి. ప్రధాని సహా అనేక హోదాల్లో ఉన్నా నిరాడంబరంగా జీవించారు. ఉపాధిహామిా పథకాన్ని అనంతపురం, మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం .2013లో భూసేకరణ చట్టం తెచ్చి నిరుపేదలకు న్యాయం జరిగేలా చేశారు. 2006లో అటవీ హక్కుల చట్టానికి సవరణలు చేసి ఆదివాసీలను ఆదుకున్నారు. ఐటీ రంగంలో శాసించగలుగు తున్నామంటే మన్మోహన్ విధానాలే కారణం. ఆయన తెలంగాణకు ఆత్మబంధువు. 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన నాయకుడు. తెలంగాణ బిల్లులను 2 సభల్లో పాస్ చేయించిన సారథి. ÷నాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. మన్మోహన్ సింగ్ సరళీకృత ఆర్థిక విధానాలతో దేశాన్ని బలమైన శక్తిగా నిలిపారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు, సామాజిక పరిస్థితి అర్థం చేసుకుని చట్టాల ద్వారా ప్రజల్లో ధైర్యం నింపారన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చేపట్టిన ప్రతి పదవికీ వన్నె తెచ్చారని చెప్పారు మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని భట్టి విక్రమార్క చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే విప్లవాత్మక భూసేకరణ చట్టం వచ్చిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. దేశ క్షేమం దృష్ట్యా మన్మోహన్ సింగ్ న్యూక్లియర్ ఒప్పందం కుదుర్చు కున్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. రైతులకు రుణమాఫీ చేసిన తొలి ప్రధాని మన్మోహన్ సింగ్. సోనియా గాంధీ సూచనల మేరకు ఆయన గొప్ప చట్టాలు తెచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే గ్రామీణ ఉపాధి హామిా చట్టం వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నవారు జవాబుదారీగా ఉండాలని సమాచార హక్కు చట్టం తీసుకొచ్చారు. ప్రజల సొమ్ముతో చేసిన పనుల వివరాలు తెలుసుకొనే హక్కు దీని ద్వారా లభించింది. ఆకలి చావులు ఉండకూడదని ఆహార భద్రత చట్టం తెచ్చారు' అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు.దేశాభివృద్ధికి మన్మోహన్ సింగ్ అనేక గొప్ప విధానాలు తీసుకొచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తు చేసుకున్నారు. ఆయన సాధారణ స్థాయి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారని కొనియాడారు. మన్మోహన్‌ను ఆర్థికమంత్రిగా అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ఎంపిక చేశారని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు పని కల్పించే ఉపాధి హామిా పథకాన్ని మన్మోహన్ తెచ్చారని పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్ పటిష్ఠంగా ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. సామాన్య ప్రజలకు ఆయుధమైన 'ఆర్టీఐ', ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో 'ఆధార్' తెచ్చారన్నారు. మన్మోహన్ సింగ్ హయాంలో రాష్ట్రాల్లో ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేశారని వివరించారు. తెలంగాణ ఏర్పాటులోఆయన క్రియాశీల పాత్ర పోషించారని శ్రీధర్‌బాబు చెప్పారు.

# మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పివి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికైన తర్వాత రాజకీయాలతో సంబంధ లేని ఒక ఆర్థిక వేత్తను ఫైనాన్స్ మినిస్టర్‌గా నియమించారు. 1991లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 'ప్రపంచం మొత్తం వినాల్సిన సమయం వచ్చింది. నా దేశం మేల్కొని ఉంది..' అంటూ ఆర్థిక వేత్తగా సంస్కరణలను ప్రవేశపెట్టే సందర్భంగా మాట్లాడారు. ఆ మాటలు.. ఆయన సిద్ధాంతం, పీవీ నరసింహారావు నాయకత్వం నేడు దేశంలో సమూల మార్పులు తీసుకొచ్చింది. కేవలం 15 రోజులు ఫారెక్స్ నిల్వలు ఉన్న నాటి రోజు నుంచి ప్రపంచమంతా ఆశ్యపడే స్థాయికి దేశాన్ని పరుగెత్తించిన ఆర్థిక సంస్కరణల శీలి డాక్టర్ మన్మోహన్ సింగ్. అనవసరపు డాంభికాలు, ఆర్భాటాలు, హడావుడి లేకుండా సింపుల్ లివింగ్.. హై థింకింగ్ అనే మాటకు పర్యాయపదంగా మన్మోహన్ సింగ్‌ను మనం చెప్పుకోవచ్చు. విశ్వాసం అనే నేటి రాజకీయాల్లో అరుదైన పదం. తనకు అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలందించిన మహానుభావుడు. ఆర్థికమంత్రిగా, తర్వాత ప్రధానిగా పనిచేసి, ఆ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా పూర్తి స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన అభ్యుదయ వాది, నిరాడంబర మనిషి మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్న కాలంలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఏడాదిన్నరపాటు కేంద్ర మంత్రిగా పనిచేశారు. నాటి కాంగ్రెస్ పార్టీతో పొత్తుపెట్టుకుని గెలుపొందిన తర్వాత భాగస్వామ్య పక్షాలను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కేసీఆర్‌కు షిప్పింగ్ మంత్రి పదవి ఇస్తే.. డీఎంకేతో చిక్కుముడి ఏర్పడింది. దీంతో మన్మోహన్ సింగ్ వద్దకు వెళ్లి తాను వచ్చింది పదవుల కోసమో, పోర్టుఫోలియోల కోసమో కాదు.. తెలంగాణ కోసమని చెప్పిన కేసీఆర్.. ఆ మంత్రిత్వ శాఖను డీఎంకేకి ఇచ్చారు. ఈ సందర్భంగా ఏ నిబద్ధతతో వచ్చారో అది ఫలించాలని కోరుకుంటున్నానని కేసీఆర్‌తో మన్మోహన్ అన్నారు. మీారు తీసుకున్న నిర్ణయంతో గుర్తింపు వస్తుందని, కర్మయోగిగా గుర్తించబడతారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తర్వాత.. ఒక గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదు. అలాగే మన్మోహన్ సింగ్ నమ్మారు కాబట్టే.. తెలంగాణ ఉద్యమంలో ఉన్న నిబద్ధత, ఉద్యమానికి ఉన్న బలం, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తి.. అన్నీ ఆయనకు అర్థమయ్యాయి కాబట్టే అనివార్య పరిస్థితుల్లో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పడింది. ఆయన గొప్పతనమేంటంటే.. కేంద్రంలో ఓబీసీలకు ఒక మంత్రిత్వ శాఖ ఉండాలని ప్రధాని వద్దకు 2004, డిసెంబర్ 18న ఒక బృందాన్ని తీసుకెళ్తే, 45 నిమిషాలు సమయమిచ్చిన మన్మోహన్ సింగ్ గంటన్నరపాటు వారితో గడిపారు. ఎన్నో అడ్డంకులు, ఎన్నో అభ్యంతరాలున్నా మన్మోహన్ సింగ్ ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడ్డారు. ఎన్నడూ కూడా, ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా సంస్కరణల బాట నుంచి వెనక్కి తగ్గలేదు. ఆయన్ని మనం సైలెంట్ ఆర్కిటెక్ట్ ఆఫ్ మోడ్రన్ ఇండియా అని పిలువవచ్చు. మన్మోహన్ కాదు ఈయన మౌన మోహన్ సింగ్ అని, మౌన ముని అని పేర్లు పెట్టారు. అయితే అవేవీ పట్టించుకోకుండా ఆయన పని ఆయన చేసుకుంటూ పోయారు. విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొచ్చారు. అవమానం చేస్తే ఆకాశం స్థాయి తగ్గదు. ఎన్ని నిందలు వేసిన మహోన్నతులు వణకరు, బెనకరు. అలాంటి స్థితప్రజ్ఞతను మనం మన్మోహన్ సింగ్‌లో చూశాం అన్నారు. మన్మోహన్ సింగ్ గురించి మాట్లాడుకునేటప్పుడు మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు గురించి కూడా గుర్తుచేసుకోవాలి. కేసీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీకి వెళ్లి మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించాం. అంత్యక్రియల్లో పాల్గొన్నాం. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించాం. అక్కడికి వెళ్లినప్పుడు మన్మోహన్ సింగ్‌కు జరిగిన గౌరవ ప్రదమైన వీడ్కోలు మన పీవీకి జరుగలేదనే బాధ అనిపించింది. మనవాడైన పీవీ నరసింహా రావుకు కూడా ఢిల్లీలో స్మారకం ఏర్పాటు చేయాలని తెలంగాణ శాసన సభ తీర్మానం చేయాలని, తెలంగాణ బిడ్డకు సముచిత గౌరవం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలనే ప్రతిపాదన సభ నుంచి వెళ్తే బాగుంటుంది. ఢిల్లీలో అందరు ప్రధానులకు స్మారకం ఉంది. మన పీవీ నరసింహా రావుకు లేదు. అది మనకు అవమానం, తీరని లోటు. ఈ తీర్మానంతోపాటు దానిని కూడా జతపరిచి పంపించనట్లయితే మన గౌరవం కూడా పెరుగుతుంది. సీఎం ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానానికి సంపూర్ణ తెలుపుతున్నాం. ఆ కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని తెలుపుతున్నాం' అని కేటీఆర్ అన్నారు.

# మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

మైక్రోసాఫ్ట్ సీఈవోకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నాలుగు డేటా సెంటర్లు, హైదరాబాద్ కేంద్రంగా విస్తరణ తదితర అంశాలపై సీఎం చర్చించారు. ఐటి సెక్రటరీ జయేష్ రంజన్ కూడా వీరివెంట సీఈవో సత్యనాదెళ్లను కలిశారు. సత్య నాదెళ్ల వ్యక్తిగత పర్యటన కోసం ఇండియాకు వచ్చారు. ఆయన స్వస్థలం హైదరాబాద్. బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో ఉన్న సత్య నాదెళ్ల ఉన్నారు. ఆయనను అధికారికంగా కాకుండా మర్యాదపూర్వకంగా ప్రభుత్వ పెద్దలు కలిసినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ రంగ అభివృద్ధి కోసం సత్యనాదెళ్ల సూచనలు, సలహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగినట్లుగా తెలుస్తోంది. సత్య నాదెళ్ల హైదరాబాద్‌లో చదువుకుని ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లారు. ఆయన తండ్రి యుగంధర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. ఆయన కొంత కాలం క్రితం చనిపోయారు. లో ప్రొ÷ల్ ఇష్టపడే సత్య నాదెళ్ల ఎక్కువ హంగామా చేయరు. హైదరాబాద్ వచ్చిన విషయం తెలియడంతో ప్రభుత్వ పెద్దలు ఆయనను కలవాలని ఆసక్తి చూపించడంతో అంగీకరించినట్లుగా తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ సీఈవోగా అధికారికంగా పర్యటనలకు గతంలో వచ్చారు. అప్పుడు నేరుగా మైక్రోసాఫ్ట్ ఆర్ అండ్ డీకి వెళ్లి ఉద్యోగులతో సమావేశాలు నిర్వహించేవారు. హైదరాబాద్ మైక్రోసాఫ్ట్ .. అమెరికా తర్వాత అతి పెద్ద క్యాంపస్‌ను నిర్మిస్తోంది, డేటా, క్లౌడ్ రంగాల్లో పెట్టుబడులు పెడుతోంది. సత్య నాదెళ్లతో జరిగి సమావేశానికి పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా వెళ్లారు. అలాగే బీఆర్ఎస్ హయాం నుంచి తెలంగాణలో పెట్టుబడులు, ఇతర అంశాల్లో కీలకంగా వ్యవహరించి సీనియర్ అధికారి జయేష్ రంజన్ కూడా వెళ్లారు. చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి వెళ్లారు. సాఫ్ట్ వేర్ రంగంలో తెలంగాణలో తాము చేపట్టబోయే ప్రాజెక్టులు, ఏఐ సిటీ నిర్మాణం, ఫోర్త్ సిటీ వంటి వాటిపై ముఖ్యమంత్రి సత్యనాదెళ్లకు వివరించినట్లుగా తెలుస్తోంది. వాటిని సక్సెస్ ఫుల్ చేయడంలో నాదెళ్ల సలహాలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు.

# న్యూ ఇయర్ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ఫోర్ వీలర్స్ సంఘం ప్రకటించింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. 500 కార్లు, 250 క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయని అసోసియేషన్ తెలిపింది. ప్రజలు మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని, రోడ్డు ప్రమాదాలు జరగకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ మెట్రో రైళ్లు అర్ధరాత్రి వరకు సేవలందించనున్నాయి. డిసెంబర్ 31 సెలబ్రేషన్స్ సందర్భంగా రాత్రి 12.30 వరకు నడవనున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం అర్ధరాత్రి 12.30కి చివరి రైలు స్టేషన్ నుండి బయలుదేరి 1.15 వరకు డెస్టినేషన్ స్టేషన్లో చేరుకోనున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రకటించారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా అర్ధరాత్రి వేడుకలు ఉండటంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు విస్తృతంగా జరిగే అవకాశం ఉండటంతో సేఫ్ గా ఇంటికి చేరుకునేందుకు మెట్రో ఎంతగానో ఉపయోగపడనుంది.


# విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా సర్వ శిక్షా ఉద్యోగులు సమ్మె విరమించి విధుల్లో చేరండి

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేయాలని సర్వ శిక్షా ఉద్యోగులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. సర్వ శిక్షా కస్తూర్బా గాంధీ పాఠశాలు కేంద్రం పరిధిలో 60 శాతం రాష్ట్రం పరిధిలో 40 శాతం ఉంటుందని ఇప్పటికే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సర్వ శిక్షా ఉద్యోగుల సమస్య తెలంగాణలోనే లేదని దేశ వ్యాప్తంగా ఉందని కేంద్ర ప్రభుత్వం కోరితే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోయి కేంద్రానికి ప్రతిపాదనలు పెడతామని మంత్రి పొన్నం వెల్లడించారు. 25 రోజులుగా కేజీబీవీ ఉపాధ్యాయులు సమ్మె చేయడం వల్ల వారికి విద్యాబోధన జరగక తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణమే సమ్మె విరమించి ఉద్యోగులు విధుల్లో చేరాలని కోరారు. సమ్మె విరమిస్తే వారి సమస్యల పై ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క నేతృత్వంలో ఏర్పడిన సబ్ కమిటీ తో సమావేశానికి పిలుస్తమని సబ్ కమిటీ లో తనతో పాటు మంత్రి శ్రీధర్ బాబు ,ప్రభుత్వ సలహాదారు కేశవ రావు కూడా ఉన్నారని సబ్ కమిటీ లో సర్వ శిక్షా ఉద్యోగుల సమస్యల పై చర్చిస్తామని పేర్కొన్నారు.నాన్ ఫైనాన్సియల్ డిమాండ్స్ లో మహిళా ఉద్యోగులకు మెటర్నరి లీవ్స్ ,సీఎల్ లు తదితర వాటిపై సాధ్యమైనంత వరకు ప్రభుత్వం పరిష్కరమయ్యేలా ప్రభుత్వం చూస్తుందని , ఆర్థికపరమైన డిమాండ్స్ పై సబ్ కమిటీ లో చర్చించిన తరువాత నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.సమావేశంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి , ఎమ్మెల్సీ కోదండరాం, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సర్వ శిక్షా ప్రాజెక్టు డైరెక్టర్ నరసింహా రెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను ఆకట్టుకునేందుకు కేజ్రీవాల్ విశ్వ ప్రయత్నాలు

**● అర్చకులకు రూ. 18 వేల వేతనం ఇస్తామని ప్రకటన**



/ఢిల్లీ, డిసెంబర్ 30: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికలు సమీపిస్తుండటంతో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజలను ఆకట్టుకునేందుకు కీలక హామీలు ఇస్తోంది. ఈ నేపథ్యంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సోమవారం కీలక ప్రకటన చేశారు. ఆలయాలు, గురుద్వారాల్లో పనిచేసే పూజారులు, గ్రంథీలకు కేజ్రీ వరాల జల్లు కురిపించారు. తాము అధికారంలోకి వస్తే.. వారికి నెలకు రూ.18 వేలు గౌరవ వేతనం అందజేస్తామని ప్రకటించారు. సోమవారం కేజ్రీవాల్ విలేకరులతో మాట్లాడుతూ.. 'పురోహితులు, గ్రంథీలు మన ఆచారాలను భవిష్యత్తు తరాలకు అందజేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సమాజానికి వారు నిస్వార్థంగా సేవ చేస్తున్నారు. దురదృష్టవశాత్తు వారి ఆర్థిక శ్రేయస్సును ఎవరూ పట్టించుకోవడం లేదు. మేం అధికారంలోకి వస్తే వారికి నెలకు రూ.18 వేలు గౌరవ వేతనం అందిస్తాం' అని కేజ్రీవాల్ అన్నారు. ఈ పథకానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ రేపటి నుంచే ప్రారంభం అవుతుందని కేజ్రీ వెల్లడించారు.

## 31 రాత్రి వేడుకలకు వరంగల్ పోలీసుల ఆంక్షలు వరంగల్ ఏసిపి నందిరాం నాయక్

**వరంగల్ :** 31 స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించబడుతుంది..రాత్రి సమయంలో మద్యం విందులకు పోలీస్ శాఖ నిషేధం తెలిపింది..డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి వాహనాలు సీజ్ చేయడంతోపాటు కఠిన శిక్షలు..నగరంలోఎలాంటి ఈవెంట్స్ కు అనుమతి లేదు..మైనర్ పిల్లలు డ్రైవ్ లో దొరికితే వాహన యజమానులు జైలుకే..వరంగల్ సబ్ డివిజన్ లో మొత్తం 13 చోట్ల పోలీసులు తనిఖీలు నిర్వహించనున్నారు..డీజెలకు,క్రాకర్స్ కు అనుమతి లేదు..మొత్తం వరంగల్ సబ్ డివిజన్లో 300 మంది పోలీసులు బందోబస్తులో ఉండనున్నారు..ఎలాంటి అల్లర్లకు పాల్పడిన,వేడుకలు జరిపిన చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపిన వరంగల్ ఏసిపి నందిరాం నాయక్..

## శ్రీ శివాని కాలేజీ ఆఫ్ ఫార్మసీ లో వరంగల్ (హనుమాన్ జంక్షన్ )షీ టిమ్ వారి అవగాహనా సదస్సు






**వరంగల్ :** షీ టీమ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ కే. సుజాత నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ కే. సుజాత గారు అన్నారు.శ్రీ శివాని కాలేజీ ఆఫ్ ఫార్మసీ లో దాదాపు 350 మంది విద్యార్థులకు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగివుండాలని, విద్యార్థులు ఈవ్ టీజింగ్ మరియు -సేఫ్ అప్ ( మహిళలు ఎవరైనా తెలియని ప్రదేశాలకు ప్రయాణించాల్సినప్పుడు ఈ అప్ ఉపయోగాలు గురించి) ,సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని సీఐ సుజాత గారు ఈ కార్యక్రమం లో అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, స్నాప్ చాట్,ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలును ఇతరులతో (గుర్తుతెలియని వ్యక్తులతో )పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు మరియు సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి పిర్యాదు చేయాలి. అన్నోన్ నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైన ఇబ్బందులుకు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని,మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సి. పి. గారి వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్. ఐ. వాట్సాప్ నెంబర్ 8712685270 కి పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ శివాని కాలేజీ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ . జి. శ్రీధర్, వైస్ -ప్రిన్సిపాల్ కే. సుధీర్ కుమార్, . సయ్యద్ ముజామిల్ అఫ్రోజ్, కే. రాజమనోహర్, ఏ. మణికంఠ మరియు షీ టీమ్ నుండి ఎస్ ఐ విద్యాసాగర్, హెడ్ కానిస్టేబుల్ బి. భాస్కర్, కానిస్టేబుల్ కే. వంశీకృష్ణ, ఉమెన్ కానిస్టేబుల్ పూర్ణ తదితరులు హాజరైనారు.

## వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయం ముందు ప్రైవేట్ స్వచ్ఛభారత్ ఆటో డ్రైవర్ల ధర్నా




**వరంగల్ :**బల్దియా కు రానున్న 250 స్వచ్ఛ కొత్త ఆటోలు, కొత్త 30 ట్రాక్టర్లునగరంలో ఎన్నో సమస్యలు ఉన్న ఫిర్యాదులు చేసిన పట్టించుకోని బల్దియా అధికారులు ,పాలకవర్గం ప్రజల సొమ్ము చెత్త కుప్పల పాలు చేస్తున్న బల్దియా పాలకవర్గం.




అభివృద్ధికి ఆమడ దూరంలో వరంగల్ మహానగరం.కమిషన్ ల కోసం పెద్దపీట వేయనున్న నగర మేయర్ ,పాలకవర్గంఇప్పటివరకు నడుస్తున్న 163 స్వచ్ఛ్ ఆటో లు జనవరిలో ముగియనున్న లీజ్.బల్దియా లో 31 జరగనున్న సర్వసభ సమావేశంలో ప్రవేశపెట్టనున్న బిల్లు.కమిషన్ ల కోసం కొత్త ఆలోచనలు నగర మేయర్ .ఇప్పటికే మూలకుపడ్డ స్వీపింగ్ మిషిన్ లు చెత్త సేకరణ లారీలు.రోడ్డు మీద పడనున్న స్వచ్ఛ ఆటో కార్మికులు..

## వరంగల్ పోలీస్ కమిషనరేట్లో ఇద్దరు ఎస్.ఐ లు బదిలీ



are transferred and posted to the places noted against each with immediate effect on administrative grounds.

| Sl. No. | Name of the Sub-Inspectors S/Smt./Sri | Present place of working | Now Posted to |
| --- | --- | --- | --- |
| 1 | U.Narsimha Rao | Dharmasagar PS | CCRB, Warangal in the existing vacancy |
| 2 | P.Raj Kumar | VR, Warangal attached IT Core Cell | Madikonda PS in the existing vacancy |

The ACP, CSB, CCRB and SHOs – Madikonda PS and Dharmasagar PS an Inspector of Police, IT Cell are requested to take necessary action accordingly ar

**వరంగల్** పోలీస్ కమిషనరేట్ విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఎస్. ఐ లను అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయినవారిలో ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐగా పని చేస్తున్న యు. నర్సింహరావును సిసి ఆర్ బికి బదిలీ కాగా ఐటీ కోర్ ఎస్. ఐ గా పనిచేస్తున్న పి. రాజ్ కుమార్ ను మడికొండ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు.

## సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

**– వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




**వరంగల్ :** సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంతవంతమైన వాతవరణంలో ఎలాంటి ఆవాంఛీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలుసూచనలు చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ప్రకటన విడుదల చేసారు.

డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్థరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవడంతో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని. అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీ సిబ్బంది ఎర్పాటు చేసుకోవాల్సి వుంటుందని. ఈ వేడుకలు జరిగే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఇండ్లవారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, వేడుకల్లో ఎలాంటి మత్తు పదార్థాల వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని. ప్రధానంగా ఈ వేడుకల వేళ యువకలు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమానతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని. అలాగే వేగంగా వాహనాలు నడపడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని, రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో ట్రై సిటితో పాటు, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని. పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కల్సి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి ఇచ్చోడ ఎస్సై తిరుపతి

**-న్యూఇయర్ వేడుకలలో పోలీసు పికెటింగ్, గస్తీలు, వాహనాల తనిఖీలు.**
**-బహిరంగ ప్రదేశాలలో వేడుకలు, కేక్ కటింగ్లు, డీజేలు, లౌడ్‌స్పీకర్లు ఉపయోగించకూడదు**
**-ర్యాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ పై కఠిన చర్యలు**
**-మద్యం సేవించి లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు**



**అదిలాబాద్ జిల్లా :-** న్యూ ఇయర్ వేడుకలలో భాగంగా ఇచ్చోడ ఎస్సై తిరుపతి మాట్లాడుతూ ఈరోజు అర్ధరాత్రి 12 గంటల తర్వాత పోలీసు పికెటింగ్, రాత్రిగస్తీలు,వాహనాల తనిఖీలు పకడ్బందీగా చేయాలని సిబ్బందికి ఆదేశించారు. న్యూఇయర్ వేడుకల్లో పోలీసులకు సహకరించాలని, ఆంక్షలు పాటించాలని తడపట్టణ ప్రజలకు సూచించారు. ఇంట్లోనే కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలుచేసుకోవాలని కోరారు. రాత్రి వేలల్లో బహిరంగ ప్రదేశాలులో రహదారులపైనూతన సంవత్సర వేడుకలు నిర్వహించరాదు. అర్ధరాత్రి 12 గంటల తర్వాతప్రజలు ఎవరు రహదారులపై తిరగరాదు. ఒకేచోట గుమిగూడి ట్రాఫిక్కుఇబ్బంది కలిగించొద్దు. మహిళలు, యువతులను ఈవీజింగ్ చేయరాదు.మద్యం సేవించి లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు. ర్యాష్ డ్రైవింగ్,బైక్ రేస్లు, త్రిబుల్ రైడింగ్పై పోలీసుల స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తారు. దీనిలోభాగంగా పోలీసులకు చిక్కితే వాహనాలు సీజ్ చేసి.. కఠిన చర్యలుతీసుకుంటాం. బహిరంగ ప్రదేశాల్లో కేక్ కటింగ్లు, పార్టీలు, డీజేలు, లౌడ్స్పీకర్లు ఉపయోగించి ప్రజలకు ఇబ్బంది కలిగించేలా డ్యాన్సులు చేయడంనిషేధం. బాణసంచా సామగ్రి కాల్చరాదు మద్యం దుకాణాలు, ప్రభుత్వంవిధించిన సమయం మేరకే కొనసాగాలని నిబంధనలను అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవని ఇచ్చోడమండలం ఎస్సై తిరుపతి తెలిపారు

## వరంగల్ బస్టాండ్ నిర్మాణం పనులు చేపట్టాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ ధర్నా



**వర్ధన్నపేట,డిసెంబర్30 (న్యూస్9)**

వరంగల్ ప్రజల ఆత్మగౌరవ పోరాటం పేరుతో వరంగల్ బస్టాండ్ అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఎన్నికల మ్యానిఫెస్టో లో వరంగల్ బస్టాండును ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఎటువంటి నిర్మాణ కార్యక్రమాలు చేపట్టకుండా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా మంత్రి కొండ సురేఖ అలసత్వం వహిస్తున్నారని జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ గారు రాష్ట్ర ప్రభుత్వాన్ని మంత్రిని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జడ సతీష్, జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బండి సాంబయ్య యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్,వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు పెద్దూరి రాజ్ కుమార్, సీనియర్ నాయకులు బోయినపల్లి దేవేందర్ రావు, జిల్లా నాయకులు మైస రాము, మల్లెపాక అనిల్,బర్ల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వంట గిన్నెలు అందజేత



**వర్ధన్నపేట, డిసెంబర్ 30 (న్యూస్9 )** రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన అయ్యప్ప కమిటీ సభ్యులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత, బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి నిత్య అన్నదాన కార్యక్రమానికి 25వేల రూపాయలు విలువచేసే వంట పాత్రలను హైదరాబాదులో కమిటీ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమానికి వంట సామాగ్రి కావాలని కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డిని కోరగా తక్షణమే స్పందించి అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, స్వామి వారి ఆశీస్సులతో వారి కుటుంబ సభ్యులు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## ఐలోని మల్లన్న జాతర ఏర్పాట్లు పరిశీలించిన ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్





**వర్ధన్నపేట, డిసెంబర్ 30 (న్యూస్9)** హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం కాకతీయ కాలంలో కొలువుదీరిన మల్లికార్జున స్వామి ఆలయం భక్తులకు ఐలోని మల్లన్నగా దర్శనమిస్తున్న మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు జనవరి మాసంలో మొదలవుతున్న సందర్భంగా జాతరకు వేలాదిగా తరలివచ్చిన భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్స్ బందోబస్తు సంబంధిత జాతర ఏర్పాట్లను ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్, పర్వతగిరి సిఐ రాజగోపాల్ గౌడ్, అయినవోలు ఎస్ ఐ శ్రీనివాస్, దేవాలయ కార్యనిర్వాణాధికారి అద్దంకి నాగేశ్వరరావు ఆలయ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## జోనల్ స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా



**వర్ధన్నపేట, డిసెంబర్ 30 (న్యూస్ 9)**

వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని శ్రీ వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వెనుకాల జోనల్ స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్ అనంతరం మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పి ఈ టి ల అసోసియేషన్ అధ్యక్షులు హసనోద్దిన్ జోనల్ స్థాయి కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి. షాబీర్ అలీ,కౌన్సిలర్ కొండేటి అనిత సత్యం, పట్టణ నాయకులు సిలివేరు శ్రీధర్ యాదవ్, అన్వర్, చీటూరి రాజు, శ్రీనివాస్,దుబ్బాక శివ, నాయిని రాజు రెడ్డి, అంజాద్,. లు జి. కుమారస్వామి, ముఖర్జీ, శ్రీనివాసులు, నరేష్, సందీప్ కుమార్, లక్ష్మి, నీరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి.... అదనపు కలెక్టర్ డి.వేణు





**మంథని / పెద్దపల్లి, చేరాలరవీందర్ నేత డిసెంబర్ - 30 ( న్యూస్ 9):** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన టి రమాదేవి జూలపల్లి మండలం వడ్కాపురం గ్రామంలోని తమ తండ్రి గారి భూములు కబ్జాకు గురయ్యాయని, వీటి విషయమై మండల ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న పాస్ పుస్తకం రాలేదని, తమ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జూలపల్లి తాహసిల్దార్ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మంథని మండలం అడవి నాగ పల్లి గ్రామానికి చెందిన తోటపల్లి గట్టయ్య తన తండ్రి పంట పొలాల కాసరి ఉద్యోగం వారసత్వంగా తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ అర్హతలను పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

రామగిరి మండలం జల్లారం గ్రామానికి చెందిన లివ్ ఫర్ క్రైస్ట్ అనే సంస్థ ఎన్.జి.ఓ భవన నిర్మాణానికి ఐదు గుంటల స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సూపరింటెండెంట్ ఈ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి - ఎస్సై భూక్య చందర్




**వర్ధన్నపేట,డిసెంబర్ 30( న్యూస్9 )** వర్ధన్నపేట మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని వర్ధన్నపేట ఎస్సై కోరారు ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వహించుకోవాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని ర్యాష్ బైక్ డ్రైవింగ్,త్రిబుల్ రైడింగ్ చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించడం,రాకపోకలకు అంతరాయం కలిగించడం,డీజే స్పీకర్లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టడం, రోడ్లపై మద్యం సేవిస్తూ తిరగడం, మాదక ద్రవ్యాలు (డ్రగ్స్), గంజాయి సేవించడం వంటి అసాంఘిక పనులకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఇలాంటి వాటిని అరికట్టడానికి తమ సిబ్బందిని అన్ని ప్రదేశాల్లో నిఘా ఉంచి పర్యవేక్షిస్తామని ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్సై వెల్లడించారు. వర్ధన్నపేట మండల ప్రజలకు ఎస్సై బి చందర్ ముందస్తుగా నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లాస్థాయి సోషల్ ఫోరం పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**మంథని, చేరాలరవీందర్ నేత, డిసెంబర్ - 30 ( న్యూస్ 9) :** తెలంగాణ స్టేట్ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో మంథని మండల లెవెల్ పోటీలను సోమవారం మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు లక్ష్మి, సోషల్ ఫోరం డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ బిరుదు మధుసూదన్, మండల కన్వీనర్ సిహెచ్ పోచయ్య ఆధ్వర్యంలో ఈ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా పరిషత్ హై స్కూల్ కేటగిరిలో ఎన్ లక్ష్మీ ప్రసన్న జడ్పీహెచ్ఎస్ ఏక్లాస్పూర్ ప్రథమ బహుమతి గెలుపొందగా.. ఓల్లాల నవ్యశ్రీ జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ మంథని ద్వితీయ బహుమతి గెలుపొందగా... ఎస్ సాత్విక్ రాజ్ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ మంథని తృతీయ బహుమతి గెలుపొందారు. రెసిడెన్షియల్ స్కూల్ విభాగంలో సిహెచ్ సాత్విక ఎం జె పి గుంజపడుగు ప్రతిమ బహుమతి, భార్గవి ఎం జె పి గుంజపడుగు ద్వితీయ బహుమతి... జై లక్ష్మీ ప్రసన్న, జి శ్రీనిత్య టీజీఎంఆర్ఈజేఎస్ మంథని తృతీయ బహుమతి గెలుపొందారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలు జనవరి 4న పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించారు.

# పుట్ట మల్లన్న బోనాల జాతరలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్



**మంథని, చేరాలరవీందర్ నేత, డిసెంబర్ -30 ( న్యూస్ 9):** మంథని నియోజకవర్గం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని సబ్ స్టేషన్ పల్లెలో పుట్ట మల్లన్న బోనాల జాతరలో మాజీ ఎంపీటీసీ తోట జనార్దన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ గుడికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని, రానున్న రోజులలో గుడి అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పనుల శంకర్, ఆడవాల మొగిలి, గాడి పెల్లి రవి , తోట సతీష్, మహిళలు, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.ఽ

# కేంద్ర వ్యవసాయ,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రికి పిసిరాయలు ఘన స్వాగతం!



**తిరుపతి,డిసెంబర్ 30 (న్యూస్9 ప్రతినిధి)** సోమవారం తిరుపతి చిత్తూరు జిల్లాల పర్యటన నిమిత్తం విచ్చేసిన కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ తిరుపతికి విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్,దిశా రూరల్ డెవలప్మెంట్ మరియు పిఆర్,ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సభ్యుడు, ఎమ్మెస్ఎంఇ (రాజ్య భాష) ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా సభ్యుడు డాక్టర్ పిసి. రాయులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఽ

# మన్మోహన్ విజినరీ లీడర్: వివేక

**హైదరాబాద్,డిసెంబర్30:** మన్మోహన్ సింగ్ ఒక విజనరీ లీడర్ అని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. అసెంబ్లీలో మన్మోహన్ మృతిపై సంతాప తీర్మానం సందర్భంగా మాట్లాడిన వివేక్.. దేశం రూపురేఖలు మార్చడంలో మన్మోహన్ కీ రోల్ పోషించారని చెప్పారు. మన్మోహన్ కు కాకా వెంకటస్వామికి మంచి అనుభందం ఉందన్నారు. రామగుండం ఫ్యాక్టరీ రీ ఓపెన్ కావడంలో మన్మోహన్ పాత్ర ఉందన్నారు. మన్మోహన్ హయాంలో దేశ జీడీపీ గ్రోత్ 8 ఉందన్నారు ఎమ్మెల్యే వివేక్. 2008లో ప్రపంచంలోని ఆర్థిక మాంధ్యం ఎఫెక్ట్ భారత్ పై పడలేదన్నారు. మన్మోహన్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అని ఓబామా అన్నారని చెప్పారు. మన్మోహన్ హయాంలోనే యూఎస్ ట్రేడ్ పెరిగిందన్నారు వివేక్. మన్మోహన్ వల్లే ఐదు ట్రిలియన్ ఎకానమీ వైపు భారత్ పయనిస్తుందన్నారు. మన్మోహన్ సింగ్ వల్లే దేశంలో 2011 వరల్డ్ కప్ నిర్వహించారని.. క్రికెట్ మ్యాచ్ లకు రాయితీలు ఇచ్చారని వివేక్ చెప్పారు.

# గురుకులాలంటే ఎందుకింత నిర్లక్ష్యం : కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 30:** కాంగ్రెస్ ప్రభుత్వానికి గురుకులాలంటే ఎందుకింత నిర్లక్ష్యమో అర్థం కావడం లేదని, బీఆర్ఎస్ పాలనలో గురుకులు ఒక వెలుగు వెలిగితే ఇప్పుడు అంధకారంలో మగ్గుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. పదేండ్లలో ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తు ఎదిగిన గురుకులాల గౌరవం.. ఏడాదిలో ఎందుకు పడిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. గురుకులాలను ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టే ప్రయత్నం చేస్తున్నారా అని మండిపడ్డారు. ఇది కక్ష, శిక్ష్యా లేక నిర్లక్ష్యమా అని ఎక్స్ వేదికగా కాంగ్రెస్ సర్కార్ను నిలదీశారు. మండలానికి ఒక్క గురుకుల పాఠశాలకు మాత్రమే పరిమితం చేసే కుట్ర దాగి ఉందా అని సందేహం వ్యక్తం చేశారు. అందుకే ఉద్దేశపూర్వకంగా విద్యార్థుల్లో, విద్యార్థుల తల్లిదండ్రులలో అభద్రతా భావం పెంచుతున్నారా అన్నారు. ఏడాదిలో 50 మందికి పైగా విద్యార్థులు మరణించినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని దుయ్యబట్టారు.

# అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు

**లక్నో, డిసెంబర్ 30 :** ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ అధికార నివాసం కింద శివలింగం ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ కూడా తవ్వకాలు జరుపాలని ఆయన డిమాండ్ చేశారు. కొన్ని రోజుల కిందట సంభాల్లో మొఘల్ కాలం నాటి మసీదు సర్వే నేపథ్యంలో అల్లర్లు జరిగాయి. ఈ ఘర్షణలో పలువురు మరణించగా పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ సంఘటన తర్వాత సంభాల్లో పలు చోట్ల తవ్వకాలతోపాటు ఇళ్ల కూల్చివేతలు కొనసాగుతున్నాయి.

# మంథని పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సీపీ

**- పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు నమ్మకం, భరోసా కల్పించాలి...**

**- ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి: పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ ఐజీ...**









**మంథని, చేరాలరవీందర్ నేత, డిసెంబర్ -30 ( న్యూస్ 9):** వార్షిక తనీఖీల్లో భాగంగా మంథని పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి, సోమవారం రోజు తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ లోపల రైటర్ రూమ్, లాక్ అప్ రూమ్ పరిశీలించారు. కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును, రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని, ఆన్లైన్ చేస్తున్నారా అని పోలీస్ కమిషనర్ సిబ్బంది, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు సమస్యత్మక గ్రామాల వివరాలు, ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్స్ వివరాలు పోలీస్ కమిషనర్ సబ్ ఇన్స్పెక్టరు రమేష్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు.పోలీస్ స్టేషన్ లో పని చేస్తూన్న సిబ్బంది తో మాట్లాడి ఎవరికైనా ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏదైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టి కి తీసుకురావాలి అని వ్యక్తిగత, ఇతర సమస్యలతో ఒత్తిడికి లోనై అవాంచనియా ఘటనలకు పాల్పడం చేస్తున్నారు అన్నారు. అధికారుల, సిబ్బంది యొక్క బాగోగులు, సంక్షేమం ఉన్నత అధికారులుగా బాధ్యత అని కావున ఏదైనా సమస్య ఉంటే అధికారులకు తెలపాలని సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని భరోసా వారిలో కలిగించాలన్నారు . నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్టే షన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తూ సమాచార సేకరణ అవరమని, బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. వారితో అక్కడ పరిస్థితి కంట్రోల్ కానప్పుడు వెంటనే ఎస్ఐ కి, సిబ్బందికి సమాచారం అందించి వెంటనే పిలిపించుకోవాలన్నారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖిల్లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్ ,గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, మంథని సీఐ బి. రాజు, మంథని ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# రుణాల గవేతదారులపై చర్యలేవీ !

మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దేశాన్ని దాటిన పలువురు బ్యాంక్ రుణాల ఎగవేతదారులను ఇప్పటికీ పట్టుకోలేక పోయారు. విజయమ్ మాల్యా,నీరవ్ మోడీ వంటివారు విదేశాల్లో తలదాచుకుని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. రుణాలను ఎగవేసి నింపాదిగా దేశం దాటినా వారిని వెనక్కి రప్పించలేక పోయారు. అప్పులు చేసి ఎగవేసి, దేశం విడిచిన వారి బతుకులే హాయిగా ఉన్నాయి. దేశంకోసం కష్టపడి పనిచేస్తూ ఉన్న ప్రజలు మాత్రం పన్నుల ఊబిలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. పన్నులు, ధరల భారతంతో దేశం అతలాకుతలం అవుతోంది. దివంతగత ప్రధాని మన్మోహన్ పదేళ్ల కాలం నాటి పరిస్థితితులకు మోడీ పదేళ్ల పాలను తేడాను గమనిస్తే ..ధరలు, పన్నులు ఎంతగా పెరగాయో గమనించవచ్చు. ఆర్బిఐ అందించిన లెక్కల ప్రకారమే 2020లో 2,154 గా ఉన్న ఉద్దేశపూర్వక ఎగవేతదారులు 2024కి వచ్చేసరికి 2,664కు పెరిగిపోయారు.

బ్యాంకులకు లక్షల కోట్ల రూపాయలు ఎగవేసే కార్పొరేట్ల నుంచి వాటిని రికవరీ చేయడానికి బదులు, ఈ కంపెనీలకు ప్రతి యేటా లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తోంది. అదే సమయంలో దేశానికి అన్నం పెట్టే రైతులు సంక్షోభంలో ఉన్నారు, వారి రుణాలను మాఫీ చేయమంటే కుదరదు పొమ్మంటోంది. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లకు ప్రజల సొమ్ము దోచిపెట్టడం వల్ల బ్యాంకులకు కలిగే నష్టాలను భర్తీ చేసేందుకు డిపాజిట్లపై వడ్డీ రేట్ల తగ్గింపు, మినిమమ్ బ్యాలెన్స్ లేకుంటే పెనాల్టీలు, ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చే రుణాలపై అధిక వడ్డీ వసూలు వంటి పద్ధతులు అవలంభిస్తున్నాయి. బ్యాంకులను ముంచేస్తున్న వారిపై మాత్రం ఎలాంటి క్రిమినల్ ప్రొసీజర్స్ ఉండడం లేదు. బ్యాంకులకు వీరు ఎగ్గొట్టిన మొత్తం ఈ కాలంలో లక్షా 52 వేల 860 కోట్ల రూపాయల నుంచి లక్షా 96 వేల కోట్ల 441 కోట్ల రూపాయలకు చేరింది. ఇదంతా సామాన్యులు బ్యాంకుల్లో చేసుకున్న డిపాజిట్ల సొమ్మే. ఇప్పటికీ బ్యాంకు మొత్తం డిపాజిట్లలో 75 శాతం దాకా సామాన్యుల నుంచి సేకరించినవేనని ఆర్బిఐ నివేదికలే చెబుతున్నాయి. సామాన్యులు దాచుకున్న సొమ్మును లూటీ చేస్తున్న ఆర్థిక నేరగాళ్లలో చాలా వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి సన్నిహితులైన వ్యక్తులు, కార్పొరేట్ సంస్థలే. ఈ రుణ ఎగవేతదారుల్లో చాలా మంది నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడినవారున్నారు. ఇటువంటి వారిని శిక్షించాల్సిన ప్రభుత్వం, ఆర్బిఐలే వారికి రక్షణగా ఉంటున్నాయి. సామాన్యులు, మధ్యతరగతి డిపాజిటర్లు పొదుపు చేసిన సొమ్ము ఉద్దేశపూర్వక ఎగవేతదారుల పాలవుతోంది. బ్యాంకులకు రుణబకాయిలు చెల్లించే అవకాశం ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ఎగవేసే క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లు మోడీ ఏలుబడిలో రోజురోజుకూ పెరిగిపోతున్నారు. 2023 జూన్ 3న ఆర్బిఐ జారీ చేసిన సర్క్యులర్లో ఉద్దేశపూర్వక ఎగవేతదారులు, ఆర్థిక మోసాలకు పాల్పడినవారితో రాజీ ఒప్పందాలు కుదుర్చుకోవాలని బ్యాంకులకు సూచించింది. 2016లో తీసుకొచ్చిన దివాలా కోడ్ బ్యాడ్ లోన్స్ను థర్డ్ పార్టీకి విక్రయించాలని బ్యాంకులను ఆదేశిస్తోంది. మాచార హక్కు చట్టం (ఆర్టిఐ) ద్వారా దాఖలు చేసిన అర్జీకి ప్రతిస్పందనగా టాప్ 100 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారుల వివరాలను ఆర్బిఐ వెల్లడించి చేతులు దులిపేసుకుంది. 2018లో దేశం విడిచి పారిపోయిన నీరవ్మోడీకి చెందిన గీతాంజలి జెమ్స్ బ్యాంకులకు రూ.8,516 కోట్లు బకాయి పడింది. ఇదే అత్యధిక మొత్తం ఎగవేతదారుగా ఉంది. ఇప్పుడే కాదు, ఇంతకుముందు కూడా అది భారీగా రుణాన్ని ఎగవేసింది. ఎన్ని సార్లు ఎగవేసినా ఏమీ కాదు అన్న వాతావరణాన్ని ప్రభుత్వమే కల్పించాక ఎగవేతదారులు పెరగకుండా ఎలా ఉంటారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మాఫీ చేసిన రుణాలు అక్షరాలా 16.11 లక్షల కోట్ల రూపాయలు. అంతకుముందు మన్మోహన్ సింగ్ ప్రభుత్వం పదేళ్లలో మాఫీ
చేసినదాంతో పోల్చితే ఇది ఎనిమిది రెట్లు ఎక్కువ. వామపక్షాల ఒత్తిడి ఫలితంగా యుపిఏ-1 ప్రభుత్వం అప్పట్లో రూ. 60 వేల కోట్ల మేర వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తే ఇది దండగమారిన చర్యగా గగ్గోలు పెట్టిన 'ప్రధాన స్రవంతి మీడియా' ఈ రుణ ఎగవేతలపై ఒక్క ముక్క కూడా ప్రస్తావించడం లేదు. అమెరికా లాంటి దేశాల్లో పారుబకాయిలు ఒక శాతం కంటే తక్కువగా ఉంటే భారత్లో ఇది 7.85 శాతంగా ఉన్నాయి. ఆర్బిఐ మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు ఇచ్చే మొత్తం రుణాల్లో వ్యవసాయ రంగానికి 40 శాతం ఇవ్వాలి. కానీ, 12 శాతానికి మించి ఇవ్వడం లేదు. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్ల పట్ల వున్న ప్రేమ వ్యవసాయంపై మోడీ ప్రభుత్వానికి లేదనడానికి ఇదొక నిదర్శనం. ప్రభుత్వ రంగ బ్యాంకులను ఒక వైపు ప్రైవేటీకరిస్తూ, ఇంకో వైపు ఉన్న బ్యాంకులను కూడా దివాలా తీయించే చర్యలు ప్రభుత్వం చేపడుతోంది. దీనికి వ్యతిరేకంగా బ్యాంకు సిబ్బంది పలుమార్లు సమ్మె చేసినా ప్రభుత్వం లెక్కచేయడం లేదు. ఈ స్థితిలో బ్యాంకులకు పెద్ద యెత్తున రుణాలను ఉద్దేశపూర్వకంగా ఎగవేసిన వారి నుంచి తిరిగి రాబట్టేలా చూసేందుకు బ్యాంకు ఉద్యోగులతోబాటు ప్రజలు పెద్దయెత్తున ఉద్యమించాలి. ఆర్థిక నేరగాళ్లను బోనులో నిలబెట్టాలి. అప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థపై భారం తప్పుతుంది. ఇకపోతే పన్నుల విధానం సవరించకుండా ముందుకు సాగలేం. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. రూపాయి విలువ రోజురోజుకూ దిగజారుతోంది. ఈ పరిస్థితిలో పివి అనుసరించిన మార్గం మేరకు మరో ఆర్థికవేత్త రావాల్సి ఉంది.

# రైతుభరోసాపై కొలిక్కిరాని కసరత్తు

**ఏడాదవుతున్నా విధివిధానాలపై అస్పష్టత వరుసభేటీలు తప్ప నిర్ణయంలో ఆలస్యం**

**హైదరాబాద్,డిసెంబర్30:** రైతుభరోసాపై ఇప్పటికీ ప్రభుత్వం వద్ద స్పష్టత కానరావడం లేదు. అసలుసిసలు రైతులకే భరోసా అని ప్రచారం చేస్తున్నా..అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వడం లేదు. ఏడాదైనా విధివిధానాలు రూపందించలేదు. భూమి ఉన్నంత మాత్రాన భరోసా ఇవ్వకుండా సన్నచిన్నకారు రైతులను గుర్తించి ఇవ్వడం ద్వారా ప్రభుత్వ ఖజానాపై భారం లేకుండా చేయాలి. సంక్రాంతి పండుగ తర్వాతే అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించగా.. దీని అమలు చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినా విధివిధానాలపై స్పష్టత లేదు.సాగుభూమికే రైతు భరోసా ఇవ్వాలనే యోచనలో ఉన్న ప్రభుత్వం ఎన్ని ఎకరాల వరకూ అమలు చేయాలనే దానిపై ఓ స్పష్టతకు ఇంకా రానట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మరోసారి భేటీ అయ్యి చర్చించనుంది. అటు.. ట్యాక్స్ పేయర్స్, ప్రభుత్వ ఉద్యోగులను రైతు భరోసాకు అనర్హులుగా ప్రకటించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. గూగుల్ డేటా, శాటిలైట్ ఆధారంగా సాగు విస్తీర్ణం లెక్కించేందుకు పలు కంపెనీల నుంచి సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. సచివాలయంలో రైతు భరోసాపై ఆదివారం సబ్ కమిటీ భేటీ అయ్యింది. కమిటీ ఛైర్మన్ భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, కమిటీ సభ్యులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్బాబు, పొంగులేటి శ్రీనివాస్రెడ్డి పాల్గొన్నారు. రైతు భరోసా ఇచ్చేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. రానున్న యాసంగి పంటకు రైతు భరోసా అందించేందుకు ఖరారు చేయాల్సిన విధి విధానాలపై మంత్రులు కసరత్తు చేశారు. పథకం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకూ రైతు భరోసా అందించిన తీరు.. క్యాబినెట్
సబ్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన క్రమంలో రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, అధికారులు సేకరించిన సమాచారంపై సుదీర్ఘంగా చర్చించారు. అయితే, రైతు భరోసా విధి విధానాలపై మరోసారి భేటీ కావాలని సబ్ కమిటీ నిర్ణయించింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాట ప్రకారమే ముందుకు వెళ్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. 'ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఇచ్చి తీరుతాం. రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రభుత్వం రూ.72,659 కోట్లు కేటాయించింది. రైతు రుణ మాఫీ కింద 2 నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్ల నగదును రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేలా రైతుల సంక్షేమానికి కృషి చేసేందుకు వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశాం. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రైతువేదికలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకు రావాలని నిర్ణయించారు.110 రైతు వేదికల్లో రూ.4 కోట్లకు పైగా నిధులు వెచ్చించి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేశారు. పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తుంది. ఈ ఏడాది లక్ష ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 2023 - 24 ఏడాదికి ఆయిల్ సాగు పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.80.10 కోట్లు విడుదల చేయగా.. రాష్ట్ర వాటా కలుపుకొని మొత్తంగా రూ.133.5 కోట్లు విడుదల చేశాం. రైతుల నుంచి కొనుగోలు చేసే సన్నధాన్యానికి 500 బోనస్ ప్రకటించారు. అయితే రైతులకు ఇకముందు రుణమాఫీలు లేకుండా స్పష్టమైన వ్యవసాయ విధానలతో ముందుకు సాగాల్సి ఉంది. ఇకపోతే ఖరీఫ్ రైతులకు తెలంగాణ ప్రభుత్వం చేదు వార్త వినిపించింది. ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా ఇవ్వబోమని తెలిపింది. ఈ మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. రైతు భరోసాకు బదులుగా ప్రతీ సన్న ధాన్యం పండించిన రైతుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని తుమ్మల ప్రకటించారు. పంట వేసిన రైతుకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టుగా ఆయన తెలిపారు. వ్యవసాయం చేయని వారికి రైతు భరోసా ఇవ్వబోమని తేల్చి చెప్పారు.

# కొత్త డిక్రీ.. 'వంట గదికి కిటికీలు, ఓపెన్ ప్లేస్ లో బావులు వద్దు'!



**హైదరాబాద్ :**ఈ సమయంలో తాజాగా తాలిబాన్ల ఆధీనంలో ఉన్న ఆఫ్ఘన్ లో ఓ షాకింగ్ కండిషన్ తెరపైకి వచ్చింది. మతపరమైన ఆచారాల పేరు చెప్పి మహిళల ప్రాథమిక హక్కులను, స్వేచ్ఛను హరించే దేశాల జాబితా చాలా పెద్దదనే సంగతి తెలిసిందే. ఈ జాబితాలో ఫస్ట్ ప్లేస్ కోసం పరితపిస్తున్నట్లుగా ఊహించని కండిషన్స్ తెరపైకి తెస్తుంటాయి ఇరాన్, ఆఫ్ఘన్ ప్రభుత్వాలు అని అంటారు. ఈ సమయంలో తాజాగా తాలిబాన్ల ఆధీనంలో ఉన్న ఆఫ్ఘన్ లో ఓ షాకింగ్ కండిషన్ తెరపైకి వచ్చింది.అవును... ఇప్పటికే మహిళలకు జిమ్ లు, పార్కుల్లో ప్రవేశంపై నిషేధం అమలుచేస్తూ.. మిడిల్, హైస్కూల్ విద్యకు బాలికలను దూరం చేయడం.. పలు రంగాల్లో వారికి ఉద్యోగాలనూ పరిమితం చేస్తూ తమదైన పాలన కొనసాగిస్తున్న దారుణమైన జాబితాలో తాజాగా మరో కొత్త కండిషన్ వచ్చి చేరింది. ఇందులో భాగంగా... వంట గదికి కిటికీలు ఉండకూడదని ఆదేశించింది.వివరాల్లోకి వెళ్తే... ఆఫ్ఘనిస్తాన్ ను చేజిక్కించుకుని తమదైన పాలన అందిస్తూ, మతపరమైన ఆచారాల పేరు చెప్పి అక్కడి మహిళల హక్కులను కాలరాస్తున్న తాలిబన్లు తాజాగా మరో డిక్రీని తెరపైకి తెచ్చారు. ఇందులో భాగంగా... కొత్తగా నిర్మించే ఇళ్లలో వంట గదికి కిటికీలు ఏర్పాటు చేయొద్దని ఆదేశించింది. లోపలున్న మహిళలు బయటకు కనిపించకుండా ఈ నిర్ణయం అని అంటున్నారు.ఇదే సమయంలో... బహిరంగ ప్రదేశాల్లో ఉన్న బావుల వద్దకు నీటి కోసం వచ్చే మహిళలూ బయటవారికి కనిపిస్తే అభ్యంతరకర చర్యలకు దారితీసే వీలుందని చెబుతుంది. ఇలా తాలిబన్లు తాజాగా తీసుకొచ్చిన ఈ డిక్రీపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. నివ్వెరపోయేలా చేస్తున్న ఈ ఆదేశాలపై తీవ్ర విమర్శలు వస్తున్నాయని అంటున్నారు.వంట గదుల్లో ఉన్న మహిళతో పాటు ఇటి ఆవరణ, నీటికోసం బావుల వద్దకు వచ్చిన మహిళలు బయటివారికి కనిపిస్తే అభ్యంతరకర చర్యలకు దారితీసే వీలుందని.. అందువల్ల వారు కనిపించకుండా గోడలు కట్టాలని.. ఇప్పటికే ఇంట్లో స్త్రీలు బయటకు కనిపించేలా నిర్మాణాలు ఉంటే వాటిని మూసివేయాలని తాలిబాన్ ప్రభుత్వ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ ఎక్స్ లో వెల్లడించారు.కాగా... తాలిబన్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ఇప్పటికే ఐక్య రాజ్య సమితి ఖండించిన సంగతి తెలిసిందే. ఇలాంటి చర్యలు సరికాదని ఆందోళన వ్యక్తం చేసింది. మరి ఈ తాజా నిబంధనలపై ఎలా రియాక్ట్ అవుతుందనేది వేచి చూడాలి!

# మంగళగిరిలో టీడీపీ మెరుపులు.. లోకేష్‌కే క్రెడిట్



**హైదరాబాద్ :**రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కంటే కూడా.. మంగళగిరిలోనే ఎక్కువగా సభ్యత్వ నమోదు జరిగినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.టీడీపీ యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న గుంటూరు జిల్లా మంగళగిరిలో టీడీపీ మెరుపులు మెరిపించింది. పార్టీ సభ్యత్వ నమోదులో దూసుకుపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కంటే కూడా.. మంగళగిరిలోనే ఎక్కువగా సభ్యత్వ నమోదు జరిగినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ క్రెడిట్ అంతా మంత్రి నారా లోకేష్‌కే దక్కుతుందని వెల్లడించాయి. నిన్న మొన్నటి వరకు ఈ నియోజకవర్గంలో 30-40 వేల మధ్య ఉన్న సభ్యత్వం ఇప్పుడు ఏకంగా లక్షమార్కు దాటిందన్నా రు.దీంతో ఏపీలోని టీడీపీ సభ్యత్వ నమోదు వ్యవహారంలో మంగళగిరి టాప్ పొజిషన్‌లో చేరినట్టు టీడీపీ నాయకులు చెప్పారు. నారా లోకేష్‌కు ఇక్కడి యువత జై కొడుతున్నారని, వీధి వ్యాపారులు చేతివృత్తుల వారికి మంత్రిగా నారా లోకేష్ చేస్తున్న సాయం మేలు చేస్తోందని.. అందుకే వారంతా టీడీపీలోకి చేరుతు న్నారని వెల్లడించారు. నారా లోకేష్ పిలుపునకు కూడా భారీ స్పందన లభిస్తోందని సీనియర్ నాయకులు వెల్లడించారు. వ్యాపారుల నుంచి విద్యార్థుల వరకు.. చేతి వృత్తుల వారి నుంచి కార్మికుల వరకు కూడా.. పార్టీ సభ్యత్వం తీసుకుంటున్నట్టు తెలిపారు.కాగా.. మంగళగిరిలో పార్టీ సభ్యత్వం పుంజుకోవడం పట్ల టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు పార్టీ నాయకు లను అభినందించారు. అదేసమయంలో నారా లోకేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల ఒక్క మంగళగిరిలోనే పార్టీ సభ్యత్వం 75 వేలకు చేరుకున్న సమయంలో కేక్ కట్ చేసి స్థానిక నాయకులు సంబ రాలు చేసుకున్నారు. ఈ విషయంపైనే వారు సీఎంతోనూ భేటీ అయ్యారు. పార్టీ పరంగా చేస్తున్న సేవలు, ప్రజలకు అందుబాటులో ఉంటున్న తీరును కూడా వివరించారు. ఈ సందర్భంగా మంగళగిరిలో టీడీపీ సభ్యత్వాలు లక్ష వరకు చేరడంపై బాబు చేశారు.

# గంజాయి వినియోగిస్తూ దొరికిన మహిళా ఎమ్మెల్యే కొడుకు



**హైదరాబాద్ :**ఇంతకీ ఆ మహిళా ఎమ్మెల్యే ఎవరు? ఆమె ఏ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు? అసలేం జరిగింది? అన్న వివరాల్లోకి వెళితే..స్నేహితులతో గంజాయి దమ్ము కొడుతూ పోలీసులకు దొరికిన ఒక ప్రముఖుడి కొడుకు యవ్వారం కేరళ రాజకీయాల్లో సంచలనంగా మారింది. పోలీసులు కేసు పెట్టినప్పటికి.. తన కొడుకు సుద్దపూసగా సదరు మహిళా ఎమ్మెల్యే బల్లగుద్ది వాదించటమే కాదు.. ఫేస్ బుక్ లైవ్ లోనూ అదే వాదనను వినిపించటం ఇప్పుడా రాష్ట్రంలో దుమారంగా మారింది. ఇంతకీ ఆ మహిళా ఎమ్మెల్యే ఎవరు? ఆమె ఏ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు? అసలేం జరిగింది? అన్న వివరాల్లోకి వెళితే.కేరళలోని కాయంకుళం సీపీఎం ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నారు యు ప్రతిభ. ఆమె కుమారుడు.. తన స్నేహితులతో కలిసి అలప్పుజా జిల్లా కుట్టనాడ్ లోని తకాజిలో గంజాయితో ఎక్సైజ్ పోలీసులకు దొరికిపోయాడు. కొంతమంది యువకులు కలిసి గంజాయి సేవిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఇందులో భాగంగా వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ఎమ్మెల్యే కుమారుడితో పాటు తొమ్మిది మందిని అరెస్టు చేసినట్లుగా ప్రెస్ నోట్ విడుదల చేశారు. పులిముగం బోట్ జెట్టీ సమీపంలో గంజాయిని వినియోగిస్తుండగా తాము పట్టుకున్నట్లుగా అధికారులు చెబుతున్నారు. అంతేకాదు.. వీరి నుంచి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లుగా వెల్లడించారు. అయితే.. స్వాధీనం చేసుకున్న గంజాయి పరిమాణం చిన్నదిగా తెలుస్తోంది. మహిళా ఎమ్మెల్యే ప్రతిభ కుమారుడు కనీవ్ ను ఈ ఉదంతంలో ఏ9గా చూపించారు. వీరిపై నార్కోటిక్ డగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్ యాక్టు లేదంటే ఎన్ డీపీఎస్ యాక్టు సెక్షన్ 27కింద కేసు నమోదు చేశారు. అయితే.. వీరు బెయిల్ పై విడుదలయ్యారు.తాజా ఉదంతంపై సోమవారం అధికారులు ఎక్సైజ్ కోర్టుకు రిపోర్టును ఇవ్వనున్నారు. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు స్థానికులను సాక్ష్యులుగా చేర్చారు. ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్నట్లుగా అధికారులు చెప్పగా.. తన కొడుకును గంజాయి సేవిస్తుంటే అరెస్టు చేశారన్న ప్రచారంలో ఎంతమాత్రం నిజం లేదని ఎమ్మెల్యే ప్రతిభ వాదిస్తున్నారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్ని ఆమె ఖండించారు. ఫేస్ బుక్ లైవ్ లో మాట్లాడిన ఆమె.. తన కొడుకు తన ఫ్రెండ్స్ తో కూర్చున్నప్పుడు మాత్రమే అధికారులు ప్రశ్నించారే తప్పించి.. ఇంకేం జరగలేదని పేర్కొన్నారు. మీడియానే అనవసరంగా రాద్ధాంతం చేస్తుందని మండిపడ్డారు. తన కొడుకు గంజాయితో పట్టుబడలేదని.. ఒకవేళ తాను చెబుతున్నది తప్పని తేలితే క్షమాపణలు చెబుతారని.. లేనిపక్షంలో మీడియా బహిరంగ క్షమాపణ చెబుతుందా? అని ప్రశ్నించారు.

# ఔరా.. అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్.. ప్రతిష్ఠాత్మక ఇస్రో స్పే డెక్స్ వాయిదా



**హైదరాబాద్ :**ఇటుక, ఇటుక పేర్చుకుంటూ వెళ్లి నిర్మించే అద్భుతమే స్పేడెక్స్. వందల కిలోమీటర్ల ఎత్తులో ఏమాత్రం తేడా రాకుండా ఈ కసరత్తు చేస్తారు. స్పేడెక్స్.. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన ప్రతిష్ఠాత్మక ప్రయోగం.. ఈ ఏడాదిలో చివరి ప్రయోగం కూడా.. ఏమిటీ దీని విశిష్టత..? అంటే.. రోదసిలో డాకింగ్.. ఈ ప్రయత్నం చేసి విజయం సాధించిన దేశాలు మూడే మూడు. అవి అమెరికా, రష్యా, చైనా. వాటి సరసన చేరేందుకు భారత్ సైతం ప్రయోగానికి సిద్ధమైంది. ఈ మేరకు అంతరిక్షంలో 'డాకింగ్' కు ప్రయత్నం చేసింది. ఇది విజయవంతం అయితే సొంత అంతరిక్ష కేంద్రం నిర్మాణానికి అడుగు పడినట్లే. అందుకే స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) ప్రయోగం అంత ప్రత్యేకమైనదిగా చెబుతున్నారు .ఇటుక, ఇటుక పేర్చుకుంటూ వెళ్లి నిర్మించే అద్భుతమే స్పేడెక్స్. వందల కిలోమీటర్ల ఎత్తులో ఏమాత్రం తేడా రాకుండా ఈ కసరత్తు చేస్తారు. దీనినే డాకింగ్ గా అంటారు. ఈ సంక్లిష్ట టెక్నాలజీని ఒడిసిపట్టి, రోదసి పరిశోధనల్లో తదుపరి అధ్యాయంలోకి అడుగు పెట్టేందుకు ఇస్రో సమాయత్తమైంది. పీఎస్ఎల్‌వీ-సి60 రాకెట్ ద్వారా స్పేడెక్స్ పేరిట జంట ఉపగ్రహాలను భూ కక్ష్యలో అనుసంధానం చేసే బృహత్తర ప్రయోగాన్ని చేపట్టిందిఅంతరిక్షంలో రెండు వేర్వేరు వ్యోమనౌకలు అనుసంధానం కావడమే డాకింగ్. టెక్నికల్ గా ఇది చాలా సవాళ్లతో కూడుకున్నది. మానవ ప్రమేయం పరిమితం. గంటకు వేల కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే వ్యోమనౌకలు.. అంతలోనే వేగాన్ని నియంత్రించుకుంటూ పరస్పరం చేరువవుతూ, కమ్యూనికేషన్ సాగిస్తూ సున్నితంగా అనుసంధానం కావాలి. కాస్త తేడా వచ్చినా ఢీకొని పేలిపోతాయి.రోదసిలో అంతరిక్ష కేంద్రం వంటి భారీ నిర్మాణాలకు అవసరమైన ఆకృతులను ఒకేసారి రాకెట్ లో తరలించలేరు. విడి భాగాలను దఫదఫాలుగా కక్ష్యలోకి చేర్చి.. అనుసంధానం చేసే ప్రయోగమే డాకింగ్. మనందరం చెప్పుకొనే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్నీ (ఐఎస్-ఎస్) ఇలాగే నిర్మించారు. వ్యోమగాములు, సరకులను తరలించే వ్యోమ నౌకలు కూడా డాకింగ్ ద్వారా ఆ స్టేషన్ తో అనుసంధానం కావాల్సిందే. భారత్ కూడా సొంత అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించబోతోంది. దానికోసమే స్పేడెక్స్ ప్రయోగం.అడ్డుపడిన అంతరిక్ష ట్రాఫిక్‌భూమ్మీద ట్రాఫిక్ జామ్ అంటే.. బెంగళూరు, హైదరాబాద్ నగరాలను చూసి చెప్పొచ్చు. కానీ, అంతరిక్షంలోనూ ట్రాఫిక్ జామ్ అయిందట. స్పే డెక్స్ ప్రయోగం అందుకే వాయిదా పడింది. అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రాకెట్ వెళ్లాల్సిన అదే కక్ష్యలో ఇతర ఉపగ్రహాలు అనుసంధానం చెందాయని ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ తెలిపారు. దీంతో సోమవారం రాత్రి 9.58 గంటలకు బదులు 10 గంటల 15 సెకన్లకు రీ షెడ్యూల్ చేశామని చెప్పారు.

# దర్యాప్తు పూర్తిచేశాం.. ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం : నిజనిర్ధారణ కమిటీ



**హైదరాబాద్ :**రాజధాని చెన్నైలోని అన్నా యూనివర్సిటీ విద్యార్థినిపై అత్యాచారం ఘటన ఆ రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై తీవ్ర విమ ర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఘటనపై దర్యాప్తు జరిపి నిజనిర్ధారణ చేసేందుకు 'జాతీయ మహిళా కమిషన్ నియమించిన నిజనిర్ధారణ కమిట ఇవాళ అన్నా యూనివర్సిటీకి వచ్చి విచారణ జరిపింది. ఉదయం యూనివర్సిటీకి చేరుకున్న కమిటీ సాయంత్రం విచారణ పూర్తిచేసి బయటకు వచ్చింది.అనంతరం కమిటీ సభ్యురాలు మమతా కుమారి మాట్లాడుతూ.. తాము విచారణ పూర్తిచేశామని, నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని చెప్పారు. ఆ తర్వాత నివేదిక జాతీయ మహిళా కమిషన్‌కు చేరుతుందని, తదనంతరం బాధితులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. విచారణలో భాగంగా కమిటీ యూనివర్సిటీ అధికారులను, బాధితురాలిని, బాధితురాలి కుటుంబాన్ని, ఎన్జీవోలను ప్రశ్నించింది.కాగా, అన్నా యూనివర్సిటీలో సెకండియర్ చదువుతున్న విద్యార్థినిపై ఈ నెల 23న ఓ వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. విద్యార్థిని తన స్నేహితుడితో కలిసి క్యాంపస్ వెనుకవైపు ఏకాంతంగా ఉన్న సమయంలో నిందితుడు అక్కడికి వెళ్లి వారిని వీడియో తీశాడు. బాధితురాలి స్నేహితుడిని బెదిరించి వెళ్లగొట్టి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం బయటచెబితే వీడియో బయటపెడుతానని బ్లాక్‌మెయిల్ చేశాడు.అయినా బాధితురాలు భయపడకుండా తన స్నేహితుడితో కలిసి ఘటన గురించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే స్పందించిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతున్నది. నిందితుడికి నేర చరిత్ర ఉన్నదని, గతంలో కూడా అతను ఇలాంటి చర్యలకు పాల్పడ్డాడని, అయితే పరువుపోతుందన్న భయంతో ఎవరూ విషయాన్ని బయటికి చెప్పుకోలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది.

# 1978లో ఇండియాకు జిమ్మీ కార్టర్.. ఓ గ్రామానికి ఆయన పేరు.. కార్టర్‌పురి ఎక్కడుందో తెలుసా?



**న్యూఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జిమ్మీ కార్టర్ ఇండియాలో పర్యటించారు. హర్యానాలోని గురుగ్రామ్ విలేజ్‌ను ఆయన సతీసమేతంగా 1978లో విజిట్ చేశారు. ఆ గ్రామానికి కార్టర్‌పురి అని పేరు పెట్టారు. జిమ్మీ కార్టర్ వచ్చి వెళ్లిన తర్వాత ఆ ఆ ఊరు పేరును మార్చారు. కార్టర్ మరణించినట్లు వార్త తెలియగానే ఆ గ్రామ ప్రజలు దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆ ఊరి ప్రజలు ప్రత్యేక నివాళి కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయనున్నారు.భారత్‌ను విజిట్ చేసిన అమెరికా మూడవ అధ్యక్షుడిగా కార్టర్‌కు గుర్తింపు ఉన్నది. ఎమర్జెన్సీ రోజులు ముగిసిన తర్వాత ఆ డెమోక్రటిక్ నేత ఇండియాకు వచ్చారు. హర్యానాలోని దౌల్తాపూర్ నసీరాబాద్ గ్రామాన్ని విజిట్ చేశారు. 1960 దశకంలో జిమ్మీ కార్టర్ తల్లి లిల్లియన్ గోర్డీ కార్టర్ .. దౌల్తాపూర్‌లో పీస్ కార్ప్స్ వాలంటీర్‌గా పనిచేశారు. ఈ నేపథ్యంలో జిమ్మీ కార్టర్ తన తల్లి పనిచేసిన ప్రదేశాన్ని విజిట్ చేశారు. అయితే జిమ్మీ కార్టర్ వచ్చి వెళ్లిన తర్వాత ఆ గ్రామానికి కార్టర్‌పురి అని పేరు పెట్టారు.మా ఊరి పేరును హర్యానాలోని మరో పేరుతో పోల్చలేమని, మా ఊరి పేరు ప్రత్యేకమైందని ఓ వ్యక్తి తెలిపాడు. జిమ్మీ కార్టర్ తమ ఊరును విజిట్ చేసిన సమయంలో ఆ వ్యక్తి 18 ఏళ్లు ఉన్నాడు. ఆ రోజు జరిగిన సంఘటనలను ఆయన మీడియాకు వివరించాడు. తొలిసారి ఓ విదేశీ వ్యక్తిని అప్పుడు చూసినట్లు చెప్పారు.

తలపై దుపట్టా లేకుండా తొలిసారి ఓ తెల్ల అమ్మాయిని చూశామన్నారు. గ్రామం అభివృద్ధి చెందుతుందని భావించి, కార్టర్ పేరును తమ ఊరికి పెట్టినట్లు చెప్పాడు. కార్టర్‌పురి అని పేరు పెట్టినందుకు.. జిమ్మీ కార్టర్ ఆ తర్వాత తమ పంచాయతీకి లేఖ కూడా రాసినట్లు తెలిపాడు.2002లో జిమ్మీ కార్టర్‌కు నోబుల్ శాంతి బహుమతి దక్కింది. ఆ సమయంలో కార్టర్‌పురి సంబరాల్లో తేలినట్లు ఆ వ్యక్తి గుర్తు చేశాడు. జనవరి మూడవ తేదీన కార్టర్ తమ ఊరును విజిట్ చేశారని, దీంతో ఆ రోజును స్థానికంగా సెలువు దినంగా ప్రకటించామన్నారు. కార్టర్ మరణానికి నివాళిగా ప్రార్థన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

# తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలకు సీఎం గ్రీన్ సిగ్నల్.. వారానికి రెండుసార్లు అనుమతి..



**హైదరాబాద్ :**ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమలలో తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధుల లేఖలను టీటీడీ అనుమతించడం లేదనే విమర్శలు గత కొద్దిరోజులుగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయకుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశమై సిఫారసు లేఖల అంశంపై సోమవారం చర్చించారు. తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు వారానికి రెండు సిఫార్సు లేఖలకు అనుమతిస్తూ టీటీడీ తీసుకున్న నిర్ణయానికి సీఎం అంగీకరించారు. వారానికి రెండుసార్లు రూ.300 దర్శనానికి సంబంధించిన సిఫారసు లేఖలకు చంద్రబాబు ఆమోదం తెలిపారు. వాస్తవానికి తెలంగాణ నుంచి తిరుమలలో కొలువైన కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి వారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో వెళ్తుంటారు. అయితే, తెలంగాణ ప్రజాప్రతినిధులు జారీ చేసే సిఫారసు లేఖలకు తిరుమల తిరుపతి దేవస్థానం సరైన గుర్తింపు ఇవ్వడం లేదనే విమర్శలు ఉన్నాయి.

దేవస్థానం తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతించకపోవడం వివాదాస్పదంగా మారింది. అయితే, గత కొద్దిరోజుల కిందట టీటీడీ ఈవో శ్యామల రావు శ్రీవారి దర్శనానికి ఏపీ నుంచి వచ్చిన సిఫారసు లేఖలు మాత్రమే అనుమతిస్తున్నామని.. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. అయితే, విషయంలో రాష్ట్రానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే టీటీడీ పాలకమండలి సమావేశంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖల అంశంపై చర్చించారు. బోర్డు సభ్యులు లేఖలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. పాలకమండలి నిర్ణయం మేరకు బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు చంద్రబాబుతో చర్చించారు. ఈ సందర్భంగా సిఫారసు లేఖలకు సీఎం ఆమోదం తెలిపారు.


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బ్యాంకింగ్ ఆటో స్టాక్స్ ఎఫెక్ట్.. నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



**హైదరాబాద్** :అంతర్జాతీయ బలహీన సంకేతాల నేపథ్యంలో సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ -30 ఇండెక్స్ సెన్సెక్స్ 450.94 పాయింట్లు పతనమై 78,248.13 పాయింట్ల వద్ద స్థిర పడింది. అంతర్గత ట్రేడింగ్‌లో 79,092.70 పాయింట్ల గరిష్ట స్థాయి నుంచి 78,077.13 పాయింట్ల కనిష్ట స్థాయి మధ్య తచ్చాడింది. మరోవైపు, ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 168.50 పాయింట్లు నష్టంతో 23,644.90 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో నిఫ్టీ 23,915.35 పాయింట్ల గరిష్ట స్థాయి నుంచి 23,618.90 పాయింట్ల మధ్య ట్రేడయింది. బ్యాంకింగ్, ఆటో స్టాక్స్ అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. ఐసీఐసీఐ బ్యాంకు, హెచ్డీఎఫ్సీ బ్యాంకు స్టాక్స్‌తో సూచీలు పతనం అయ్యాయి.బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్‌లో టాటా మోటార్స్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) షేర్లు పతనం అయ్యాయి. మరోవైపు, జోమాటో, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, సన్ ఫార్మా, ఇండస్ఇండ్ బ్యాంక్ షేర్లు లబ్ధి పొందాయి. ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ నాలుగు పైసలు నష్టంతో రూ.85.52 వద్ద స్థిర పడింది. మరోవైపు, అంతర్జాతీయంగా క్రూడాయిల్ బ్యారెల్ 73.98 డాలర్లు, ఔన్స్ బంగారం 2625 డాలర్లు పలికింది. బేర్' చూపులతో ఎన్ఎస్ఈ-50లోని 50 స్టాక్స్ లో 38 నష్టాల్లోనే ముగిశాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, హిందాల్కో, టాటా మోటార్స్, ట్రెంట్, విప్రో తదితర సంస్థలు 2.32 శాతం వరకూ నష్టపోయాయి. మరోవైపు అదానీ ఎంటర్‌ప్రైజెస్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, శ్రీరాం ఫైనాన్స్, ఇండస్ఇండ్ బ్యాంక్ సహా 11 స్టాక్స్ 7.26 శాతం వరకూ లాభ పడ్డాయి. బ్రాడర్ మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఇండెక్స్ 0.37 శాతం లబ్ధి పొందగా, నిఫ్టీ స్మాల్ క్యాప్-100 ఇండెక్స్ 0.62 శాతం పతనమైంది. వివిధ సెక్టార్ల ఇండెక్సుల్లో మిశ్రమ ధోరణి కనిపించింది. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంకు, నిఫ్టీ ఆటో, నిఫ్టీ ఫైనాన్సియల్స్, నిఫ్టీ మీడియా, నిఫ్టీ మెటల్స్, నిఫ్టీ రియాల్టీ తదితర ఇండెక్స్‌లు 1.87 శాతం వరకూ నష్టపోగా, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ, నిఫ్టీ ఐటీ, నిఫ్టీ ఫార్మా, నిఫ్టీ హెల్త్ కేర్, నిఫ్టీ టెలికం ఇండెక్స్‌లు 1.62 శాతం వరకూ లాభ పడ్డాయి.

# రద్దీ రహదారిపై నిప్పుల వర్షం..



**న్యూఢిల్లీ:** వాహనాల రద్దీతో ఉన్న జాతీయ రహదారిపై నిప్పుల వర్షం కురిసింది. ఇది చూసి వాహనదారులు షాక్ అయ్యారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో అధికారుల నిర్ల క్ష్యంపై నెటిజన్లు మండిపడ్డారు. దేశ రాజ ధాని ఢిల్లీ శివారు ప్రాంతమైన హర్యా నాలోని గుర్గావ్‌లో ఈ సంఘటన జరిగింది. జాతీయ రహదారి 8పై వాణిజ్య ప్రకటనల బోర్డు ఏర్పాటు చేసేందుకు వెల్డింగ్ పనులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నిప్పు రవ్వలు ఆ రోడ్డుపై వర్షంగా కురిశాయి. కదులుతున్న కార్లు, బస్సులు, బైక్‌లపై నిప్పురవ్వలు పడ్డాయి. ముందు జాగ్రత్త కోసం ఒక బస్సును డ్రైవర్ నిలిపివేశాడు.కాగా, ఒక డాక్టర్ ఈ వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'గుర్గావ్‌లోని ఎన్‌హెచ్ 8పై దృశ్యాలు. ట్రాఫిక్ మళ్లింపు లేదా నియంత్రణ లేదు. అగ్నిమాపక భద్రతా జాగ్రత్తలు లేవు. వర్క్ జోన్ ఐసోలేషన్ లేదు. విపత్తుకు దారితీసే సరైన వేదిక' అని విమర్శించారు.మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అధికారుల నిర్లక్ష్యం, భద్రతా లోపాలపై నెటిజన్లు మండిపడ్డారు. ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు? అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. మరోసారి ఇలా జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఆ లేన్ మూసివేస్తామని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో 10 మంది ఐపీఎస్ అధికారులు బదిలీ




**హైదరాబాద్** : తెలంగాణలో తాజాగా 10 మంది ఐపీఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన ఐపీఎస్ ఆఫీ సర్లను బదిలీ చేసినట్లు అధికారులు పేర్కొ న్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ ఏఎ స్పీగా కాజల్(2021), రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని భువనగిరి ఏఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి(2021), ఆసిఫాబాద్ ఏఎస్పీగా చిత్తరంజన్(2022), కామారెడ్డి ఏఎస్పీగా బొక్కా చైతన్య(2022), జనగామ ఏఎస్పీగా పందిరే చైతన్య రెడ్డి(2022), భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్, కరీంనగర్ రూరల్ ఏఎస్పీగా నగ్రాలే శుభం ప్రకాశ్(2022), నిర్మల్ ఏఎస్పీగా రాజేశ్ మీనా(2022), దేవరకొండ ఏఎస్పీగా పీ మౌనిక(2022) అయ్యారు.

# కరెంటు వైర్లపై దూకిన కోతి.. బైకుపై వెళ్తున్న ముగ్గురు దుర్మరణం



**హైదరాబాద్** :విధి చాలా విచిత్రమైనది..! ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం ఎవరికీ సాధ్యం కాదు..! మృత్యువు ఎప్పుడు ఏ రూపంలో ముంచుకొస్తుందో అస్సలే అం చనా వేయలేం..! తాజాగా ఉత్తరప్ర దేశ్ లోని ఘోరక్‌పూర్‌లో జరిగిన ఓ విషాద ఘటన.. మరణం మన చేతిలో లేదని రుజువు చేసింది. ఘోరక్‌పూర్‌లోని సోన్ బర్సా మార్కెట్ ఏరియాలో జరిగిన ఈ ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.వివరాల్లోకి వెళ్తే.. స్థానిక నివాసి అయిన ఓ వ్యక్తి తన కుమార్తె, మేనకోడలుతో కలిసి బైకుపై బయటికి వచ్చాడు. వారు సోన్‌బర్సా మార్కెట్ ఏరియాలోని డంపింగ్ యార్డు దగ్గరికి చేరుకోగానే.. వారి పైనున్న 11 కేవీ విద్యుత్ వైర్లపై కోతి దూకింది. దాంతో ఓ వైర్ తెగి బైక్‌పై పడింది. దాంతో ముగ్గురూ విద్యుత్ అఘాతానికి గురయ్యారు. అందరూ చూస్తుండగానే క్షణాల్లో ముగ్గురూ అగ్నికి ఆహుతయ్యారు.వారిని రక్షించేందుకు స్థానికులు ప్రయత్నించినా సాధ్యం కాలేదు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. కోతి దూకడంవల్లే విద్యుత్ వైర్ తెగిపడిందని, మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించామని విద్యుత్ అధికారులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సీఆర్‌పీఎఫ్ నూతన డీజీగా సీనియర్ ఐపీఎస్ వితుల్ కుమార్



**హైదరాబాద్** :సీనియర్ ఐపీఎస్ అధికారి వితుల్ కుమార్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ గా బాధ్యతలు స్వీకరిం చను న్నారు. ప్రస్తుతం సీఆర్‌పీఎఫ్ డీజీగా పనిచేస్తున్న అనీష్ దయాల్ సింగ్ మంగళవారం పదవీ విర మణ చేయ నుండటంతో.. ఆయన స్థానంలో వితుల్ కు మార్‌ను నూతన డీజీ నియ మించారు.వితుల్ కుమార్ 1993 బ్యాచ్ ఉత్తరప్రదేశ్ క్యాడర్ ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన సీఆర్‌పీఎఫ్ స్పెషల్ డైరెక్టర్ జనరల్‌గా పనిచేస్తున్నారు. 1988 బ్యాచ్ నియమించారు.

# మరో ఏడు రోజులు.. సజ్జల కుమారుడు సేఫ్!



**హైదరాబాద్** :వైసీపీ ప్రధాన కార్యదర్శి, గత వైసీపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు సజ్జల భార్గవ రెడ్డి అరెస్టు సహా చర్యలను ఏపీ హైకోర్టు మరో ఏడు రోజుల వరకు వాయిదా వేసిందివైసీపీ ప్రధాన కార్యదర్శి, గత వైసీపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు సజ్జల భార్గవ రెడ్డి అరెస్టు సహా చర్యలను ఏపీ హైకోర్టు మరో ఏడు రోజుల వరకు వాయిదా వేసింది. ప్రస్తుతం మధ్యంతర ఉత్తర్వులపై ఉన్న సజ్జల భార్గవ రెడ్డికి సదరు మధ్యంతర ఉత్తర్వులను మరో ఏడు రోజుల వరకు హైకోర్టు పొడిగించింది. దీంతో పోలీసులు ఆయనపై చర్యలు తీసుకోకుండా.. సేఫ్ అయినట్టే. తాజాగా సోమవారం ఏపీ హైకోర్టులో సజ్జల భార్గవరెడ్డి కేసు విచారణకు వచ్చింది. తనపై నమోదు చేసిన అన్ని కేసులను కొట్టివేయాలని ఆయన కోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టారంటూ భార్గవ రెడ్డిపై పోలీసులు కేసులు పెట్టారు. వైసీపీ సోషల్ మీడియా ఇంచార్జ్‌గా ఉన్న సమయంలో(ఇప్పుడు కాదు) ఆయన అనైతిక పోస్టులను ప్రోత్స హించారన్నది ప్రధాన అభియోగం. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర వ్యాప్తంగా నాలుగైదు జిల్లాల్లో పోలీసులకు ఫిర్యాదులు రావడంతో వారు కేసులు నమోదు చేశారు.తొలుత ఈ కేసులు అన్నీ ఒకే అంశానికి చెందినవి కావడంతో అన్నీ కలిపి విచారించాలని ఒకే ఎఫ్ ఐఆర్‌గా పరిగణించాలని భార్గవ రెడ్డి పిటిషన్ వేశారు. ఆతర్వాత.. దీనిని అసలు కొట్టివేయాలని కోరుతూ మరో పిటిషన్(క్వాష్) దాఖలు చేశారు. అదేవిధంగా అరెస్ట్ చేయకుండా రక్షణ కల్పించాలని కోరారు. దీనిపై గతంలోనే రెండు సార్లు విచారించిన కోర్టు.. భార్గవ రెడ్డిని అరెస్టు చేయొద్దని, తదుపరి చర్యలు కూడా తీసుకోవద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

తాజాగా జరిగిన విచారణలోనూ మధ్యంతర ఉత్తర్వులను మరో 7 రోజులపాటు పొడిగించారు. అయితే.. సజ్జల దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేస్తామని ప్రభుత్వం తరఫున న్యాయవాది కోర్టుకు విన్నవించారు. తదుపరి విచారణ వచ్చేనెల 7కు వాయిదా వేశారు. దీంతో వచ్చే నెల వరకు సజ్జల సేఫ్ అయ్యారన్న మాట. తర్వాత ఏం జరుగుతుందో చూడాలి.

# డ్రగ్స్ క్రయవిక్రయాలకు భయపడాల్సిందే!

9.87శాతం పెరిగిన క్రైమ్.. రికవరీలు అద్భుతం
పక్కా వ్యూహంతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట
సొత్తును వెనక్కు తేవడంలో రాష్ట్రం టాప్
ఫోన్ ట్యాప్ కేసులో ఇంటర్‌పోల్ సాయం
'సంధ్య థియేటర్'పై విచారణ సాగుతోంది
వార్షిక నివేదిక విడుదలలో డీజీపీ జితేందర్



**హైదరాబాద్** : "తెలంగాణలో డ్రగ్స్ అమ్మాలన్నా.. కొనాలన్నా భయపడేలా.. పట్టుబడితే శిక్ష తప్పదనేలా చర్యలు తీసుకుంటున్నాం. డ్రగ్స్ రహితంగా.. మత్తుమందు దొరకని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నాం" అని డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఈ ఏడాది మొత్తం 1,942 డ్రగ్స్ కేసుల్లో 4,682 మందిని అరెస్టు చేశామని, రూ.142.95 కోట్ల విలువైన మత్తుపదార్థాలను సీజ్ చేశామని గుర్తుచేశారు. ఈ కేసుల్లో నిందితులకు చెందిన రూ.55.8 కోట్ల ఆస్తులను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆదివారం ఆయన రాష్ట్ర వార్షిక నేర నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. మావోయిస్టుల కట్టడికి, సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. "సైబర్ నేరాల్లో డబ్బు పోగొట్టుకున్న వారికి రూ.180 కోట్ల మేర తిరిగి ఇప్పించాం. ఈ ఏడాది సైబర్ నేరాలకు సంబంధించి 25,184 ఫిర్యాదులు వచ్చాయి. గత ఏడాది(17,571 ఫిర్యాదులు)తో పోలిస్తే.. సైబర్ నేరాల్లో 25.18శాతం పెరుగుదల ఉంది. సైబర్ నేరాల్లో రికవరికీ సంబంధించి దేశంలోనే తెలంగాణ టాప్‌లో ఉంది" అని వ్యాఖ్యానించారు. మొత్తమ్మీద ఈ ఏడాది నేరాల్లో 9.87శాతం పెరుగుదల ఉందన్నారు. "గత ఏడాది మొత్తం 2,13,121 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది వాటి సంఖ్య 2,34,158గా ఉంది. వీటిల్లో 1,55,639 కేసులను నవంబరు నెలాఖరులోగా పరిష్కరించాం. ప్రాసిక్యూషన్, పోలీసు శాఖ కలిసి పనిచేయడం వల్ల చాలా కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేయడం సాధ్యమైంది. వీటిల్లో మూడు మరణ శిక్షలు, 215 జీవిత ఖైదు శిక్షలున్నాయి. శిక్షలు పడ్డ వారిలో 35 మంది రౌడీషీటర్లున్నారు" అని వివరించారు.మహిళలపై నేరాలు స్వల్పంగా పెరిగాయని డీజీపీ చెప్పారు. గత ఏడాది 19,013 కేసులు నమోదవ్వగా.. ఈ ఏడాది వాటి సంఖ్య 19,922కు పెరిగిందన్నారు. రాష్ట్రంలో మిస్సింగ్ కేసుల్లో 18శాతం మేర తగ్గుదల నమోదైందని వివరించారు. "రాష్ట్రంలో పనిచేస్తున్న 27 భరోసా కేంద్రాలు గృహహింస, వరకట్న వేధింపులు, అత్యాచారం కేసుల్లో బాధితులకు అండగా ఉంటున్నాయి. ఈ ఏడాది షీటీమ్స్‌కు 10,862 ఫిర్యాదులు రాగా.. వాటిపై 830 కేసులు నమోదు చేశాం. మిగతా వాటిల్లో 3,329 పెటీ కేసులు. ఇతర కేసులను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించాం. భరోసా కేంద్రాలకు 2,964 ఫిర్యాదులు వచ్చాయి. వీటిల్లో 1,974 పోక్సో కేసులు కాగా.. 574 అత్యాచారాలు, 436 ఇతర వేధింపులకు సంబంధించిన కేసులున్నాయి" అని వెల్లడించారు. రేప్, పోక్సో కేసులకు సంబం?ధించి బాధితులకు ప్రభుత్వం రూ.5.42కోట్ల మేర నష్టపరిహారం ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు.రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖంరాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని జితేందర్ తెలిపారు. "గత ఏడాది 23,491 రోడ్డు ప్రమాద కేసులు నమోదవ్వగా.. ఈ వాటి సంఖ్య 20,702కు తగ్గాయి. రోడ్డు ప్రమాదాల్లో మరణాలు కూడా 1.49శాతం మేర తగ్గాయి. గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 6,640మంది మరణించగా, ఈ ఏడాది 6,541మంది మరణాలు నమోదయ్యాయి. అత్యంత ఘోరమైన ప్రమాదాలు 2,336 నుంచి 1,018కి తగ్గాయి" అని వివరించారు. రోడ్డు ప్రమాదాల బ్లాక్‌స్పాట్లను ఎప్పటికప్పుడు గుర్తించి, ఇంజనీరింగ్ నిపుణులతో చర్చించి, తగు చర్యలు తీసుకోవడం ప్రమాదాల్లో తగ్గుదల సాధ్యమైందన్నారు. డీజీపీ వెల్లడించిన మరిన్ని ముఖ్యాంశాలు..ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటర్‌పోల్ సాయం తీసుకుంటున్నట్లు డీజీపీ పేర్కొన్నారు. విదేశాల్లో తలదాచుకుంటున్న ప్రభాకర్‌రావు, శ్రవణ్‌కుమార్‌లను రప్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.సంధ్య థియేటర్ ఘటనపై విచారణ కొనసాగుతోందని, కోర్టు పరిధిలోని అంశం కావడంతో దీనిపై మాట్లాడలేనని స్పష్టంచేశారు. బౌన్సర్లపై వచ్చిన ప్రతి ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని, తేడా వస్తే వదిలేది లేదన్నారు.మొట్ట మొదటి డిజిటల్ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు.కొత్తగా ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో(సీఎస్‌బీ), తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో(టీ-న్యాబ్)ను మరింత పటిష్ఠం చేస్తున్నాం.ప్రొవిజన్ మరియు లాజిస్టిక్ విభాగం ద్వారా పాత వాహనాలు, తుక్కు సామగ్రి అమ్మకం ద్వారా రూ.9.49 కోట్లను ప్రభుత్వానికి డిపాజిట్ చేశామన్నారు.రాష్ట్రంలో 53,651 సీసీ కెమెరాలు పోలీసు ఠాణాల్లో ఉన్నాయని.. 11,64,645 సీసీ కెమెరాలు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా అనుసంధానమై ఉన్నాయని చెప్పారు. సగం ఠాణాల్లో సీసీ కెమెరాలు లేవని 'ఆంధ్రజ్యోతి' అడిగి ప్రశ్నకు బదులిస్తూ.. దశల వారీగా అన్ని పోలీసస్టేషన్లలో వాటిని ఏర్పాటు చేస్తామన్నారు.పని ఒత్తిడి, వివిధ కారణాలతో పోలీసు సిబ్బంది ఆత్మహత్యలు నమోదయ్యాయని, వీటిని నివారించేందుకు ప్రతి జిల్లా ఎస్పీ కార్యాలయంలో కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.ఎప్పటికప్పుడు పోలీసు శాఖలో రిక్రూట్‌మెంట్లు జరుపుతున్నామని.. ఈ ఏడాది 13 వేల మంది కొత్త కానిస్టేబుళ్లు నియమితులయ్యారని డీజీపీ వివరించారు. వీరిలో 30శాతం మహిళలేనని తెలిపారు.డయల్ 100, 112 సమర్థంగా పనిచేస్తున్నాయని, ఫిర్యాదు వచ్చిన 10 నిమిషాల్లో పోలీసులు సంఘటనాస్థలికి వెళ్తున్నారని వివరించారు.పిల్లల రక్షణకు హ్యాండ్ బుక్‌డిజిటల్ యుగంలో చిన్నారులు సైతం స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లను వాడుతున్నారు. ఇంటర్నెట్‌ను సర్ఫ్ చేయగలుగుతున్నారు. ఈ నేపథ్యంలో పిల్లల భద్రతకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో(సీఎస్‌బీ) రూపొందించిన హ్యాండ్ బుక్‌ను డీజీపీ విడుదల చేశారు. స్మార్ట్ ఫోన్లను పిల్లలు ఎంత సేపు వాడవచ్చు? ఏయే యాప్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి? పేరంటల్ కంట్రోల్ ఎలా? తదితర అంశాలపై సైబర్ సెక్యూరిటీ నిపుణులు అందజేసిన సూచనలను హ్యాండ్ బుక్‌లో పొందుపరిచినట్లు డీజీపీ వివరించారు.చలానాలు మా లక్ష్యం కాదుట్రాఫిక్ చలాన్ల ద్వారా రూ. 100 కోట్లు లేదా రూ.200 కోట్లను ప్రభుత్వానికి ఇవ్వడం తమ లక్ష్యం కాదని డీజీపీ స్పష్టం చేశారు. రహదారి భద్రత, ప్రయాణికుల ప్రాణాలను కాపాడడం తమ విధి అని వివరించారు. 2014కు ముందు 4శాతం మంది వాహనదారులే హెల్మెట్ ధరించేవారని, ఇప్పుడు వారి శాతం 80కి పెరిగిందన్నారు. రోజూఉంటాయన్నారు.

# తెలంగాణకు మరో యూనివర్సిటీ



**ఖమ్మం:** ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వైద్య, విద్యా రంగంలో మోడల్‌గా నిర్మాణం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం నగర వాసులకు పర్యాటక ఆహ్లాదం కోసం వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. 500 ఎకరాల్లో ఉన్న వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను ఏకో పార్క్‌లా అభివృద్ధి చేస్తామని అన్నారు. చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ఖమ్మం ఖిల్లాపై రోప్ వే ఏర్పాటు చేస్తామన్నారు. లకారం ట్యాంక్ బండ్ వద్ద శిల్పారామం ఏర్పాటు ప్రతిపాదన ఉందని చెప్పారు. మున్నేరు వరద గండం లేకుండా రూ.700 కోట్లతో మున్నేరుకు ఇరువైపులా కాంక్రీట్ వాల్స్ నిర్మాణం చేస్తామని తెలిపారు. రూ.220 కోట్లతో ఫ్లడ్ వాటర్ మళ్లింపు కోసం డ్రైనేజ్ నిర్మాణం చేపట్టామన్నారు. రఘునాథపాలెం దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ సాగర్ కెనాల్‌పై లిఫ్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి రోజున మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు శంకుస్థాపన చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తన పదవి కాలంలోనే పూర్తి చేయాలనేది తన కోరిక అని ఉద్ఘాటించారు. ప్రకాశ్ నగర్ మున్నేరు హై లెవల్ బ్రిడ్జి మరమ్మత్తు పనులు రెండు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. నిజాం కాలం నాటి కాల్వ ఒడ్డు బ్రిడ్జి వద్ద కేబుల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టామని అన్నారు. ఖమ్మం నగరానికి కేబుల్ బ్రిడ్జి ఐకానిక్‌గా మారుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.ఖమ్మం నగరం చుట్టూ నేషనల్ హైవేలతో రింగ్ రోడ్ నిర్మాణానికి వెసులుబాటు కల్పిస్తామని అన్నారు. హైదరాబాద్ ఓ.అర్.ఆర్ మాదిరిగా ఖమ్మానికి రింగ్ రోడ్ నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటించారు. ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మం మారుతుందని అన్నారు. తన చిరకాల కోరిక గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడమని ఉద్ఘాటించారు. వచ్చే ఆగస్ట్ 15వ తేదీ నాటికి యాతాల కుంట టన్నెల్ ద్వారా సత్తుపల్లి, అశ్వారావుపేటకు సాగునీరు అందిస్తామని తెలిపారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే పాలేరు వరకు గోదావరి నీళు వస్తాయని తెలిపారు. సీతమ్మ సాగర్ పూర్తయితే పోలవరం టూ సీతమ్మ సాగర్ అక్కడ నుంచి సమ్మక్క సాగర్ ఆ తర్వాత మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజ్ వరకు నౌకాయానం ప్రతిపాదన ఉందని అన్నారు. దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రికి రైల్వేలైన్ ఏర్పాటుతో భక్తులకు, పర్యాటకులకు ఎంతో సౌకర్యం ఉంటుందని తెలిపారు. కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కోసం గట్టి ప్రయత్నం చేస్తున్నామన్నారు. కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుపై నిపుణులు నివేదిక తయారు చేస్తున్నారని చెప్పారు. భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులతో ప్రజాదీవెనలతో తనకు సేవ చేసే భాగ్యం దక్కిందని అన్నారు. తెలంగాణ రైతాంగానికి మంత్రి భాకాంక్షలు తెలిపారు.


# కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎక్స్ వేదికగా నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ పార్టీ..

**హైదరాబాద్:** తెలంగాణ రైతులకు పెట్టుబడి సాయం ఎగ్గొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. అన్నదాతలకు రైతు భరోసా అందించకుండా కమిటీల పేరుతో ఇప్పటివరకూ కాలయాపన చేశారని మండిపడింది. మళ్లీ ఇప్పుడు శాటిలైట్ సర్వే ద్వారా పంట సాగు చేసిన భూములకే రైతు భరోసా ఇస్తామంటూ పూటకో కొర్రీ పెడుతూ తుగ్లక్ రేవంత్ సర్కార్ రైతులను దగా చేస్తోందని మండిపడింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించింది.




"ఇంట్లో ఎంతమంది రైతులున్నా ఏడు ఎకరాలకే రైతు భరోసా ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. అది కూడా కుటుంబంలో ఒక్కరికే ఇస్తారని ప్రచారం జరుగుతోంది. సాధారణంగా తండ్రి విచక్షణ మేరకు పిల్లలకు భూమిని పంచుతారు. కుటుంబంలో ఒక్కరికే రైతు భరోసా ఇస్తే 20 లక్షల మందికి మొండిచెయ్యి చూపించినట్లు అవుతుంది. పంట రకాన్ని బట్టి పెట్టుబడి సాయానికి రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది.

## అదానీ విల్మార్ నుంచి అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఎగ్జిట్.. యూఎస్ కోర్టులో అభియోగాలే కారణమా





**హైదరాబాద్ :**భారత బిలియనీర్ గౌతం అదానీ సారథ్య ంలోని అదానీ గ్రూప్ కీలక నిర్ణయం తీసుకున్నది. తమ ఎఫ్ఎంసీజీ జాయింట్ వెంచర్ అదానీ విల్మార్ నుంచి తన వాటా పూర్తిగా విక్రయిస్తున్నట్లు అదానీ గ్రూప్ ఫ్లాగ్ షిప్ సంస్థ అదానీ ఎంటర్‌ప్రైజెస్ సోమవారం ప్రకటించింది. అదానీ గ్రూప్ అవినీతికి పాల్పడిందని అమెరికా కోర్టులో అభియోగాలు నమోదైన తర్వాత సింగపూర్ సంస్థ విల్మార్‌తో కలిసి ఏర్పాటు చేసిన జాయింట్ వెంచర్ సంస్థ నుంచి నిష్క్రమించడం గమనార్హం. తద్వారా 200 కోట్ల డాలర్ల నిధులను అదానీ గ్రూప్ సేకరించనున్నది.వంటనూనెల బ్రాండ్ ఫార్చ్యూన్ గోధుమ పిండి, ఇతర ఆహార ఉత్పత్తుల తయారీ సంస్థ అదానీ విల్మార్ అదానీ ఎంటర్ ప్రైజెస్ సంస్థకు 43.94 శాతం వాటా ఉంది. ఇందులో 31.06 శాతం వాటాను నేరుగా, మిగతా 13 శాతం వాటాను బహిరంగ మార్కెట్లో విక్రయిస్తామని అదానీ ఎంటర్ ప్రైజెస్ తెలిపింది. విల్మార్‌కు అదానీ ఎంటర్ ప్రైజెస్ తన 31.06 శాతం వాటాలను విక్రయించడం వల్ల రూ.12,314 కోట్ల నిధులు లభిస్తాయి. దీంతోపాటు ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా విక్రయించడం ద్వారా 200 కోట్ల డాలర్ల పై చిలుకు (సుమారు రూ.17,100 కోట్లు) నిధులను అదానీ గ్రూప్ సేకరించనున్నది.2025 మార్చి 31 లోపు ఈ వాటాల విక్రయం పూర్తి కావాలని భావిస్తోంది. ఆ లోగా అదానీ విల్మార్ గ్రూప్ డైరెక్టర్ల బోర్డు నుంచి అదానీ ఎంటర్ ప్రైజెస్ నామినీలు కూడా తప్పుకుంటారు. స్టాక్ మార్కెట్లలో లిస్టయిన మూడేండ్లలో కనీసం 25 శాతం షేర్లు పబ్లిక్‌కు అందుబాటులో ఉండాలని సెబీ నిబంధన. 1999లో ఏర్పాటైన అదానీ విల్మార్ ఫార్చ్యూన్ బ్రాండ్ వంట నూనె, గోధుమ పిండి, పప్పు ధాన్యాలు, బియ్యం, పంచదార తదితర వస్తువులు విక్రయిస్తోంది. 10 రాష్ట్రాల పరిధిలో 23 ప్లాంట్లు కలిగి ఉంది.

## నా భార్య ఓటు తొలగిస్తామన్న బీజేపీ నేతలపై పరువునష్టం దావా: సంజయ్ సింగ్



**న్యూఢిల్లీ:** తన భార్య అనితా సింగ్ ఢిల్లీలో ఓటరు కాదన్న బీజేపీ నేతలపై ఆప్ నేత సంజయ్ సింగ్ మండిపడ్డారు. ఆమె ఓటు తొలగించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై పరువునష్టం దావా వేస్తానని ఆయన వార్నింగ్ ఇచ్చారు. ఓటర్ల జాబితా నుంచి తన భార్య పేరు తొలగించేందుకు బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ, ఐటీ సెల్ ఇన్‌ఛార్జ్ అమిత్ మాల్వియా ప్రయత్నిస్తున్నారని సంజయ్ సింగ్ ఆరోపించారు. పూర్వాంచల్ ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించే అంశాన్ని తాను పార్లమెంటులో లేవనెత్తినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన బీజేపీ అధ్యక్షుడు జేడీ నడ్డా, పూర్వాంచల్ సోదరులను 'రోహింగ్యాలు, బంగ్లాదేశీయులు' అని వ్యవహరించినట్లు ఆయన విమర్శించారు.గా, పూర్వాంచల్ ప్రజలను బంగ్లాదేశీయులుగా బీజేపీ నేతలు పరిగణిస్తున్నారని ఆప్ నేత సంజయ్ సింగ్ ఆరోపించారు. 30, 40 ఏళ్లుగా ఢిల్లీలో నివసిస్తూ దేశ రాజధానిని మెరుగుపరచడానికి వారు చాలా కష్టపడుతున్నారని తెలిపారు. అయితే బీజేపీ వారిని బంగ్లాదేశీయులుగా పిలిచి వారి ఓట్లను తొలగిస్తున్నారని మండిపడ్డారు.ఈ అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తినందుకు ఆ పార్టీ ప్రతీకారం తీర్చుకుంటున్నదని సంజయ్ సింగ్ ఆరోపించారు. అందుకే ఓటర్ల జాబితా నుంచి తన భార్య పేరును తొలగించాలని ఈసీకి దరఖాస్తు చేశారని విమర్శించారు. 'నేను వారిపై పరువునష్టం దావా వేస్తా. నన్ను, నా భార్యను అవమానించినందుకు అమిత్ మాల్వియా, మనోజ్ తివారీ కోర్టుకు హాజరుకావాలి. దీనిపై సమాధానం చెప్పాలి' అని మీడియాతో అన్నారు.

## మాజీ మంత్రి పేర్ని నాని భార్య జయసుధకు మళ్లీ నోటీసులు..!



**హైదరాబాద్ :**మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత పేర్ని నాని భార్య జయసుధకు కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మరోసారి నోటీసులు జారీ చేశారు. గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయమైన వ్యవహారంలో గతంలో అధికారులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. మొదట 185 మెట్రిక్ టన్నులు బియ్యం మాయం అయ్యాయంటూ అధికారులు 1.68కోట్ల జరిమానా విధించారు. ఆ తర్వాత మరిన్ని బియ్యం బస్తాలు మాయమైనట్లుగా తేల్చారు. మొత్తం గోడౌన్ నుంచి 378 టన్నులు కనిపించడం లేదని గుర్తించారు. ఈ క్రమంలో జరిమానా చెల్లించాలంటూ జయసుధకు జాయింట్ కలెక్టర్ తాజాగా నోటీసులు ఇచ్చారు. అదనంగా రూ.167కోట్లు చెల్లించాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. రేషన్ బియ్యం వ్యవహారంలో జయసుధ మచిలీపట్నం కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. ఆమెకు కోర్టులో ఊరట లభించింది. విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశించింది. బియ్యం మాయం కేసులో పేర్ని జయసుధను ఏ1గా, ఏ2గా మేనేజర్ మానస తేజ్‌ను చేర్చారు. ఇప్పటికే మానస్ తేజ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఆమె కోర్టును ఆశ్రయించగా.. ముందస్తు బెయిల్ ఇచ్చింది. విచారణకు సహకరించాలని కోర్టు సూచించింది.

## ఎన్‌సీసీ క్యాంపులో ఫుడ్ పాయిజనింగ్.. ఆర్మీ అధికారిపై దాడి



**తిరువనంతపురం:** ఎన్‌సీసీ క్యాంపులో పాల్గొన్న కొందరు క్యాడెట్లు భోజనం తర్వాత అస్వస్థతకు గురయ్యారు. వాంతులు వంటి లక్షణాలతో పలువురు అనారోగ్యం పాలయ్యారు. దీంతో ఎన్‌సీసీ క్యాంప్‌లో ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు ఆ క్యాంప్‌ను ముట్టించాయి. ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులు ఆర్మీ అధికారిపై దాడి చేశారు. కేరళలోని ఎర్నాకులం జిల్లాలో ఈ సంఘటన జరిగింది. త్రిక్కక్కరాలోని కేఎంఎం కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్‌లో ఎన్‌సీసీ శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. 80 మందికి పైగా క్యాడెట్‌లు ఇందులో పాల్గొన్నారు.కాగా, డిసెంబర్ 23న సాయంత్రం భోజనం తర్వాత వాంతులు వంటి లక్షణాలతో క్యాడెట్లు అస్వస్థతకు గురయ్యారు. దీంతో చికిత్స కోసం వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలియడంతో ఎస్ఎఫ్ఐ, వామపక్ష అనుబంధ విద్యార్థి సంఘాలు, స్థానిక బీజేపీ కౌన్సిలర్ ప్రమోద్, ఆయన మద్దతుదారులు రాత్రి వేళ ఎన్‌సీసీ క్యాంపు ఆవరణలోకి దూసుకెళ్లారు. ఫుడ్ పాయిజనింగ్ సంఘటనపై ఆందోళన వ్యక్తం చేశారు. డ్యూటీలో ఉన్న ఆర్మీ అధికారిపై ఇద్దరు వ్యక్తులు భౌతికంగా దాడి చేశారు. అయితే ఆ అధికారి సంయమనం పాటించారు. ఇంతలో ఒక పోలీస్ జోక్యం చేసుకున్నారు.మరోవైపు ఆహారం కలుషితమైనట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఎన్‌సీసీ క్యాంపు నుంచి ఆహారం, నీటి నమూనాలను రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు సేకరించారు. అయితే ఎన్‌సీసీ క్యాంపులోకి చొరబడి ఆర్మీ అధికారిపై దాడి చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి. పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ, దాడికి సంబంధించిన ఆధారాలు ఉన్నప్పటికీ ఎవరినీ అరెస్ట్ చేయకపోవడాన్ని క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ కర్నైల్ సింగ్ తప్పుపట్టారు. కాగా, ఆర్మీ అధికారిపై దాడికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలంటే ఈ సూత్రాలను పాటించండ తప్పనిసరి..!

**హైదరాబాద్ :** ఎంత డబ్బు ఉన్నప్పటికీ, ఎంత ధనం సంపాదించినా ఆరోగ్యం సరిగ్గా లేకపోతే వృథాయే. అందుకనే మన పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం కొన్ని సూత్రాలను పాటించాల్సి ఉంటుంది. ప్రస్తుత బిజీ యుగంలో చాలా మంది సరైన జీవనశైలిని పాటించడం లేదు. అస్తవ్యస్తమైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం చేయకపోవడం, ఆలస్యంగా భోజనం చేయడం, జంక్ ఫుడ్ లేదా బయటి తిండి ఎక్కువగా తినడం చేస్తున్నారు. ఇవన్నీ రోగాలకు కారణమవుతున్నాయి. అయితే వైద్యులు చెబుతున్న ప్రకారం కొన్ని సూత్రాలను పాటించడం వల్ల ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారు. ఎలాంటి రోగాలు రాకుండా 100 ఏళ్ల వరకు జీవించవచ్చు. అందుకు గాను ప్రతి ఒక్కరూ పాటించాల్సిన సూత్రాలను ఇప్పుడు తెలుసుకుందాం.ఫైబర్ ముఖ్యం..చాలా మంది రోజుకు ఒకటి లేదా రెండు సార్లు అతి ఎక్కువగా భోజనం చేస్తుంటారు. అలా చేయకూడదు. ఎక్కువ సార్లు తిన్నా సరే కొంచెం కొంచెం తినాలి. దీని వల్ల జీర్ణవ్యవస్థపై భారం పడకుండా ఉంటుంది. జీర్ణ సమస్యలు తలెత్తవు. ముఖ్యంగా తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. శరీరంలో కొవ్వు చేరకుండా చూసుకోవచ్చు. ఇక భోజనం చేసిన ప్రతిసారి అందులో కూరగాయలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. వీటి ద్వారా ఫైబర్ అధిక మొత్తంలో లభిస్తుంది. ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. అలాగే ఆహారంలో పెసలు, శనగలు వంటి ఆహారాలను చేర్చుకోవాలి. వీటిల్లో



ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి కండరాలకు శక్తిని అందిస్తాయి. మనల్ని రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి. ఇక ఆహారంలో పెరుగు లేదా మజ్జిగన కచ్చితంగా తీసుకోవాలి. ఇవి జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా తయారయ్యేలా చేస్తాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. అలాగే క్యాల్షియం ఉంటుంది కనుక ఎముకలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి.కొవ్వు తగ్గించాలి..మీరు రోజూ తినే ఆహారంలో కచ్చితంగా ఫైబర్ ఉండేలా చూసుకోవాలి. మనం తిన్న తరువాత ఆహారం సరిగ్గా జీర్ణం అవకపోతే అది కొవ్వుగా మారుతుంది. కానీ ఫైబర్ ఉన్న ఆహారాలను తింటే ఇలా జరగదు. ఆహారం పూర్తిగా జీర్ణమవుతుంది. దీంతో మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుక ోవడమే కాదు, కొవ్వు చేరకుండా ఉంటుంది. ఫలితంగా అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. కాబట్టి ఆహారంలో ఫైబర్ ఉండేలా చూసుకోండి. ఇక ఆహారంలో కొవ్వు పదార్థాలను కూడా తీసుకోవాలి. కానీ తక్కువ పరిమాణంలో తినాలి. ఇవి మనకు ఎక్కువగా అవసరం ఉండవు. కనుక కొవ్వు పదార్థాలను మరీ అతిగా తినకూడదు. 100 ఏళ్ల పాటు ఆరోగ్యంగా జీవించాలంటే కొవ్వు పదార్థాలను తినడం తగ్గించాలి.చక్కెర, ఉప్పును తగ్గించాలి..ఇక మాంసాహారం తినేవారు చేపలను ఎక్కువగా తినాలి. చికెన్, మటన్ తినడం కాస్త తగ్గించాలి. చేపల్లో మన శరీరానికి ఉపయోగపడే ఆరోగ్యకరమైన ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. శరీరంలోని ఎల్‌డీఎల్ (చెడు కొలెస్ట్రాల్)ను తగ్గించి హెచ్‌డీఎల్ (మంచి కొలెస్ట్రాల్)ను పెంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కాబట్టి ఆహారంలో చేపలను చేర్చుకోండి. అలాగే మీరు తినే ఆహారంలో చక్కెర, ఉప్పు అతిగా ఉండకుండా చూసుకోండి. ఇవి బీపీ, షుగర్‌లకు కారణమవుతాయి. కనుక వీటిని ఎంత తక్కువ తింటే అంత మంచిది. లేదా పూర్తిగా మానేస్తే ఇంకా మంచిది. అలాగే రోజూ కనీసం 30 నిమిషాల పాటు అయినా సరే వ్యాయామం చేయాలి. తేలికపాటి నడక చాలు. దీంతో శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎల్లప్పుడూ శక్తి స్థాయిలు తగ్గవు. ఆరోగ్యంగా ఉంటారు. ఇలా పలు రకాల సూత్రాలను పాటిస్తే 100 ఏళ్ల పాటు ఎలాంటి రోగాలు రాకుండా జీవించవచ్చు. ఆరోగ్యంగా ఉంటారు.

# జిమ్‌కు వెళ్లకుండానే పొట్ట దగ్గరి కొవ్వును, అధిక బరువును ఇలా తగ్గించుకోండి..!



**హైదరాబాద్ :**అధిక బరువును తగ్గించుకోవడం అన్నది ప్రస్తుతం ఎంత కష్టంగా మారిందో అందరికీ తెలిసిందే. శరీరంలో పేరుకుపోయిన మొండికొవ్వును కరిగించేందుకు చాలా మంది కష్టపడుతున్నారు. అయితే అధిక బరువు లేదా పొట్ట దగ్గరి కొవ్వును కరిగించేందుకు గాను చాలా మంది అనేక రకాల పద్ధతులను పాటిస్తుంటారు. కొందరు యోగా చేస్తారు. ఇంకా కొందరు జిమ్‌లో వ్యాయామాలు చేస్తారు. మరికొందరు రన్నింగ్, జాగింగ్ వంటివి చేస్తుంటారు. అయితే ఇవన్నీ చేసేందుకు టైమ్ లేదు అనుకునే వారు ఇప్పుడు చెప్పబోయే సూచనలను పాటిస్తే చాలు, దాంతో అధిక బరువును లేదా పొట్ట దగ్గరి కొవ్వును సులభంగా కరిగించుకోవచ్చు. ఇక ఆ సూచనలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.లిఫ్ట్ వాడకండి..చాలా మంది ఆఫీసుల్లో లేదా ఇతర చోట్లలో మెట్లను ఎక్కేందుకు లిఫ్ట్‌ను ఉపయోగిస్తుంటారు. అయితే అలా కాకుండా లిఫ్ట్ వాడకుండా మెట్లపై నడిచి వెళ్లాలి. దీంతో అధిక శాతం క్యాలరీలు ఖర్చువుతాయి. సాధారణ వాకింగ్ ను 30 నిమిషాలు చేసే బదులు 15 నిమిషాల పాటు మెట్లు ఎక్కి దిగితే ఎంతో ఫలితం ఉంటుందని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు. కనుక మీరు లిఫ్ట్‌ను తరచూ వాడుతుంటే అందుకు బదులుగా మెట్లను ఉపయోగించండి. మీరు అనుకున్న ఫలితాలు వస్తాయి. అలాగే ఆఫీస్‌లో ఇంటర్‌కామ్ ఉంటే దాన్ని వాడకుండా మీ తోటి ఉద్యోగుల వద్దకు నడిచి వెళ్లే ప్రయత్నం చేయండి. ఇలా చేసినా కూడా క్యాలరీలు ఖర్చువుతాయి. బరువు తగ్గుతారు.సైకిల్ వాడండి..సాధారణంగా చాలా మంది చిన్నపాటి దూరానికే వాహనాలను వాడుతుంటారు. అలా కాకుండా సైకిల్‌ను ఉపయోగించండి. దీంతో చాలా ఎక్కువ క్యాలరీలను ఖర్చు చేయవచ్చు. చిన్నపాటి దూరాలను నడకతో లేదా సైకిల్‌ను వాడి పూర్తి చేయండి. ఇవి క్యాలరీలను ఎక్కువగా కరిగిస్తాయి. దీంతో త్వరగా బరువు తగ్గుతారు. అలాగే మీకు ఏదైనా అవసరం ఉంటే మీ పిల్లలను షాప్‌కు పంపించకండి. మీరే స్వయంగా నడిచి వెళ్లి తెచ్చుకోండి. దీని వల్ల క్యాలరీలను ఖర్చు చేసిన వారవుతారు. అదేవిధంగా ఇంట్లో పెంపుడు కుక్క ఉంటే దాన్ని వాకింగ్‌కు తీసుకెళ్లండి. దీని వల్ల కూడా ఎంతో కొంత క్యాలరీలను ఖర్చు చేయవచ్చు.

ఇంటి పని చేయండి..ఇక ఇంట్లో మహిళలు చేసే పనులను సిగ్గు పడకుండా చేయండి. దీని వల్ల కూడా క్యాలరీలు ఖర్చువుతాయి. ఇంట్లో అంట్లు తోమడం, కూరగాయలు కట్ చేయడం, తోటపని, ఇంటి పని ఇలా అన్ని రకాల ఇంటి పనులను భార్యా భర్త సమానంగా చేయండి. దీంతో ఓవైపు పని పూర్తవుతుంది, మరోవైపు క్యాలరీలను ఖర్చు చేయవచ్చు. అలాగే మీకు సెల్‌ఫోన్‌లో బాగా మాట్లాడే అలవాటు ఉంటే వాకింగ్ చేస్తూ మాట్లాడండి. దీంతో రెండు పనులు పూర్తవుతాయి. అదేవిధంగా మీకు వాహనం ఉన్నప్పటికీ ప్రజా రవాణాను రోజూ ఉపయోగిస్తుంటే ఎంతో కొంత క్యాలరీలను ఖర్చు చేయవచ్చు. ఇలా పలు రకాల పనులను చేస్తే చాలు, మీరు జిమ్‌కు వెళ్లకుండానే బరువును తగ్గించుకోవచ్చు. పొట్ట దగ్గరి కొవ్వు కూడా కరిగిపోతుంది.

# పేర్ని నానికి మరో షాక్.. తాజా తనిఖీల్లో రూ.3.37 కోట్ల ఫైన్!

**హైదరాబాద్ :**రేషన్ బియ్యం మాయం కేసు మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని కుటుంబాన్ని వెంటాడుతోంది. రోజులు గడుస్తున్న కొద్దీ బియ్యం లెక్క పెరుగుతూనే ఉంది.రేషన్ బియ్యం మాయం కేసు మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని కుటుంబాన్ని వెంటాడుతోంది. రోజులు గడుస్తున్న కొద్దీ బియ్యం లెక్క పెరుగుతూనే ఉంది. గతంలో 187 టన్నుల బియ్యం లేవని గుర్తించిన అధికారులు ఇప్పుడు మరోసారి లెక్కలన్నీ సరిచూసి మొత్తం 378 టన్నుల బియ్యం మాయమయ్యాయని గుర్తించారు. ఈ బియ్యం విలువ రూ.3.37 కోట్లుగా నిర్ధారించి ఆ మొత్తం ఫైన్ గా చెల్లించాలని తాజాగా మరో నోటీసు జారీ చేశారు.మచిలీపట్నంలో మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబానికి చెందిన గొడౌన్లను పౌర సరఫరాల శాఖకు అద్దెకిచ్చారు. పేర్ని నాని భార్య జయసుధ, ఆయన అత్త నత్యానారాయణమ్మ పేర్లతో ఉన్న రెండు గొడౌన్లను అద్దెకు తీసుకున్న ప్రభుత్వం వాటిలో రేషన్ బియ్యాన్ని నిల్వ చేశాయి. ఈ డిసెంబరుతో లీజు కాలం పూర్తికావడంతో బియ్యాన్ని వేరే చోటుకు తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో నిల్వ



చేసిన బియ్యానికి వాస్తవ నిల్వలకు మధ్య తేడా ఉండటంతో తగ్గిన బియ్యం విలువను చెల్లిస్తామని పేర్ని నాని పౌర సరఫరాల శాఖకు లేఖ రాశారు. అంతేకాకుండా రూ. 1.70 కోట్లను జిల్లా జాయింట్ కలెక్టరుకు అందజేశారు. కానీ, ప్రభుత్వం మాత్రం మాయమైన బియ్యం ఎటు వెళ్లాయో లెక్క తేల్చాలంటూ పట్టుబడుతోంది. గొడౌన్ యజమాని పేర్ని జయసుధతోపాటు ఆమె సహాయకుడిని నిందితులుగా పేర్కొంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో పేర్ని జయసుధ అరెస్టుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఇప్పటికే పేర్ని జయసుధపై లుక్ అవుట్ నోటీసు జారీ చేసిన పోలీసులు ఆమె కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. జయసుధతోపాటు ఆమె భర్త పేర్ని నాని, కుమారుడు కిట్టూ ఇంటికి తాళాలు వేసుకుని అందుబాటులో లేకుండా వెళ్లిపోయారు. మరోవైపు ఈ కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ కోర్టును . కోర్టులో ఈ న్యాయపోరాటం జరుగుతుండగానే రెండు రోజుల క్రితం మీడియా ముందుకు వచ్చిన మాజీ మంత్రి పేర్ని నాని డబ్బు చెల్లించినా, తన కుటుంబాన్ని వేధిస్తున్నారని ఆరోపించారు. ఇళ్లలో ఉన్న ఆడవారిని వీధిలోకి లాగుతున్నారని విమర్శించారు. దీనిపై కూటమి నేతలు, మంత్రులు ఆయనకు కౌంటర్ ఇచ్చారు. మరోవైపు గొడౌన్లో పూర్తిస్థాయి తనిఖీ చేసిన పౌరస రఫరాల అధికారులు తాజాగా మరో నోటీసు జారీ చేశారు .పేర్ని జయసుధ పేరిట ఉన్న గొడౌనులో మొత్తం 378 టన్నుల బియ్యం మాయమయ్యాయని దీని మొత్తం విలువ రూ.3.37 కోట్లుగా లెక్క తేల్చారు.

# హోంగార్డు ఉద్యోగాలంటూ డీజీపీ పేరుతోనే నకిలీ నోటిఫికేషన్




**హైదరాబాద్ :**వారి పేరు వీరి పేరు చెప్పి మోసం చేస్తే కిక్కు ఏముంది అనుకున్నాడేమో.. తన మాయలకు ఏకంగా పోలీసు పెద్దాయన పేరే వాడుకున్నాడు.మోసగాళ్లు ఎంతకైనా తెగిస్తారనేందుకు ఈ వ్యవహారమే ఒక నిదర్శనం. వారి పేరు వీరి పేరు చెప్పి మోసం చేస్తే కిక్కు ఏముంది అనుకున్నాడేమో.. తన మాయలకు ఏకంగా పోలీసు పెద్దాయన పేరే వాడుకున్నాడు. హోంగార్డు ఉద్యోగాలంటూ ప్రత్యేకంగా నోటిఫికేన్ ఇచ్చి పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చేశాడు. ఈ నకిలీ బాగోతం డీజీపీ దృష్టికి వెళ్లడంతో మోసగాడి కోసం పోలీసులు వేట ప్రారంభించారు.ఏపీ పోలీసుశాఖలో హోంగార్డు పోస్టులకు ప్రభుత్వం ఎలాంటి నోటిఫికేషన్ విడుదల కాలేదు. కానీ, పోలీసు శాఖలో సంగీతం బ్యాండ్ వాయించేందుకు హోంగార్డులు కావాలంటూ డీజీపీ ద్వారకా తిరుమలరావు పేరుతో ఓ నోటిఫికేషన్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, డీజీపీ కార్యాలయం, పోలీసు హెడ్ క్వార్టర్సు, విజయవాడ పేరుతో ఒక లెటర్ సృష్టించిన మోసగాడు జనవరి 10న ప్లేస్మెంట్ ఏజెన్సీ నిర్వాహకుడు పి.శివ ద్వారా నియామకాలు చేస్తామని ప్రకటన జారీ చేశాడు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు వరకు విషయం చేరింది.మోసగాడు ఏకంగా తన పేరునే వాడుకోవడంతో కంగుతిన్న డీజీపీ లెటర్ ఎవరు సృష్టించారో వెంటనే తెలుసుకోవాలంటూ సిబ్బందిని ఆదేశించారు. ఈ లెటరును ఎవరూ సోషల్ మీడియాలో వైరల్ చేయెుద్దని, ఎవరైనా ఎవరికి ఫార్వర్డ్ చేసిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఉద్యోగాల పేరుతో మోసం చేస్తున్న వారి తాట తీయాలని ఆదేశించారు.ఇప్పటికే ఉద్యోగాల పేరుతో చాలా మోసాలు జరుగుతున్నాయి. ఈ మధ్యే శ్రీకాకుళంలో ఆర్మీ కాలింగ్ అనే సంస్థ ద్వారా దాని నిర్వాహకుడు లక్షల్లో నిరుద్యోగుల నుంచి వసూలు చేసి మోసం చేశాడు. ఈ మోసం వెలుగు చూసిన కొద్ది రోజులుకే గుర్తు తెలియని వ్యక్తులు ఏకంగా డీజీపీ పేరుతోనే ఉద్యోగాలంటూ నిరుద్యోగులకు వల వేయడం పట్ల పోలీసు అవుతోంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## విద్యార్థులకు బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ మోటివేషన్ క్లాస్ మరియు టాలెంట్ టెస్ట్



**చెన్నారావుపేట:30 డిసెంబర్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తమ భవిష్యత్ కెరీర్ పై సరైన నిర్ణయం తీసుకోవడం కోసం బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకాలజిస్ట్ వేలాంగిని, కెరీర్ గైడెన్స్ నిపుణులు రవి, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యుడు పిన్నింటి బాలాజీరావు ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు సోమవారం మోటివేషనల్ క్లాస్ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఏ.ఉదయ్ కుమార్ అధ్యక్షతన జరిగినఈ మోటివేషన్ క్లాస్‌లో విద్యార్థులకు వివిధ కెరీర్ అవకాశాలు, అందుకు అవసరమైన విద్యా కోర్సులు, పరీక్షల ప్రాముఖ్యత, అలాగే లక్ష్య సాధనకు అవసరమైన మానసిక సమతుల్యత గురించి వివరించారు.

విద్యార్థులు తమ ఆసక్తులు, నైపుణ్యాలు తెలుసుకుని, వాటికి అనుగుణంగా కెరీర్ ఎంపిక చేసుకోవాలని కెరీర్ గైడెన్స్ నిపుణురాలు వేలాంగని సూచించారు.లక్ష్యసాధనకు ప్రణాళిక చేయడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ఎంత కీలకమో రవి వివరించారు.మీ భవిష్యత్ మీ చేతుల్లోనే ఉంది.సరైన ప్రణాళికతో, సమయపాలనతో మీరు ఏదైనా సాధించగలరు" అని బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు పిన్నింటి బాలాజీ రావు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీరావు, ఏ.ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, కె.మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్ పాల్గొన్నారు.

## గుర్రంపోడు మండల గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన గుర్రంపోడు మాజీ సర్పంచ్



**గుర్రంపోడు: డిసెంబర్ 30** :నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం మాజీ సర్పంచ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు,కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మీ జీవితంలో కొత్త వెలుగులు నింపడానికి ఈ వెలుగులు ఈ ఏడాదంతా ఉండాలని కొత్త సంవత్సరం శాంతి సంపద ఆరోగ్యాన్ని గతంలో జ్ఞాపకాలను గుర్తుకు చేస్తూ ఆశలకు ఊపిరి పోస్తూ అభివృద్ధి ఆకాంక్షిస్తూ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు గుర్రంపోడు మాజీ సర్పంచ్ మస్రాత్ సయ్యద్ మియా.

## కమ్యూనిస్టు పార్టీది త్యాగాల చరిత్ర

### కమ్యూనిస్టు అమరవీరుల నూతన స్థూపం ఆవిర్భావం



**అనంతగిరి: డిసెంబర్ .30:**భారత కమ్యూనిస్టు పార్టీది త్యాగాల చరిత్రని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గన్న చంద్రశేఖర్,జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు .మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు బద్దం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిస్టు అమరవీరుల స్మారక స్థూపాన్ని సోమవారం వారు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిర్భవించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దున్నే వాడికి భూమి అనే నినాదంతో 1925 డిసెంబరు 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిన సీపీఐ అనేక యోధుల త్యాగాలతో అంచెలంచెలుగా ఎదిగిందన్నారు.అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచి,ఆదరణ పొందుతుందన్నారు.తెలంగాణలో 10 లక్షల ఎకరాలను పేద ప్రజలకు పంచిన చరిత్ర పార్టీదని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి,అనంతగిరి మండలం ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

**ఏఐకేఎంఎస్ మండల నాయకులు వెంకన్న, మల్లేష్**



**గార్ల :డిసెంబర్ 30** :కేంద్ర ప్రభుత్వం మూడవ రైల్వే లైను వేయడం వల్ల పేద రైతుల భూములు కోల్పోతున్నారని .వారికి నష్టపరిహారం ఇవ్వాలని అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు పాత వెంకన్న, గౌని మల్లేష్ కోరారు.సోమవారం గార్ల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వెంకన్న, మల్లేష్ ప్రసంగిస్తూ 116 సర్వే నెంబర్లు ఉన్న భూములు మూడు తరాలుగా సాగు చేసుకుంటున్నారని,ఈ సాగు చేసే రైతులు పేద, గిరిజనులు వీరికి ఈ భూమి తప్ప మరొక ఆధారం లేదని, 16 మంది రైతుల భూములు కోల్పోతున్నారని ఒక్కొక్కరిది ఒక కుంట నుండి 15 కుంటల భూమి కోల్పోతున్నారన్నారు. ఈ భూములకు ప్రభుత్వం పట్టా హక్కులు ఇవ్వలేదని అన్నారు. ప్రస్తుతం ఈ భూముల్లో కష్టపడి వడ్డీలకు పెట్టుబడికి డబ్బులు తెచ్చి పంట సాగు చేస్తున్నారని మూడో రైల్వే లైన్ వలన పంటలు పూర్తిగా నష్టపోతున్నారన్నారు. రైతులని ఆదుకుంటామని వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పే పాలకులు వాళ్ళ విధానాల వలన నష్టపోతున్నారన్నారు. ఈ భూములు తప్ప మరో జీవనాధారం లేని రైతాంగాన్ని ఆదుకోవడానికి నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పరిహారము ఇవ్వకుంటే తీవ్రతరం చేస్తామన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి:ఎస్సై మధు




**గుర్రంపోడు:డిసెంబర్ 30 :**
గుర్రంపోడు మండల ంలోని ప్రజలు,యువకులు ప్రశాంత వాతావరణంలో నూతన సంవ త్సర వేడుకలు జరుపుకోవాలని గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు తెలిపారు. మండలంలోని ప్రజలు, యువకులు డిసెంబర్ 31 మరియు నూతన సంవత్సర వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డిసెంబర్ 31 అర్ధరాత్రి 12 గంటల తర్వాత ఏ ఒక్కరూ రోడ్లపై సంచరించరాదని అలా సంచరించి ఇతరులకు ఇబ్బంది కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ మధు తెలిపారు.గుర్రంపోడు మండలంలోని ప్రజలు ఎవరికీ అవాంతరం కలిగించకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని తెలియజేశారు.

## అట్టహాసంగా ప్రారంభమైన పి.వై.ఎల్ కబడ్డీ,వాలీబాల్ క్రీడలు



**గార్ల :డిసెంబర్ 30** : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) గార్ల మండల కమిటీ వారి ఆధ్వర్యంలో, అంజనాపురం గ్రామంలో సోమవారం 5 మండలాల స్థాయి కబడ్డీ,వాలీబాల్ క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. క్రీడా ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ గార్ల మండల కార్యదర్శి జి.సక్రు మాట్లాడుతూ"నమ్మి నానబెడితే పుచ్చి బూరెలయ్యాయన్న "చందంగా, నేటి పాలక ప్రభుత్వాలు ఇవిగో ఉద్యోగాలంటూ అరచేతిలో వైకుంఠాన్ని చూపుతూ, యువతరాన్ని మోసగించాలని చూస్తున్నాయని, బూజు పట్టిన జాబు కాలండర్లతో మభ్యపెడుతున్నారని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. పాశ్చాత్య విష సంస్కృతికి వ్యతిరేకంగా నేటి యువతరం ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ, గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు సాగుతున్న

ఈ క్రీడా పోటీలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ మండల కార్యదర్శి బి మంగీలాల్ పార్టీ మండలనాయకులు సూత్రపు మనోహర్,మాన్య, టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శి వ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు వీరు నాయక్,బహుజన సమాఖ్య కళావేదిక జిల్లా అధ్యక్షులు వజ్ర ం నాగేశ్వరరావు, బిఎస్పి ఇల్లందు డివిజన్ అధ్యక్షులు అజ్మీర వెంకన్న, స్థానిక కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భూక్య రామ్ కుమార్, స్థానిక నాయకులు ముల్కనూరు మాజీ ఉప సర్పంచ్ బానోత్ భీముడు,గుగులోత్ సాయికుమార్,వాగ్య, మలోత్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఓపెన్ జిమ్ములు ఏర్పాటు చేయాలి

**క్రీడా మైదానంలో సౌకర్యాలు కల్పించి పరిశుభ్రంగా ఉంచాలని అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి కు వినతి పత్రం**
**డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు గేదం టీకానంద్, గొడిసెల కార్తీక్**



**ఆసిఫాబాద్ :డిసెంబర్ 30**
ఆసిఫాబాద్ మున్సిపల్ లో చాలామంది యువత మరియు వాకర్స్ వ్యాయామం చేయటానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారి కొరకు ఓపెన్ జిమ్ లు మరియు జనకాపూర్ మైదానం లో సౌకర్యాలు కల్పించాలని జిల్లా అదనపు లోకల్ బాడీ కలెక్టర్ దీపక్ తివారి కు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన ఆసిఫాబాద్ మున్సిపల్ కేంద్రంలో వాకర్స్ వ్యాయామం చేయడానికి సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ మున్సిపల్ లో ఓపెన్ జిమ్ములు ఏర్పాటు చేయాలని అదేవిధంగా పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయాలి. అదే విధంగా జనకాపూర్ లో గల క్రీడా మైదానం అసౌకర్యాలతో ఉంది. పిచ్చి మొక్కలు మరియు చెత్తచెదారాలతో నిండి ఉంది. వాకర్స్ కి వ్యాయామం చేసేవారికి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. అదేవిధంగా రాత్రివేళలో మందుబాబుల చిందులు ఎక్కువగా అయినాయి దానితో వాకర్స్ ఇబ్బందులు పడుతున్నారు

ఆ మైదానంలో విద్యుత్ సౌకర్యం కల్పించాలి మరియు రాత్రి వాచ్మెన్ ఏర్పాటు చేయాలి పోలీసు పెట్రోలింగ్ నిర్వహించాలని, చర్యలు తీసుకోవాలని,అదే విధంగా మున్సిపల్ కేంద్రంలో బస్టాండ్ రాజంపేట జనకాపూర్ కేంద్రంగా ఓపెన్ జిమ్ములు ఏర్పాటు చేయాలని కోరారు,దీనికి సానుకూలంగా స్పందించిన జిల్లా అదనపు లోకల్ బాడీ కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ ఓపెన్ జిమ్ముల కొరకు ప్రత్యేక బడ్జెట్ ని కేటాయిస్తామని, వాటిని త్వరలో ఏర్పాటు చేసి వాకర్స్ కి వ్యాయామం చేసే వారికి వాటిని అందుబాటులో ఉంచే విధంగా చూస్తామని క్రీడ మైదానం కు సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు గేదం టీకానంద్ , గొడిసెల కార్తీక్ , డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్, వడ్లూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సర్వే రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలి



**గార్ల :డిసెంబర్ 30 :**
రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ నెలలో నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో విధులు నిర్వర్తించి నెల రోజులు అయినప్పటికీ, సర్వేలో పాల్గొన్న సిబ్బందికి నేటి వరకు రెమ్యునరేషన్ ఇవ్వలేదని, నాలుగు రోజుల సెలవు దినాల యందు విధులు నిర్వహించినందుకు గాను కాంపెన్సేటరీ క్యాజువల్ లీవ్ లను మంజూరు చేయలేదని, ప్రభుత్వం వెంటనే స్పందించి సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు, సూపర్వైజర్లకు రెమ్యునరేషన్ ను వెంటనే చెల్లించి, సీసీఎల్ లను మంజూరు చేయుటకు గాను డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వ వలసిందిగా ఎంపీడీవో గార్ల , తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్), గార్ల మండల శాఖ తరపున ప్రాతినిధ్యం చేశారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాపావత్ యాదగిరి నాయక్, ప్రధాన కార్యదర్శి గుగు లోత్ బాలాజీ నాయక్, జిల్లా కౌన్సిలర్ కొండ హనుమంతు, ఉపాధ్యక్షులు పి వెంకటరెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ యు. వెంకటస్వామి, అకాడమిక్ కమిటీ కన్వీనర్ ఏ. సామ, పూర్వ అధ్యక్షులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, సలహాదారులు ఎస్.కె మీరా, కన్నయ్య,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ పరిధిలో వాయిదా పడిన వివిధ కోర్సుల పరీక్షల తేదీల ఖరారు

**ఉస్మానియా యూనివర్సిటీ** : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో వాయిదా పడిన వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓ యూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫె సర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి చెందిన నేప థ్యంలో ఈ నెల 27న వాయిదా వేశారు.

## బాజాపా సీనియర్ నాయకున్ని ఆసుపత్రిలోమాజీ ఎంపీపీతాళ్ల రామయ్య ను పరామర్శించిన

**మాజీ జడ్పీటీసీ పాల్వాయి సుధాకర్ రావు**



**బెజ్జూర్ :డిసెంబర్ 30,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలం లోని మర్తిడి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బాజాపా సీనియర్ నాయకుడు తాళ్ల రామయ్య అనా రోగ్యంతో కరింనగర్ పట్టణంలోని ప్రతిమా ఆసుపత్రిలో బెజ్జూర్ మండలం మర్తిడి గ్రామానికి చెందిన భాజపా సీనియర్ నాయకులు, మాజీ వైస్ ఎంపిపి తాళ్ల రామయ్య చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటిసి పాల్వాయి సుధాకర్ రావు ఈ రోజు వారిని ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు.
పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ వసీ ఉల్లఖాన్, ఎల్కరి సంజు మాజీ ఉప సర్పంచ్ తిరుపతి, మోహన్, , ప్రవీణ్ ఉన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు..

### శ్రీశైలం వాసులకు సీఐ హెచ్చరిక

**శ్రీశైలం** ప్రజలు, యువత ఆనందోత్సాహాల మధ్య కొత్త ఏడాది (2025)కి గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పడానికి, నూతన సంవత్సర ఉత్సవాలు జరుపుకునేందుకు సమయాత్తం అవుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం పోలీసుశాఖ తెలిపిన నిబంధనలు పాటించి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని శ్రీశైలం సీఐ ప్రసాదరావు తెలిపారు. న్యూ ఇయర్ ఈవెంట్స్ జరుపుకునేవారు ముందుగా పోలీసుల పర్మిషన్ తీసుకోవాలని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడానికి సీసీటీవీ



కెమెరాల పర్యవేక్షణ తప్పనిసరని తెలిపారు.నూతన సంవత్సర వేడుకలు ప్రజలందరూ ఆరోగ్య కరమైన వాతావరణంలో జరుపుకోవాలని సీఐ ప్రసాదరావు తెలిపారు జిల్లా అంతటా 30-పోలీస్ యాక్ట్ అమలు లో ఉన్నందున ప్రజలందరూ పోలీస్ నిబంధనలు పాటించి తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సర వేడుకలు నిర్వహించే వారు రాత్రి 10 గంటల తర్వాత మ్యూజిక్ సిస్టమ్ వాడరాదని తెలిపారు.రాత్రి 10 గంటల తరువాత పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తారు. అత్యవసరమైతేనే బయటకు రావాలని సీఐ ప్రసాదరావు సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో, ముఖ్యమైన జంక్షన్లు, ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మేగజైన్స్, హోర్డింగ్‌ల్లో అశ్లీలత కల పోస్టర్లు, ప్రకటనలు నిషేధం. వేడుకలలో అశ్లీల నృత్యాలు, చర్యలు, సినిమాలు, అశ్లీల సంజ్ఞలు ఆనుమతించబడవని స్పష్టం చేశారు.

ఔట్- డోర్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో డీజే సౌండ్ బాక్సులు, పటాకులు కాల్చడానికీ అనుమతి నిరాకరిస్తామని సీఐ ప్రసాదరావు చెప్పారు. మహిళలపై ఎలాంటి వేధింపులకు పాల్పడకుండా నిరోధించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటుందన్నారు. వైన్ షాపులు నిర్దేశిత సమయంలోగా మూసివేయాలని స్పష్టం చేశారు. మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.మోటార్ బైక్‌ల సైలెన్సర్ తీసివేసి అధిక శబ్దం వచ్చేలా రోడ్లపై ప్రయాణించరాదని సీఐ ప్రసాదరావు పేర్కొన్నారు. మద్యం సేవించి రోడ్లపై ప్రయాణించరాదని, వాహనాలపై అధిక వేగంతో, ప్రమాదకర డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. కట్టుదిట్టంగా డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలను నడిపే వారు, మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. బైక్ రేసర్లపై నిఘా ఉంటుందని చెప్పారు.ఆకతాయిలు, మితిమీరి ప్రవర్తించే యువతను, రోడ్లపై చిందులు తొక్కే మందుబాబులను, ఇష్టానుసారంగా వాహనాలను నడిపే వారిని చిత్రీకరించేందుకు వీడియో కెమేరాలు, డిజిటల్ కెమెరాల వినియోగిస్తామని ప్రసాదరావు అన్నారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా

అన్ని చర్యలు. పోలీసులకు సహ కరించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ముమ్మరంగా పెట్రోలింగ్ ఉంటుందన్నారు. పెట్రోలింగ్ కోసం ప్రత్యేక పోలీసు బృందాలను నియమిస్తామన్నారు. తల్లిదండ్రులు, వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని, నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని తెలి పారు. ఈ నిబంధనలు పాటిస్తూ అందరూ నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరు పుకో వాలని కోరారు. శ్రీశైలం ప్రజలకు సీఐ ప్రసాదరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీశైలంలో ఘనంగా బయలు వీరభద్రుడికి అమావాస్య పూజలు..

**శ్రీశైలం :** ప్రముఖ క్షేత్రమైన శ్రీశైలంలో అమావాస్య సందర్భంగా బయలు వీరభద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షేత్ర పాలకుడైన వీరభద్రుడికి ప్రతి మంగళ, అమావాస్య



రోజుల్లో దేవస్థానంలో విశేష అర్చనలు నిర్వహిస్తూ వస్తున్నది. సోమవారం అమావాస్య సందర్భంగా పరోక్షసేవ ద్వారా తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు కేరళ, పశ్చిమ బెంగాల్ తదితర ప్రదేశాలకు చెందిన 24 మంది భక్తులు విశేష పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమం నిర్విఘ్నంగా సాగాలని మొదట మహా గణపతిపూజ నిర్వహించారు. పంచామృతాలు, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధ జలాలతో వీరభద్రస్వామివారికి అభిషేకం చేశారు. స్వామివారి ఆరాధనతో గ్రహదోషాలు నివారణ అవుతాయని.. అరిష్టాలు తొలగిపోతాయని, సర్వకార్యానుకూలత కలిగి.. అభీష్టాలు సిద్ధిస్తాయని పండితులు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న భక్తులు 83339 01351 / 52 / 53 నంబర్లలో సంప్రదించాలని దేవస్థాన అధికారులు కోరారు. పూజ కార్యక్రమాలను శ్రీశైలం దేవస్థానానికి చెందిన యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.

# సిపిఐ బహిరంగ సభకు తరలి వెళ్ళిన నేరేడుచర్ల సిపిఐ శ్రేణులు



**నేరేడుచర్ల: డిసెంబర్ 30, :**
నల్లగొండలో జరుగుతున్న సిపిఐ శత వార్షికోత్సవ బహిరంగ సభకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల నుంచి సిపిఐ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ.వంద సంవత్సరాల నాడు పేద - మధ్యతరగతి వర్గాల ఆశాజ్యోతి ఎర్రజెండా సిపిఐ భారత దేశంలో ఏర్పడిందని, నాటి నుంచి నేటి వరకు అలుపెరుగని అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిందని, సంపూర్ణ స్వాతంత్ర పోరాటం కు పిలుపునిచ్చిన మొట్టమొదటి రాజకీయ పార్టీ సిపిఐ అని, ఆ తర్వాత ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటానికి నాయకత్వం వహించి, అత్యంత దుర్మార్గుడైన నిజాం నవాబును పారద్రోలి హైదరాబాదు రాష్ట్రాన్ని భారత యూనియన్ లో విలీనం చేసిన ఘన చరిత్ర సిపిఐది అని, నందికొండ ప్రాజెక్టు సాధన కొరకు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధన కొరకు,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు సిపిఐ పాత్ర అద్వితీయమైనదని, భవిష్యత్తులోను కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన యువతను, మహిళలను కార్మికులను సమీకరించి ప్రజా పోరాటాల నిర్వహించినట్లు ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, ముళ్ళ జానయ్య, ఏఐటీయూసీ మండలాధ్యక్షులు ఊదర వెంకన్న, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్మరాజు వెంకట్,ఎస్.కె మధార్, పేరొంచు మహేష్,పానుగంటి మహేష్, శీలం రాంబాబు, కొండ అంజయ్య, రావుల ఉపేందర్,నూతనగంటి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 5వ శక్తి పీఠాన్ని దర్శించుకున్న ఐజి డిఐజి



**జోగులాంబ గద్వాల అల్లంపూర్:డిసెంబర్ 30,**అల్లంపూర్ ఐదవ శక్తిపీఠమైన జోగులాంబ దేవుని బాల బ్రహ్మేశ్వర స్వామి ఐ జి సత్యనారాయణ .డి ఐ జి చౌహాన్. సోమవారం దర్శిం చుకు న్నారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి బాల బ్రహ్మేశ్వర స్వామికి అభిషేకం చేయించి జోగులాంబ దేవికి కుంకుమార్చన చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది. ఆలయ అధికారులు .అర్చకులు .పాల్గొన్నారు.

# సాలూరు మండల స్థాయి సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న తోణాం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు



**మన్యం పార్వతీపురం డిసెంబరు 30 :** సాలూరు మండల స్థాయి సైన్స్ ఫెయిర్ లో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల తోణాం విద్యార్థులు కె. నవీన. జె .కార్తీక్ 9 వతరగతి విద్యార్థులు పాల్గొన్నారు వారి యొక్క ప్రాజెక్టులు శ్రేణి సంధానం సమాంతర సంధానం ఇంకా ఈ కాలంలో పునరుద్ధరింపదగిన వనరులను ఎలా విని యోగించుకోవాలనే ఉద్దేశంలో వనరులను వినూత్నంగా వివరించారు వారికి ప్రధాని పాధ్యా యులు సింహాచలం అభినందించారు ఈ ప్రాజెక్టులకు విద్యార్థులను గైడ్ చేయడంలో అప్పి కొం డ గణపతరావు కె. నాగరాజు శ్రద్ధ చూపారని ఎం.లచ్చయ్య డిప్యూటీ వార్డెన్ కొనియాడారు.

# జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల వ్యసనం మరియు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

## విద్యార్థులు ఆన్లైన్ మోసాలు మరియు మాదకద్రవ్యాల నుండి దూరంగా ఉండాలి-ఎస్సై రాజేష్ రెడ్డి

**చెన్నారావుపేట:30 డిసెంబర్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల సమీపంలోని జయముఖి అటాన మస్ ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ సర్వీస్ స్కీం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల



వ్యసనం మరియు సైబర్ నేరాల ప్రమాదాలపై విద్యార్థులకు మరియు కాలేజీ సిబ్బందికి చెన్నారావుపేట ఎస్సై రాజేశ్ రెడ్డి సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ:విద్యార్థులు తమ భవిష్యత్‌ను నాశనం చేసే మాదకద్రవ్యాల జోలికి పోకుండా, సరైన మార్గంలో నడవాలని, మాదకద్రవ్యాల వినియోగానికి గల దుష్పరిణామాలు మరియు దీనికి సంబంధించిన చట్టాలను వివరించి, ఈ సమస్యను ఎదుర్కొనేందుకు కుటుంబాలు, విద్యాసంస్థలు మరియు సమాజం కలిసి పనిచేయాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పాస్‌వర్డ్ భద్రత, వ్యక్తిగత సమాచారం రక్షణ, మరియు అనైతిక ఆన్‌లైన్ ప్రవర్తనలకు దూరంగా ఉండాలని విద్యార్థుల్లో చైతన్యం కలిగించి, సమాజాన్ని సురక్షితంగా మరియు ఆరోగ్యకరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జానకి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, హమీద్ పాషా, డాక్టర్ జోస్ మెర్రి, డాక్టర్ గౌతమి, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ జవహర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సందీప్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ డిఎస్పి కార్యాలయమువార్షిక తనిఖి జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :డిసెంబర్ 30, :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో వార్షిక తనీఖీల్లో భాగంగా అసిఫాబాద్ డిఎస్పి కార్యాలయమును జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు తనీఖీలో భాగంగా డీఎస్పీ కార్యాలయమునకు వచ్చిన ఎస్పీ కి డీఎస్పీ కరుణాకర్ పూల మొక్కను అందజేసి స్వాగతం పలకారు. అనంతరం డీఎస్పీ కా ర్యా ల య ం వ ు ు న క ు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, డీఎస్పీ అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై, గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును ఎస్పీ డి.ఎస్.పి కరుణాకర్ని అడిగి తెలుసుకొవడంతో పాటు, పెండింగ్‌లో వున్న ఎస్సీ ఎస్టీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా అసిఫాబాద్ సబ్ డివిజినల్ పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ..శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, నేరాల కట్టడి కొసం అధికారులు సమిష్టిగా సమన్వయము తో మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలని, చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తూ సమాచార సేకరణ అవరమని, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఓపిక, సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని ఎస్పీ గారు అధికారులకు తెలిపారు.
నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు, ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించాలని ముందస్తు నేరా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ సూచించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగ ంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో అసిఫాబాద్ సబ్ డివిజన్ డిఎస్పి కరుణాకర్, అసిఫాబాద్ ఇన్స్పెక్టర్ రవీందర్, రెబ్బెన సీఐ బుద్దె స్వామి , వాంకిడి సీఐ సత్యనారాయణ, జైనురు సిఐ రమేష్ తదితరులు పాల్గోన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత, సైబర్ క్రైమ్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**డివిజన్ కార్పొరేటర్ జన్ను శిభారాణి-అనిల్**






**వరంగల్ జిల్లా:30 డిసెంబర్ :** వరంగల్ జిల్లా,పైడిపల్లి ప్రాంతలో శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శిభారాని మాట్లాడుతు ఆర్.బి.ఐ. సహకారంతో మా 3వ డివిజన్ ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత మరియు సైబర్ నేరల పైన శ్రీధరణి స్వచంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప అవకాశం అని, ఇప్పుడున్న సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎక్కువ శాతం యువత ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలకు గురవుతున్నారని కాబట్టి ప్రతి ఒక్కరు సైబర్ నేరగాళ్ల వలలో పడి నష్టపోవద్దని తెలిపారు.ఎల్.ఎల్.సి. కోఆర్డినేటర్ భాస్కరచారి మాట్లాడుతు:అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, టాక్స్ లిబిలిటీ అఫ్ ఎఫ్డి /ఆర్డి అకౌంట్స్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.యూనియన్ బ్యాంక్ ఆరెపల్లి బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ నారాయణ మాట్లాడుతు: సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని, బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి, రాజేష్, అనూష, సునంద, రాజేశ్వరి, ఫరిద, వనజాక్షి, ఎస్.బి.ఐ.లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వజర్ గణేష్, సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ మరియు సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, సాంబరాజు, రాజేందర్, ప్రజలు పాల్గొన్నారు.

# గాలి రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా తేలుకుంట్ల చాణక్య జన్మదిన వేడుకలు



**గుర్రంపోడు:డిసెంబర్: 30 :**గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, గుర్రం పోడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తేలు కుంట్ల చాణక్య జన్మదిన వేడుకలను సోమవారం గుర్రంపోడు మండల కేంద్రంలో మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రవికుమార్ గౌడ్ చాణక్యను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తేలుకుంట్ల చాణక్య ఇలాంటి జన్మదిన వేడుకలు భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని రియల్ ఎస్టేట్ రంగంలో ముందంజలో ఉండి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో చాణక్య వెలుగొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రావుల సైదులు( ఆర్.ఎస్) గౌడ్, షేక్ సయ్యద్ మియా,జాల యాదయ్య,రావుల శ్రీనివాస్(టీ.ఎస్) గౌడ్,ఇటికాల శ్రీనివాస్,పులకరం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 31 వేడుకలు అ వాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని ఎస్సై రమేష్




**ఓదెల : డిసెంబర్ 30 :** ఓదెల మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ డిసెంబర్ 31 న నిర్వహించుకునే వేడుకలు మండల ప్రజలు యువత శాంతి యుత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం జరుపుకోవాలని ఎస్సై రమేష్ తెలిపారు.డిసెంబర్ 31 వేడుకలు నిర్వహించుకునే ప్రజలు ప్రమాదాలకు దూరంగా ఉంటూ పోలీసు వారి సూచనలు పాటించాలి, వేడుకలు నిర్వహించుకునే వారు ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ప్రమాదాలకు దూరంగా ఉంటూ నిర్వహించుకోవాలని అన్నారు,31వ తేది రాత్రి 7 గం. నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తాము.మద్యం సేవించి వాహనాలు నడిపితే అలాంటి వారిని అదుపులొకి తీసుకుని కేసులు నమోదు చేసి కోర్టు లో హాజరు పరుస్తాము, అదేవిదంగా వాహనము సీజ్ చేయడం లైసెన్స్ రద్దు చేయడం మరియు బైయిండోవర్ లాంటి చట్ట పరమైన చర్యలు తీసుకోబడును. గంజాయి, డ్రగ్స్ ఇతర మాదకద్రవ్యాలు సేవించే వారి పై ఎప్పటికప్పుడు డ్రగ్స్ టెస్టింగ్ కిట్ల ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. ?ట్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండ వాహనం నడిపితే కూడా చట్ట పరమైన చర్యలు తప్పవు. మఫ్టీ టీమ్స్ తో అక్రమ సిట్టింగులు, ఆరుబయట మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలను వేదింపులకు గురి చేస్తూ,ఇబ్బందులను పెట్టే వారిపై ఎప్పడికప్పుడు పర్యవేక్షణ చేయడం జరుగుతుంది.
ఆర్కెస్ట్రా, డి.జే లు, మైకులు ఉపయోగించడం, బాణసంచా నిషేధం. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు,ముఖ్యంగా యువత పై కేసు నమోదు ఐతే భవిషత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు,ఇతర దేశాలకు వెళ్ళుటకు వీసాలు లాంటివి ఇవ్వబడవు, కావున యువత గమనించగలరు,మద్యానికి దూరంగా ఉండాలి తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి,వేడుకల్లో అపశృతులు జరగకుండా వాహన తనిఖీలు, పెట్రోలింగ్, మఫ్టీ టీమ్స్, లాంటి ముందస్తు చర్యలు తీసుకుంటున్నాము. పై సూచనలు పాటిస్తూ ప్రజలు మరియు యువత యొక్క అమూల్యమైన జీవితం ప్రమాదాల బారిన పడకుండా చూడడం పోలీస్ వారి బాధ్యత,ప్రజలు పోలీసు వారి సూచనలు పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్.

# వరంగల్ బస్టాండ్ నిర్మాణం పనులు చేపట్టాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ ధర్నా



**వర్ధన్నపేట ప్రతినిధి: డిసెంబర్ 30, :**వరంగల్ ప్రజల ఆత్మగౌరవ పోరాటం పేరుతో వరంగల్ బస్టాండ్ అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఎన్నికల మ్యానిఫెస్టో లో వరంగల్ బస్టాండును ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఎటువంటి నిర్మాణ కార్యక్రమాలు చేపట్టకుండా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా మంత్రి కొండ సురేఖ అలసత్వం వహిస్తున్నారని జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని మంత్రిని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జడ సతీష్,జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బండి సాంబయ్య యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్,వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు పెద్దూరి రాజ్ కుమార్,సీనియర్ నాయకులు బోయినపల్లి దేవేందర్ రావు, జిల్లా నాయకులు మైస రాము, మల్లెపాక అనిల్, బర్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకుందాం

## వేడుకల పేరుతో ప్రజల జీవనానికి భంగం కలిగిస్తే ఉపేక్షించం... జిల్లా ఎస్పీ డి. శ్రీనివాసరావు



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 30,**
సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరపున భద్రత ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలి పారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన వేడుక ఏర్పాట్ల సందంర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం మొత్తం ముఖ్యంగా స్పెషల్ బ్రాంచ్, సెల్ టీం, షీ టీం, టాస్క్ ఫోర్స్ బృందాలతో పటిష్ట బందోబస్తుల మధ్య ముమ్మరంగ పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. పోలీస్ ఆధ్వర్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తారు. నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా ఏర్పాటు చేసుకున్న కార్యక్రమాలు రాత్రి 12 గంటల 30 నిమిషాల వరకు పూర్తి కావాలి. టపాసులు, మైక్ సౌండ్ ఎక్కువ కాకూడదు. డీజేలు నిషేధం. మద్యం మత్తులో వాహనం నడపరాదు. రియాజ్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ డ్రైవింగ్ చేయరాదు. న్యూ ఇయర్ వేడుకల్లో నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు వినియోగించిన వారిపై కఠిన చర్యలు. మైనర్లు వాహనాలు నడపరాదు. నిఘా మొత్తం ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. పై ఆంక్షలు ఎవరు అతిక్రమించిన, ముల్లంగించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నెంబర్ కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందిస్తూ వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని తెలియజేశారు. 2025లో ప్రజలకు సుఖ,శాంతులు కలగాలని, ప్రజలు సంతోషకరమైన జీవితం గడపాలని, స్వేచ్ఛగా జీవించాలని, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## శ్రీ వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్స్ఆర్గనైజేషన్ అధ్యక్ష ఎన్నికల్లో సత్తా చాటిన విశ్వనాథుల శ్రీనివాస్



**కోరుట్ల , డిసెంబర్30:** కోరుట్ల పట్టణం సాయిరాంపురం కాలనీలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్ అండ్ ఆర్గనైజేషన్ ఎన్నికల్లో విశ్వనాథుల శ్రీనివాస్ ఘన విజయం సాధించారు. మొత్తం ఓట్లు 181 పోలవగా, విశ్వనాధుల శ్రీనివాస్ కు 93 రాగ, ఉప్పులూటి రాఘవులుకు 87 వచ్చాయి, ఆరు ఓట్ల తేడాతో శ్రీనివాస్ విజయం సాధించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ,తనను నమ్మి గెలిపించినప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ,సంఘ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలోవిశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, మండలోజి ఎ వన్ కుమార్,ఉపాధ్యక్షులు కత్తిరాజ్ శంకర్, ఇంద్రాల మల్లేశం, గోగులకొండ జగదీష్, వన తడు పుల రమణ, ఎదురు గట్ల కృష్ణ చారి , కత్తి రాజ్ శ్రీనివాస్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐలాపురవాసి ప్రతిభకు పట్టం మెటుపల్లి వారిచే ఘన సన్మానం



**కోరుట్ల , డిసెంబర్ 30:**కోరుట్ల మండలం లోని అయిలా పుర్గ్రామానికి చెందిన బెజ్జారపు కళ్యాణ చార్యులు సాహిత్య రంగంలో కృషి చేస్తూ నూతన ఉరవడితో పలు నవీన ప్రక్రియలో వీరు సాహిత్య కృషిని చేస్తూ పలు పురస్కా రాలు పొందుతూ కొన్ని వసంతాలుగా తన ప్రజ్ఞను చాటుతున్న ఈ కవి..ఒక కవికి కాలమానముతో కొలమానము లేదన్నట్టు తన సాహిత్యముతో చాటి చెబుతూ ఎన్నో సమాజ ఉపయోగకరచనలు చేస్తూ కూడా సంగీత సాధనలో కూడా తన వైవిద్య కళను చూపుతూ తన వృత్తి వడ్రంగంలో కూడా వివిధ కళాకృతులను తయారుచేసి పలువురి ప్రశంసలు మన్ననలను పొందుతూ తన కళలను ఫేస్బుక్ వాట్సాప్ ద్వారా నలుగురికి పంచుతూ హృదయానంద పరుస్తున్న ఈ కవి బెజ్జారపు కళ్యాణాచార్యులు మున్నీమధ్యనే జ్యోతిష్య శాస్త్రంలో మాస్టర్ ఆఫ్ ఆస్ట్రాలజీ పట్టభద్రులైనారు వీరి కళలను వీరి సాహిత్యాన్ని గుర్తిస్తూ మాస్టర్ ఆఫ్ ఆస్ట్రాలజీ పట్టభద్రుడైన సందర్భముగా విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం మెట్టుపల్లి సంఘ సర్వసభ్యులు కార్యవర్గ సభ్యులు ఇతని కృషిని అభినందిస్తూ ఘనంగా సత్కరించుకోవడం జరిగింది

పలువురు మాట్లాడుతూ మన విశ్వకర్మ బిడ్డలు ఇలా ఇంకా ఎన్నో రంగాలలో పట్టు సాధిస్తూ తమ నైపుణ్యాలను కళలను ప్రదర్శిస్తూ విద్యా ఉద్యోగ రంగాలలో కూడా మంచి పట్టును సాధిస్తూ తమ అభ్యున్నతిని పట్టుదలతో కాంక్షించి సాధించాలని కోరారు బెజ్జారపు కళ్యాణాచార్యులను మెట్టుపల్లి విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ సభ్యులు హార్దిక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు కల్యాణాచార్యులు మాట్లాడుతూ మేము ఇంతటి సత్కారానికి నోచుకొనుటలో మాకు వెన్నంటే తోడుండి ఈ విద్యను అందించినటువంటి రథం మదనాచార్యులు గారు మునగాల యాదగిరి ఆచార్యులు వీరికీ ఎంతో రుణపడి ఉంటానని ఈ సన్మానాలు సత్కారాలు మేము ఇంకా ఎంతో బాధ్యతను నిర్వర్తించుటలో ముందు వరసలో ఉంచుతాయని తెలుపుతూ మెట్టుపల్లి విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ కుల బాంధవులకు గురువర్యులకు తన హృదయపూర్వక వందనములు తెలిపారు.


## వాస్తవ కులం వడ్డీలు టీచర్ ఉద్యోగము మాత్రంమాల ధృవీకరణ పత్రంతో



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 30 :**కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నాడు గ్రీవెన్స్ డే లో జి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ విద్యార్థి. జేఏసీ రాష్ట్ర నాయకులు ఇర్ప ప్రకాష్ కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

అనంతరం మీడియాకు విడుదల చేస్తూ దుమ్మగూడెం మండలం ములకనాపల్లి ఎంపీపీ ఎస్ స్కూల్లో .గా అక్టోబర్ 16 జాయిన్ అయిన ముత్యాల సత్యదాస్ తండ్రి రమణ య్య ఈయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఖమ్మం జిల్లా విఆర్ పురం మండలంలో వడ్డీలు బీసీల కుల ధ్రువీ కరణ పత్రంతో ఎస్జీటీగా స్కూల్ టీచర్ గా విధులు నిర్వహించినారు కానీ తండ్రి వంశ వృక్షం ద్వారా కుల ధ్రువీకరణం పొందకుండా భద్రాచలం రెవిన్యూ ఆఫీసులో దొడ్డి దారిన ఎస్సీ మాల కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ 2024 డీఎస్సీలో ఎస్జీటీగా సెలెక్ట్ అయి ఉద్యోగం పొందియున్నారు కావున వాస్తవ నిజ నిజాలు తెలియాలంటే తక్షణమే ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి దొడ్డి దారిన ఎస్సీ మాల సర్టిఫికెట్ పొందిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఉద్యోగం నుండి డిస్మిస్ చెయ్యాలి . ప్రభుత్వాన్ని మోసం చేసిన అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు

## పెళ్లికి నిరాకరించిన ప్రియురాలి కుటుంబం.. జిలెటిన్ స్టిక్‌తో పేల్చుకున్న యువకుడు




**బెంగళూరు:** ప్రేమించిన యువతితో పెళ్లికి ఆమె కుటుంబం నిరాకరించింది. ఈ నేపథ్యంలో ప్రేమికుడు ఆమె ఇంటి ముందు జిలెటిన్ స్టిక్‌తో పేల్చుకున్నాడు. పేలుడు తీవ్రత వల్ల ఆ యువకుడు మరణించాడు. అతడి తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటకలోని మాండ్యా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కాలేనహళ్లి గ్రామానికి చెందిన 21 ఏళ్ల రామచంద్ర అదే ప్రాంతానికి చెందిన మైనర్ బాలిక ప్రేమించుకున్నారు. గత ఏడాది ఆ అమ్మాయి, అతడు కలిసి ఇంటి నుంచి పారిపోయారు. ఈ నేపథ్యంలో యువతి కుటుంబం ఫిర్యాదుతో పోక్సో చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద రామచంద్రపై పోలీసులు కేసు నమోదు చేశారు. అరెస్టైన అతడు మూడు నెలలు జైలులో ఉన్నాడు. అమ్మాయి కుటుంబంతో రాజీ నేపథ్యంలో అతడిపై నమోదైన కేసును కొట్టివేశారు.కాగా, సెటిల్‌మెంట్ తర్వాత కూడా ఆ అమ్మాయితో సంబంధాన్ని రామచంద్ర కొనసాగించాడు. వారిద్దరూ పెళ్లి చేసుకోవాలని భావించారు. అయితే యువతి కుటుంబం దీనికి నిరాకరించింది. చట్టబద్ధమైన వయస్సు వచ్చిన తర్వాత మరో వ్యక్తితో ఆమెకు పెళ్లి చేయాలన్న యోచనలో వారు ఉన్నారు.మరోవైపు ప్రేమించిన యువతితో పెళ్లికి ఆమె కుటుంబం తిరస్కరించడంపై రామచంద్ర కలత చెందాడు. డిసెంబర్ 29న ప్రియురాలి ఇంటి బయట జిలాటిన్ స్టిక్‌తో తనను తాను పేల్చుకున్నాడు.

## ఘనంగా రాధాకృష్ణ కోలాట బృందం పదో యానివర్స్ డే పద్మ అనిత స్వరూప ఆధ్వర్యంలో నిర్వహించారు

**ముఖ్య అతిథులుగా వాసు లక్ష్మి దంపతులు పాల్గొన్నారు**







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 30 :**లక్ష్మీదేవి పల్లి మండలం లోని ప్రశాంతి నగర్ లో ఆదివారం రాధాకృష్ణ కోలాట బృందం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పదో యానివర్సరీని ఘనంగా నిర్వహించారు. బృందం సభ్యులు పద్మ అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గురు వాసు లక్ష్మీలు మాట్లాడుతూ కోలాట బృందం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయి నా సందర్భంగా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని. అనేక దేవాలయాల్లో. బ్రహ్మోత్సవాల్లో దేవాలయంలో జరిగే.ఉత్సవాలలో రాధాకృష్ణ కోలాట బృందం పాల్గొని అనేక నృత్య కార్యక్రమాలు ఏర్పాటు చేయడం కోలాట బృందాలను మెచ్చుకోవడము అనేక సత్కారాలు సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కోలాట బృందం సభ్యులు గురువు వాసు లక్ష్మీలను సత్కరించారు

## దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి

### అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని అవహేళన చేయడమే

**వామపక్షాల జిల్లా నేతలు.బస్టాండు సెంటర్లో నిరసన**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 30 :**కొత్తగూడెం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబెద్కరును అవహేళన చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని, తక్షణమే పదవికి రాజీనామా చేయాలని వామపక్షాల జిల్లా నేతలు డిమాండ్ చేశారు. వామపక్షాల జాతీయ కమిటి పిలుపుమేరకు దేశ వ్యాపితంగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని బస్టాండు సెంటరులో సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూ డిమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్, సిపిఐ (ఎంఎల్) న్యూ డిమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్బంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, సిపిఐ (ఎంఎల్) న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు సహాయకార్యదర్శి గౌని నాగేశ్వరరావు, చంద్రన్నవర్గం నాయకులు కందగట్ల సురేందర్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ముద్దా బిక్షం, మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రాజ్యాంగంపట్ల గౌరవం లేదని, రాజ్యాంగాన్ని మార్చాలనే బిజెపి ఆంతర్యం అమితాషా వ్యాఖ్యలతో బహిర్గతమైందన్నారు. అంబేద్కర్, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. అమితాషా వ్యాఖ్యలపై స్పందించాల్సిన ప్రధాని తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, ఎమ్మెల్ పార్టీల నాయకులు కంచర్ల జమలయ్య, ఏజే రమేష్, భూక్యా శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, ఎస్ కె ఫహీమ్, యూసుఫ్, రేపాకులా శ్రీనివాస్, ధర్మరాజు, మంద నర్సింహారావు, భూక్యా రమేష్, హరికృష్ణ, ఖయూమ్, ఉమర్, మోకాళ్ళ రమేష్, వీరభద్రం, వీరన్న, కుంజా కృష్ణ, రెడ్డి, లక్ష్మి, ఉప్పరబోయిన రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, కృష్ణ, ఉమ, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పోరాటంలో మడమతిప్పని ఎస్ఎఫ్ఐ జెండావిష్కరించిన ఎస్ఎఫ్ఐ కళాశాల అధ్యక్షురాలు కేసరి స్వాతి

**ఘనంగా జరిగిన ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 30 :**ములకలపల్లి విద్యారంగ సమస్యల పరిష్కార పోరాటంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఏనాడు మడమతిప్పని పోరాటాలు చేసిందని ఎస్ ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ములకలపల్లి మండల నాయకులు సూర్య అధ్యక్షతన కొత్త గూడెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల అధ్యక్షురాలు కేసరి స్వాతి ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించగా , కళాశాల నాయకులు సూర్య భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి ప్రారంభించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ మాట్లాడుతూ... 1970 డిసెంబర్ 28 నుండి 30వ తేదీల్లో కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రం ప్రాంతంలో 'అధ్యయనం- పోరాటం' అనే నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో 11 మంది సభ్యులతో ఏర్పడి 55 సంవత్సరాలు గడుస్తుంది. అప్పటి నుండి విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ పోరాటంలో చాలా మంది విద్యార్థి నాయకులని కోల్పోయినప్పటికీ, నిర్బంధాలు ఎదుర్కొంటూ, ప్రభుత్వాలు దాడులు చేస్తున్నప్పటికీ, నాయకుల మీద కేసులు పెడుతున్నప్పటికి , మతోన్మాద దాడులను తిప్పి కొడుతూ , శాస్త్రీయ విద్యావిధానం కోసం అనునిత్యం పోరాడుతూ ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో భవిష్యత్తులో విద్యారంగం కోసం పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. మా దేహాలు ముక్కలైన కానీ, ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం, అనే నినాదంతో , ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్ర్యమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సోహెల్, శృతి, కె.అమృత, కె.దివ్య, .అంజలి, వి.శైలజ, పి.కేజియాప్రెమ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకై కొట్లాడిది టియూడబ్ల్యూజే మాత్రమే

**జర్నలిస్టులకు ప్రత్యేక నిధిని సాధించింది కూడా మన సంఘమే**
**ఆంధ్రా పెత్తందారీ యూనియన్లతో ఒరిగేదేమీ లేదు**
**జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను వదిలిపెట్టేది లేదు**
**సభ్యత్వ నమోదు చేసుకోండి మేమంతా మీతోనే ఉంటాం**
**టియూడబ్ల్యూజే(టిజేఎఫ్) హెచ్ 143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టియూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు ప్రారంభం**
**జిల్లా నలుమూలల నుంచి హాజరైన జర్నలిస్టులు**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 30 :** కొత్తగూడెం తెలంగాణకై కొట్లాడిరది టియూడబ్ల్యూజే మాత్రమేనని, జర్నలిస్టులకు ప్రత్యేక నిధిని సాధించింది కూడా మన సంఘమేనని, రికార్డు స్థాయిలో 20,300పై చిలుకు అక్రిడేషన్లు అందజేసిన ఘనత కూడా మనకు దక్కుతుందని, కరోనా సమయంలో రూ.7కోట్ల ఆర్థిక సాయం అందజేయడమే కాకుండా రాష్ట్రంలో దాదాపు 450 జర్నలిస్టుల కుటుంబాల్లో పింఛన్ అందజేసి వెలుగులు నింపామని టియూడబ్ల్యూజే(టిజేఎఫ్) హెచ్%-%143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ అన్నారు. స్వరాష్ట్రానికై ఆంధ్రా యజమానుల చేతుల్లో నుంచి పెద్ద పదవులను సైతం కాదని బయటి వచ్చి పోరాటం చేశామని, ఆంధ్రా పెత్తందారీ యూనియన్లతో ఒరిగేదేమీ లేదని, జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను వదిలిపెట్టేది లేదని, సభ్యత్వ నమోదు చేసుకోండి... మేమంతా మీతోనే ఉంటామని అల్లం నాయరణ భరోసా నిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టియూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమం టియూడబ్ల్యూజే(టిజేఎఫ్) హెచ్%-%143 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి మహమ్మద్ షఫీ సమక్షంలో సోమవారం కొత్తగూడెంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అల్లం నారాయణ మాట్లాడుతూ.15 ఏండ్ల పాటు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో టియూడబ్ల్యూజే పాత్ర ఎంతో కీలకంగా ఉందన్నారు. తెలంగాణ బిల్లు అసెంబ్లీలో పాస్ చేయాలనుకున్నప్పుడు టియూడబ్ల్యూజే ప్రధాన భూమిక పోషించిందన్నారు. ఆంధ్ర పెత్తందారీ యూనియన్లతో ఒరిగేదేమీ లేదని, తెలంగాణ కోసం కొట్లాడిరది.పోరాడిరది మన సంఘమేనన్నారు. జర్నలిస్టులకు రూ.42కోట్ల సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడంతో పాటుగా కరోనా లాంటి విపత్కర సమయాల్లో రూ.10వేలు, రూ.20వేలు చొప్పున రూ.7కోట్ల ఆర్థిక సాయం కేవలం ఆధార్ కార్డు ద్వారా అందజేశామని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రంలో దాదాపు 450 కుటుంబాలకు పింఛన్ అందజేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపామన్నారు. రాష్ట్రంలో 20,300కు పైగా అక్రిడిటేషన్ కార్డులతో పాటు డెస్క్ జర్నలిస్టులకు సైతం అందజేసిన ఘనత కూడా మన సంఘానికే దక్కుతుందన్నారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అక్రిడిటేషన్ కార్డుల సంఖ్య తగ్గించడంతో పాటుగా, డెస్క్ జర్నలిస్టులను సైతం తొలగించేందుకు కుట్ర జరుగుతోందన్నారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు సంబంధించి ప్రత్యేక జీవో సైతం వచ్చిందని, కానీ సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ఆగిపోయాయని, ఇండ్ల స్థలాల సమస్యను వదిలిపెట్టేది లేదని, యూనియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టియూడబ్ల్యూజే సభ్యత్వ నమోదులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని, మన యూనియన్‌లో సభ్యత్వం తీసుకోవాలని, తామంతా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ హజరే, రాష్ట్ర కోశాధికారి యోగానంద్, టెంజూ రాష్ట్ర అధ్యక్షులు విష్ణు, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కాగితపు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ఐజేయూ సభ్యులు చంద్ర నరసింహారావు, గుర్రం రాజేష్, టెంజూ జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, జిల్లా కార్యదర్శి శ్రీహరి, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ రిపోర్టర్ల పై చర్యలు తీసుకోవాలి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ కి కొత్తగూడెం జర్నలిస్టుల వినతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 30 :**

జిల్లాలో రిపోర్టర్లమంటూ చలామణి అవుతున్న నకిలీలపై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ కొత్తగూడెం జర్నలిస్టులు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు.ఇటీవల కాలంలో జిల్లా కేంద్రమైన కొత్తగూడెంతో పాటు ఇతర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు యూట్యూబ్, పిడిఎఫ్,నాన్ రికగ్నైజ్డ్ పత్రికలు వంటి సామాజిక మాధ్యమాలను అడ్డుపెట్టుకొని రిపోర్టర్లంటూ ముసుగు ధరించి తిరుగుతూ వ్యాపారస్తులు,కాంట్రాక్టర్లు,సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారి పట్ల దృష్టి సారించి కఠినమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు జిల్లా ఎస్పీని కోరారు.అదేవిధంగా జిల్లా ప్రెస్ క్లబ్ పేరుతో ఈ నకిలీ విలేకరులు వసూళ్ల పర్వానికి తెరలేపినట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ ఇకపై నకిలీ రిపోర్టర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు.నిజమైన జర్నలిస్టులు ఆధారపురితంగా అవినీతి,అక్రమాలపై వార్తా కథనాలు ప్రచురించి సమాజానికి మేలు చేసేవారని,కానీ కొందరు నకిలీ జర్నలిస్టుల వల్ల అసలైన జర్నలిస్టులకు చెడ్డ పేరు వస్తుందని అన్నారు. ఇకపై ఎవరైనా అనుమతి లేని యూట్యూబ్, పిడిఎఫ్, నాన్ రికగ్నైజ్డ్ పత్రికల పేర్లతో సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరికలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఇమంది ఉదయ్ కుమార్,పండుగ రేశ్వంత్,చావా పాపారావు,దాట్ల రవీందర్ నరసిం హారావు,ఉదయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# భారత జట్టు దారుణ ఓటమి.. నెటిజన్ల రచ్చ

ఆస్ట్రేలియా 12 సంవత్సరాల తర్వాత టీమిండియాపై బాక్సింగ్ డే టెస్ట్‌ను గెలుచుకుంది. మెల్‌బోర్న్‌లో జరిగిన నాలుగో టెస్టులో 184 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్‌లో 2-1 ఆధిక్యంలో నిలిచింది. సిరీస్‌లోని ఐదో, చివరి టెస్ట్ జనవరి 3, 2025 నుంచి సిడ్నీలో జరుగుతుంది. మెల్‌బోర్న్ వేదికగా జరిగిన బాక్సింగ్ డే టెస్ట్ మ్యాచ్‌లో భారత్‌కు 340 పరుగుల విజయ లక్ష్యం ఉంది. దీంతో భారత జట్టు 155 పరుగులకే కుప్పకూలింది. భారత 9వ వికెట్‌గా జస్ప్రీత్ బుమ్రా ఔట్ అయ్యాడు. బోలాండ్ అతడిని పెవిలియన్ పంపాడు. సున్నా పరుగులకే బుమ్రా ఔటయ్యాడు. స్మిత్ చేతికి చిక్కాడు.భారత జట్టు రెండో ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ మాత్రమే అత్యధికంగా 84 పరుగులు చేశాడు. భారత్ తరఫున యశస్వి జైస్వాల్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో 86 పరుగుల స్కోరు వద్ద రనౌట్ అయ్యాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఒంటరిగా 208 బంతులు ఆడాడు. అందులో 84 పరుగులు చేశాడు. ఆ క్రమంలో ఆయన ఔట్ కూడా వివాదాస్పదంగా మారింది. ఎందుకంటే ఒకవైపు స్నికోమీటర్‌లో స్పైక్ కనిపించలేదు. మరోవైపు జైస్వాల్ బ్యాట్, గ్లోవ్ దగ్గర బంతి వెళ్ళినప్పుడు, అది కొద్దిగా దిశను




మార్చుకుంది. అయినా కూడా జైస్వాల్‌ను థర్డ్ అంపైర్ అవుట్ చేశాడు. జైస్వాల్ ఔటైన 15 పరుగుల సమయంలోనే ఇతర భారత ఆటగాళ్లు కూడా ఔటయ్యారు.సీనియర్ల విఫలంఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 474 పరుగులు చేయగా, భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 369 పరుగులు చేసింది. నితీష్ రెడ్డి సెంచరీ చేశాడు. ఆ క్రమంలో ఫాలో-ఆన్‌ను కాపాడుకోవడంలో భారత్ విజయం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌కి వచ్చే సరికి కంగారూ జట్టు 234 పరుగులకు ఆలౌటైంది. దీంతో భారత్ నాలుగో ఇన్నింగ్స్‌లో 340 పరుగుల భారీ లక్ష్యాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లలో రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ వంటి ముఖ్యమైన ఆటగాళ్లు దారుణంగా విఫలమయ్యారు. దీంతో భారత్ రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 155 పరుగులు మాత్రమే సాధించగలిగింది.నెటిజన్ల కామెంట్లుఈ క్రమంలో ఆస్ట్రేలియా 46 మ్యాచులను గెలిచి, 30 మ్యాచులను డ్రా చేయగా, భారత్ 33 విజయాలకు పరిమితమైంది. ఈ పర్యటనలో ఆస్ట్రేలియా అభిమానులు ఆనందంగా ఈ విజయాన్ని జరుపుకుంటున్నారు. కానీ టీమిండియా అభిమానులు మాత్రం నిరాశకు గురవుతున్నారు. అంతటితో ఆగకుండా ఈ మ్యాచ్ చూసిన నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. భారత టెస్ట్ జట్టుకు ఇది మోయలేని భారమని అంటున్నారు. మరికొంత మంది మాత్రం సీనియర్ ఆటగాళ్లు ఒక్కరూ కూడా స్టాండ్ కాలేదని అంటున్నారు. అంతేకాదు జైస్వాల్, రిషబ్ పంత్ మినహా ఏ ఒక్కరూ కూడా 10కిపైగా స్కోర్ చేయలేదని చెబుతున్నారు. జట్టులో ఇలా ఆడకుండా ఉన్న సీనియర్లకు విరామం ఇవ్వాలని మరింకొంత మంది సూచిస్తున్నారు.

# మళ్లీ నిరాశపరిచిన సీనియర్లు.. ఇబ్బందుల్లో టీమిండియా




టీమిండియా ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బాక్సింగ్ డే 4వ టెస్టులో ఐదో రోజు లంచ్ సమయానికి భారత్ ఇబ్బందుల్లో పడింది. ఎందుకంటే రెండో ఇన్నింగ్స్‌లో 33 స్కోరుకే 3 వికెట్లను కోల్పోయింది. దీంతో టీమిండియాకు కష్టాలు మరింత పెరిగాయి. ప్రధానంగా సీనియర్ ఆటగాళ్లైన కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ విఫలమయ్యారు.ఐదో రోజుకు చేరుకున్న సందర్భంగా మళ్లీ భారత్ టాప్ ఆర్డర్ విఫలమైంది. మూడు వికెట్లు త్వరితగతిన కోల్పోయాయి. కమిన్స్ వేసిన ఒకే ఓవర్‌లో రోహిత్, రాహుల్ ఇద్దరూ ఔటయ్యారు. 9 పరుగులు మాత్రమే చేసిన రోహిత్, కమిన్స్ వేసిన బంతికి స్లిప్‌లో క్యాచ్ ఇచ్చాడు. అలాగే రాహుల్ ఖాతా తెరవకుండానే విదేశీ బౌలర్ స్టార్క్‌కు క్యాచ్ ఇచ్చి తిరిగి వెళ్లిపోయాడు. కోహ్లీ కూడా చాలా త్వరగా అవుటవ్వడం టీమిండియాకు నష్టాన్ని కలిగించింది.

ఈ మ్యాచ్ గెలవాలంటే ఎన్ని రన్స్ చేయాలి..మెల్‌బోర్న్‌లో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌ను ఎంచుకుంది. మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 474 పరుగులు చేయగా, భారత్ 369 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ 234 పరుగులకు ముగిసింది. ఆ క్రమంలో భారత జట్టుకు 340 పరుగుల లక్ష్యాన్ని అందించారు. ఈ క్రమంలో భారత్ 340 పరుగుల లక్ష్యాన్ని అందుకోగా, ఇప్పుడు దీనిని అధిగమించడం చాలా కష్టంగా మారుతోంది.ఈ క్రమంలో కోల్పోయిన కీలక వికెట్ల పరంగా చూస్తే టీమిండియా పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతం భారత్ ఇంకా 248 పరుగులు చేయాల్సి ఉంది. ఈ సమయంలో యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్ ప్రస్తుతం క్రీజులో ఉన్నారు. అయితే ఈ ఆటగాళ్లలో ఎవరైనా స్టాండ్ అయ్యి మంచి స్కోర్ చేస్తే భారత్ గెలిచే ఛాన్స్ ఉంది.

ఈ మ్యాచ్ గెలిస్తే రికార్డ్ఈ సిరీస్‌లో భారత్ 2-1 ఆధిక్యం సాధించాలంటే.. ఈరోజు మిగిలిన 92 ఓవర్లలో 340 పరుగులు చేయాలి. ఇప్పటివరకు మెల్‌బోర్న్‌లో 300 పరుగులకు పైగా లక్ష్యాన్ని ఒక్కసారి మాత్రమే విజయవంతంగా ఛేదించారు. ఇప్పుడు భారత్ కూడా మెల్‌బోర్న్‌లో చరిత్ర సృష్టించి, ఈ మైదానంలో అతిపెద్ద లక్ష్యాన్ని ఛేదించాలి. ఎందుకంటే దీనికి ముందు మెల్‌బోర్న్‌లో జరిగిన టెస్టులో 1928లో ఆస్ట్రేలియాపై ఇంగ్లండ్ చేసిన 332 పరుగుల విజయవంతమైన ఛేజింగ్. ఈ మ్యాచ్‌లో మాత్రమే 300 పరుగులకు పైగా లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించారు. ఈ మ్యాచ్‌లో మూడు ఫలితాలు ఇప్పటికీ సాధ్యమే. ఇక 340 టార్గెట్ ఛేధిస్తే భారత్ రికార్డ్ సృష్టించనుంది.

# నిద్రలేని రాత్రులు.. కఠిన సవాళ్లు

15 ఏళ్లకే గ్రాండ్‌మాస్టర్.. మూడు దశాబ్దాలకు పైగా కెరీర్‌లో ఎన్నో విజయాలు.. మరెన్నో మైలురాళ్లను అధిగమించిన ఘన చరిత్ర.. అర్జున, పద్మశ్రీ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు.. దేశ చదరంగ రారాణిగా నీరాజనాలు.. చెస్ ప్రపంచంలో తిరుగులేని దిగ్గజ గ్రాండ్‌మాస్టర్‌గా పేరు. అంతటి ప్రఖ్యాత క్రీడాకారిణికి ఈ ఏడాది కఠిన సవాళ్లను విసిరింది. రెండు టోర్నీల్లో వరుస ఓటములతో నిద్రలేని రాత్రులు గడిపింది. ఇక కెరీర్‌కు గుడ్‌బై చెబుదామనుకున్న మానసిక స్థితి నుంచి ఒక్కో విజయంతో మునపటి ఆటతీరును మరిపిస్తూ ప్రపంచ ర్యాపిడ్ కిరీటాన్ని సగర్వంగా రెండోసారి అందుకొని చరిత్ర సృష్టించింది. ఏడేళ్ల బిడ్డకు తల్లిగా ఓవైపు కుటుంబాన్ని చూసుకుంటూనే, మరోవైపు స్ఫూర్తిదాయక ప్రదర్శనతో ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన కోనేరు హంపి 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్న విశేషాలు ఆమె మాటల్లోనే..నిద్రలేని రాత్రులు.. ఓటమి భారం.. ఇక చెస్ ఆడగలనా అనే ప్రశ్నలు.. వీటన్నింటికి ఈ విజయం సమాధానం చెప్పింది. నా వయసు ఇప్పుడు 37 ఏళ్లు. ఈ దశలో సాధారణంగా క్రీడాకారులు ఆటలో ప్రభ కోల్పోతుంటారు. ఈ ఏడాది రెండు టోర్నీల్లో ఎదురైన పరాభవాలు నా మదిలో ఆటపై అనేక ప్రశ్నలు ఉత్పన్నమయ్యేలా చేశాయి. ఇకపై నేను చెస్ ఆడగలనా? లేక ఆటకు వీడ్కోలు పలుకుదామా? అనే మానసిక స్థితి నుంచి మరోసారి ప్రపంచ ర్యాపిడ్ చాంపియన్‌గా నిలవడం చాలా సంతోషంగా ఉంది. మరి కొంతకాలం చెస్‌తో నా ప్రయాణం కొనసాగించేందుకు ఈ ప్రపంచ ర్యాపిడ్ చెస్ టైటిల్




ఉత్ప్రేరకాన్ని అందించింది. భగవద్గీతలోని కొన్ని శ్లోకాలు కూడా నాలో నూతన ఉత్తేజాన్ని నింపాయి. అంత:కరణ శుద్ధితో మన పని మనం చేస్తూ ఉంటే ఫలితాలు కచ్చితంగా వస్తాయనేది నా జీవితంలో ఈ విజయంతో రుజువైంది.తాడో పేడో..2019లో మాస్కోలో జరిగిన వరల్డ్ ర్యాపిడ్ చాంపియన్‌షిపలో టైటిల్ గెలవాలన్న పట్టుదలతో తలపడి విజయం సాధించా. కానీ, ఈసారి మాత్రం కెరీర్ కొనసాగించాలా? లేక రిటైర వ్వాలా అన్న విషయమై ఓ నిర్ణయానికి రావాలన్న ఆలోచనతో బరిలోకి దిగా. టోర్నీ ప్రారంభంలో ఎదురైన ఓటములు నాలో మరింత కసి పెంచాయి. తాడో పేడో తేల్చుకుందామనే ధోరణిలో మిగిలిన గేమ్‌ల్లో ఆడి గెలిచా. ఈ విజయం నా కెరీర్‌లోనే అత్యుత్తమమైనది.కొవిడ్ తర్వాతచాలా మార్పులుమాస్కోలో జరిగిన పోటీల్లో నేను ప్రపంచ ర్యాపిడ్ చెస్ టైటిల్‌ను తొలిసారి గెలిచిన ప్పటికి, ఇప్పటికి ఆటలో చాలా మార్పులు వచ్చాయి. గ్రాండ్ మాస్టర్ల ఎత్తుల్లో వేగం, వ్యూహాత్మకత పెరిగింది. ఆన్‌లైన్ చెస్ సాహిత్యం పెరగడంతో విభిన్న ప్రారంభ ఎత్తులను ప్లేయర్లు భయం లేకుండా ప్రయోగిస్తున్నారు. ఆన్‌లైన్ చెస్ పోటీలు పెరగ డంతో సాధనకు అవకాశాలు అధికమయ్యాయి. కాలాను గుణంగా వచ్చిన మార్పులను గమనించి, నేను నా ఆటకు పదును పెట్టడంతో మళ్లీ విజయాల బాట పట్టా. ఈ టోర్నీ కోసం ఆన్‌లైన్ చెస్ ప్రాక్టీసు పోటీల్లో ఎక్కువ పాల్గొన్నా. చెస్ పజిల్స్‌ను వేగంగా పరిష్కరించే సాధన కూడా బాగా ఉపకరించింది.

ర్యాపిడ్ కఠినమైనదిక్లాసికల్‌లో మేటి చెస్ క్రీడాకారిణిగా నాకు పేరు ఉంది. ఈ ఆధునిక చెస్‌లో క్లాసికల్‌లో సాధించిన ఫలితాలు ర్యాపిడ్‌లో లభించడం కష్టంగా మారింది. ర్యాపిడ్ ఫార్మాట్ అంత వైవిధ్యంగా, కఠినంగా ఉంటుంది. అలాంటి ర్యాపిడ్‌లో కూడా రెండుసార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలవడం ఆనందంగా ఉంది. ఇక.. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనున్న ఫిడే గ్రాండ్ ప్రీ టోర్నీ కోసం సన్నద్ధమవ్వాలనుకుంటున్నా.ప్రధాని మోదీ ప్రశంసహంపిని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల్లో ముంచెత్తారు. 'ప్రపంచ ర్యాపిడ్ చాంపియన్‌షిప గెలిచిన హంపికి అభినందనలు. ఆమె పట్టుదల, అద్భుత నైపుణ్యాలు సదా స్ఫూర్తి నింపుతాయి. ర్యాపిడ్ టైటిల్ రెండుసార్లు అందుకోవడంతో ఈ గెలుపు ఆమెకు మరింత చరిత్రాత్మకం' అని పేర్కొన్నారు.

# స్టీలర్స్..అదుర్స్ టోర్నీ ఆసాంతం అదరగొట్టిన హరియాణా స్టీలర్స్..

ప్రొ కబడ్డీ లీగ్ టైటిల్‌ను తొలిసారి ముద్దాడింది. ఆదివారం జరిగిన ఫైనల్లో హరియాణా 32-23తో మూడుసార్లు చాంపియన్ పట్నా పైరేట్స్‌ను చిత్తు చేసింది.తొలిసారి టైటిల్ కైవసంఫైనల్లో పట్నా పైరేట్స్ చిత్తుపుణె: టోర్నీ ఆసాంతం అదరగొట్టిన హరియాణా స్టీలర్స్.. ప్రొ కబడ్డీ లీగ్ టైటిల్‌ను తొలిసారి ముద్దాడింది. ఆదివారం జరిగిన ఫైనల్లో హరియాణా 32-23తో మూడుసార్లు చాంపియన్ పట్నా పైరేట్స్‌ను చిత్తు చేసింది. రైడర్ శివం పటారే 9 పాయింట్లు.. ఆల్‌రౌండర్ మహ్మద్రెజా (7



పాయింట్లు) హైలైట్‌గా నిలిచారు. పట్నా స్టార్ రైడర్ దేవాంక్ (5 పాయింట్లు)తోపాటు అయాన్ (3 పాయింట్లు)ను కట్టడి చేయడంలో హరియాణా డిఫెన్స్ విజయం సాధించింది. వీరిద్దరూ ఎక్కువ సేపు బెంచ్‌కే పరిమితం కావడం పట్నా స్కోరింగ్‌పై ప్రభావం చూపింది. పైరేట్స్ తరఫున గుర్‌దీప్ 6 టాకిలింగ్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆరంభం నుంచే వ్యూహాత్మకంగా ఆడిన హరియాణా..ఏదశలోనూ పట్నాకు పుంజుకొనే అవకాశం ఇవ్వలేదు.

ఫస్టాఫ్‌లో పైరేట్స్ ఓ మాదిరిగా పోరాడినా.. ద్వితీయార్థంలో హరియాణా జోరు ముందు నిలవలేక పోయింది. విజేత హరియాణా స్టీలర్స్‌కు రూ.3 కోట్లు, రన్నరప్ పట్నా పైరేట్స్‌కు రూ. 1.8 కోట్లు ప్రైజ్‌మనీగా లభించింది.

# వజ్రావజ్రాన్ని అందించారు

నితీశ్ కుమార్ తండ్రి ముత్యాలు భారత మాజీ కెప్టెన్, కామెంటేటర్ సునీల్ గవాస్కర్‌ను బ్రాడ్‌కాస్టర్ బాక్స్‌లో ప్రత్యేకంగా కలిశాడు. ఆ సమయంలో గవాస్కర్‌కు ముత్యాలు పాదాభివందనం చేయడంతో... వజ్రావజ్రాన్ని అందించారునితీశ్ తండ్రితో గవాస్కర్మెల్‌బోర్న్: నితీశ్ కుమార్ తండ్రి ముత్యాలు భారత మాజీ కెప్టెన్, కామెంటేటర్



సునీల్ గవాస్కర్‌ను బ్రాడ్‌కాస్టర్ బాక్స్‌లో ప్రత్యేకంగా కలిశాడు. ఆ సమయంలో గవాస్కర్‌కు ముత్యాలు పాదాభివందనం చేయడంతో.. సన్నీ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. ఈ సందర్భంగా 'మీ వల్లే ఈరోజు నాకళ్లలో నీళ్లు తిరిగాయి. మీ త్యాగం వల్లే దేశానికి ఓ వజ్రం లభించింద'ని గవాస్కర్ కొనియాడాడు. హృద్యమైన ఆ దృశ్యాన్ని చూసి నితీశ్ తల్లి కూడా ఉబికి వస్తున్న కన్నీటిని ఆపుకోలేక పోయింది. ఆ తర్వాత ముత్యాలు విలేకరులతో మాట్లాడుతూ.. నితీశ్ 99 రన్స్ వద్ద ఉన్నప్పుడు తానెంతో ఒత్తిడికి గురయ్యానని చెప్పాడు. అయితే, సిరాజ్ జాగ్రత్తగా ఆడడంతో తన కుమారుడికి సెంచరీ పూర్తి చేసే అవకాశం వచ్చిందని అన్నాడు. ఇందుకు సిరాజ్‌కు కృతజ్ఞతలు చెప్పాడు. ముత్యాలు తెలుగులో మాట్లాడగా, నితీశ్ సోదరి తేజస్వి ఇంగ్లిషలో తర్జుమా చేసింది. తేజస్వి ప్రస్తుతం ఉజ్బెకిస్థాన్‌లో మెడిసిన్ చదువుతోంది.'ఈ అపురూప క్షణాలకు దూరం కావద్దన్న ఆలోచనతోనే ఆస్ట్రేలియా వచ్చాం. తమ్ముడి కోసం నాన్న ఎంతో కష్టపడ్డారు. బయటకు వెళ్లినప్పుడు తన కోసం కాకుండా నితీశ్ కోసమే ఆహారం తీసుకెళ్లేవారు. ప్రాక్టీస్ ముగిసేంతవరకు కనిపెట్టుకొని ఉండేవార'ని తేజస్వి తెలిపింది. తన తల్లి కూడా నితీశ్‌కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసిందని చెప్పింది. ఎంత ఎదిగినా తన తమ్ముడు ఒదిగి ఉంటాడనే నమ్మకాన్ని వ్యక్తం చేసింది. పేదరికం నుంచి వచ్చిన అతడికి అన్నీ తెలుసని చెప్పింది.


## అటా.. ఇటా?ఓవైపు నితీశ్ తన శతక పోరాటంతో బాక్సింగ్ డే టెస్టులో భారత్‌ను పోటీలోకి తీసుకురాగా

రోవైపు 105 పరుగుల ఆధిక్యంతో బరిలోకి దిగిన ఆసీసకు మన పేస్ త్రయం పదునైన బంతులతో ముకుతాడు వేసింది.అఓవైపు నితీశ్ తన శతక పోరాటంతో బాక్సింగ్ డే టెస్టులో భారత్‌ను పోటీలోకి తీసుకురాగా.. మరోవైపు 105 పరుగుల ఆధిక్యంతో బరిలోకి దిగిన ఆసీసకు మన పేస్ త్రయం పదునైన బంతులతో ముకుతాడు వేసింది. ఫలితంగా ఆ జట్టురెండో ఇన్నింగ్స్‌లో 91 రన్స్‌కే 6 వికెట్లను కోల్పోయింది. ఇక మిగిలిన వికెట్లు తీయడం ఎంతసేపు.. భారత్ ముందు ఓ మాదిరి ఛేదనే ఉండొచ్చు? అని అనుకున్న వేళలబుషేన్-కమిన్స్ పోరాట బాధ్యతనుటెయిలెండర్లు తీసుకున్నారు. లియోన్-బోలాండ్ ఆఖరి వికెట్‌కు అజేయంగా 55 రన్స్ జోడించి బుమ్రా బృందానికి చుక్కలు చూపించారు. దీనికి తోడు మన ఫీల్డింగ్ వైఫల్యం కూడా ఆసీసకు కలిసొచ్చింది. ఈ నేపథ్యంలో ఆఖరి రోజు ఆటపై అంతటా ఆసక్తి నెలకొంది.బాక్సింగ్ డే టెస్టు రసకందాయంలో పడింది. నాలుగో రోజు ఆదివారం భారత బౌలర్ల అద్భుత ప్రదర్శనకు.. ఆసీస్ టెయిలెండర్ల పోరాటానికి మధ్య ఆసక్తికర పోరు జరిగింది. ఈకారణంగా ఆఖరి రోజు సోమవారం ఇరుజట్ల మధ్య విజయం దోబూచులాడే పరిస్థితి నెలకొంది. చివరి వరుస బ్యాటర్లు లియోన్ (41 బ్యాటింగ్), బోలాండ్ (10 బ్యాటింగ్) మొండిగా క్రీజులో నిలవడంతో ఆతిథ్య జట్టు ఇప్పటికే 333 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలిస్తుండడంతో ఆసీస్ తమ రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేయకుండా కొనసాగించింది. దీంతో ప్రస్తుతం 9 వికెట్లకు 228 పరుగులతో నిలిచింది. లబుషేన్ (70) అర్ధసెంచరీ సాధించగా, కమిన్స్ (41) అండగా నిలిచాడు. బుమ్రాకు నాలుగు, సిరాజ్‌కు మూడు వికెట్లు దక్కాయి. అంతకుముందు 358/9 ఓవర్‌నైట్ స్కోరుతో బరిలోకి దిగిన భారత్ పోరాటం 21 బంతుల్లోనే ముగిసింది. సెంచరీ హీరో నితీశ్ (114)ను లియోన్ అవుట్ చేయడంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 369 పరుగులకు ఆలౌటైంది. బోలాండ్, కమిన్స్, లియోన్‌లకు మూడేసి వికెట్లు దక్కాయి. ఒకవేళ భారత్ ముంగిట 350 పరుగుల లక్ష్యమేర్పడితే రోజంతా దీటుగా ఆడి చరిత్రాత్మక విజయంపై కన్నేస్తుందా? లేక డ్రా కోసం ఆడుతుందా? అనేది నేడు చూడాల్సిందే.కాన్‌స్టాసపై ప్రతీకారం: 105 పరుగుల ఆధిక్యంతో ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించగా.. పేసర్ బుమ్రా వారినేమాత్రం కుదురుకోనీయలేదు. అతడికి తోడు సిరాజ్, ఆకాశ్ సైతం కట్టుదిట్టమైన బంతులతో దాడికి దిగారు. దీంతో ఆసీస్ పరుగుల వేటలో వెనుకబడి వికెట్లను కోల్పోయింది. అయితే జైస్వాల్ మూడు క్యాచ్‌లను వదిలేయడం



ఆసీసకు బాగా కలిసివచ్చింది. లేకుంటే ఈపాటికి భారత్ రెండో ఇన్నింగ్స్ ఆరంభమయ్యేది. ముందుగా అరంగేట్రంలోనే హాఫ్ సెంచరీ బాదిన ఓపెనర్ కాన్‌స్టాస్ (8)పై ఈసారి బుమ్రా ప్రతీకారం తీర్చుకున్నాడు. ఏడో ఓవర్‌లో అతడి లెంగ్త్ బాల్.. సామ్ బ్యాట్, పాడ్ మధ్య నుంచి వెళ్లి మిడ్ వికెట్‌ను ఎగరగొట్టింది. దీంతో బుమ్రా ప్రేక్షకుల వైపు చూస్తూ ఇంకా అరవండి అంటూ సైగలు చేస్తూ సంబరాలు చేసుకున్నాడు. అటు సిరాజ్ ఈసారి క్రమశిక్షణగా బౌలింగ్ చేస్తూ ఖవాజా (21), స్మిత్ (13) వికెట్లను తీశాడు. మరోవైపు వన్‌డౌన్ బ్యాటర్ లబుషేన్ మాత్రం పట్టుదలగా క్రీజులో నిలిచాడు. మరో ఎండ్‌లో బుమ్రా వికెట్ల వేట మాత్రం ఆగలేదు. 34వ ఓవర్‌లో హెడ్ (1), మార్ష్ (0)లతో పాటు తన తర్వాతి ఓవర్‌లో క్యారీ (2)ని అవుట్ చేయడంతో ఆసీస్ 91/6 స్కోరుతో తీవ్ర ఇబ్బందుల్లో పడింది. ఈ దశలో 150 రన్స్ చేయడం కూడా కష్టమే అనిపించింది. కానీ లబుషేన్‌కు కెప్టెన్ కమిన్స్ జత కలిసి వికెట్ల పతనాన్ని అడ్డుకున్నాడు. మరోవైపు ఈ ఇద్దరి క్యాచ్‌లను జైస్వాల్ వదిలేశాడు. ఆ తర్వాత లబుషేన్ అర్ధసెంచరీ పూర్తి చేయడంతో పాటు కమిన్స్‌తో కలిసి ఏడో వికెట్‌కు 57 పరుగులు జోడించాడు. చివరి సెషన్‌లో లబుషేన్‌ను సిరాజ్ ఎల్బీ చేసి జట్టుకు ఉపశమనం కలిగించాడు. ఆ తర్వాత కాసేపటికే స్టార్క్ (5) రనౌట్ కాగా కమిన్స్‌ను జడేజా పెవిలియన్‌కు చేర్చాడు.చివర్లో పోరాటం: ఆసీస్ స్కోరు 173/9 దగ్గర వారి ఆధిక్యం 278 పరుగులు. క్రీజులో ఉన్నది లియోన్, బోలాండ్. దీంతో చివరి వికెట్ తీయడం ఎంతో సేపు పట్టదన్న అంచనాలో భారత్ ముందు 300 పరుగుల్లోపే లక్ష్యం ఉంటుందని అంతా భావించారు. కానీ ఈ 'తోక' జోడీ బౌలర్లకు చుక్కలు చూపించింది. వారెంత ప్రయత్నించినా నాలుగో రోజు ఆసీసను ఆలౌట్ చేయలేకపోయింది. లియోన్ 5 పరుగుల వద్ద ఉన్నప్పుడు సిరాజ్ అతడి రిటర్న్ క్యాచ్‌ను వదిలేశాడు. ఆ చాన్స్‌ను వినియోగించుకుంటూ చూస్తుండగానే ఆధిక్యాన్ని 300కు చేర్చాడు. ఇప్పటికే ఈ జోడీ పదో వికెట్‌కు అజేయంగా 55 పరుగులు జోడించగా.. సంయుక్తంగా 119 బంతులను ఎదుర్కోవడం విశేషం.

## యశస్వి జైస్వాల్ అరుదైన ఘనత.. ఎంసీజీలో యువ బ్యాటర్ ఏం సాధించాడంటే..?




ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్ టెస్టులో భారత జట్టు స్టార్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ యశస్వి జైస్వాల్ హాఫ్ సెంచరీతో స్పెషల్ జాబితాలో చేరాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 82 పరుగులు చేసిన యశస్వీ సెంచరీకి కొద్ది పరుగుల దూరంలో అవుట్ అయ్యాడు. రెండో ఇన్నింగ్స్‌లోనూ సత్తా చాటాడు. యశస్వీ తన టెస్టు కెరీర్‌లో పదో అర్ధ సెంచరీని నమోదు చేశాడు. ఈ టెస్టులో ఆతిథ్య ఆస్ట్రేలియా భారత్‌కు 340 పరుగుల విజయలక్ష్యాన్ని ఆస్ట్రేలియా నిర్దేశించింది.ండో ఇన్నింగ్స్‌లో టీమిండియా కేవలం 33 పరుగులకు కీలకమైన మూడు వికెట్లను కోల్పోయింది. ఆ తర్వాత యశస్వి, రిషబ్ పంత్ కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. అయితే, 121 వద్ద భారత్‌కు నాలుగో దెబ్బ తగిలింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా.!

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో సినీనటుడు అల్లు అర్జున్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టులో నేడు విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై అల్లు అర్జున్‌కి బెయిల్ ఇవ్వొద్దంటూ చిక్కడపల్లి పోలీసులు కౌంటర్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ రెండు పిటిషన్‌లపై నేడు విచారణ జరిగింది. అల్లు అర్జున్ తరపు లాయర్‌లు బెయిల్ మంజూరు చేయాలంటూ తమ వాదనలు ధర్మాసనంకు వినిపించారు. అయితే ఇరు పక్షల వాదానలు విన్న నాంపల్లి కోర్టు.. తీర్పును జనవరి 3కు వాయిదా వేసింది.

పుష్ప2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొకిసలాట ఘటనలో పోలీసులు ఇటీవల అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన విషయం



తెలిసిందే. అయితే అదే రోజు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. నాలుగు వారాలపాటు ఈ బెయిల్‌ను మంజూరుచేసిన కోర్టు రూ.50 వేల వ్యక్తిగత బాండ్లు చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌కు సమర్పించాలని ఆదేశించింది. మరోవైపు నాంపల్లి కోర్టు అతడికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. తాజాగా ఈ రిమాండ్ ముగియడంతో అదే రోజు ఆయన వర్చువల్‌గా కోర్టుకు హాజరయ్యారు. అప్పుడే అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా పడింది. అయితే నాంపల్లి కోర్టు నేడు విచారణ చేపట్టి.. తీర్పును జనవరి 03కి వాయిదా వేసింది.

# ఘాటీలో ఘాటైన పాత్ర కెరీర్ బిగినింగ్‌లో గ్లామర్ పాత్రల్లో ఓ వెలుగు వెలిగింది అనుష్క

కెరీర్ బిగినింగ్‌లో గ్లామర్ పాత్రల్లో ఓ వెలుగు వెలిగింది అనుష్క. అయితే.. 'అరుంధతి' తర్వాత ఆమె నుంచి రెగ్యులర్ గ్లామర్ పాత్రలు కాకుండా, అభినయానికి ఆస్కారమున్న పాత్రల్నే ఆడియన్స్ ఆశించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఆమె చేసిన వేదం, బాహుబలి ఫ్రాంచైజీ, రుద్రమదేవి, సైజ్ జీరో, భాగమతి, నిశ్శబ్ధం, మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాలు ఆమెను నటిగా గౌరవప్రదమైన స్థానంలో కూర్చోబెట్టాయి. ఆ వరుసలో ఆమె చేస్తున్న మరో వైవిధ్యమైన సినిమానే 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఉత్తరాంధ్ర గంజాయి తోటల నేపథ్యంలో సాగే విభిన్న కథాచిత్రమని తెలుస్తున్నది. ఇందులో అనుష్క పాత్ర ఊహలకు అతీతంగా ఉంటుందని సమాచారం. ఇటీవల విడుదలైన టీజర్‌లో.. అనుష్క బస్‌లో ఓ వ్యక్తిని మర్డర్ చేసే సన్నివేశం సినిమాపై అంచనాలు పెంచేసింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ 80 శాతం పూర్తయింది. ట్కక్లైమాక్స్ షూట్ మాత్రమే మిగిలివుంది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా నడుస్తున్నది. జనవరి చివరివారం నుంచి ట్కక్లైమాక్స్ షూట్ ఉంటుందని తెలుస్తున్నది. ఏప్రిల్ 18న చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సాయిమాధవ్ బుర్రా ఈ సినిమాకు సంభాషణలు అందిస్తున్న



# ఆమెతో పనిచేస్తే.. మాయలో పడిపోవాల్సిందే.. అలియాపై జిగ్రా దర్శకుడి ఇంట్రెస్టింగ్ కామెంట్స్



'అలియాభట్ ఓ మాయ.. ఒక్కసారి ఆమెతో పనిచేస్తే ఆ మాయలో ఎవరైనా పడిపోవాల్సిందే. ఆమె ఆరా మనల్ని కూడా కమ్మేస్తుంది.' అంటున్నారు దర్శకుడు వాసన్‌బాల. ఇటీవలే అలియాతో ఆయన 'జిగ్రా' సినిమా తెరకెక్కించారు. ఫలితం ఆశించిన స్థాయిలో లేకపోయినా.. అలియాతో పనిచేశానన్న తృప్తి మాత్రం 'జిగ్రా' వల్ల లభించిందని ఆయన అన్నారు. ' 'జిగ్రా' సీరియస్ సబ్జెక్ట్.ఆ కథలో కామెడీ లేదు. కానీ సెట్ అంతా ఎప్పుడు కామెడీగా ఉండేది. కారణం అలియాభట్. తను నవ్వుతూ అందర్నీ నవ్విస్తూ ఓ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని క్రియేట్ చేయడం అలియా స్పెషాలిటీ. ఆమెతో ఒక్కసారి పనిచేశాక.. మళ్లీ ఇంకొకరితో పనిచేయడం చాలా కష్టం. ఎందుకంటే తనే గుర్తుకొస్తుంటుంది..' అంటూ మాట్లాడారు వాసన్‌బాలా. దీనిబట్టి అలియా మాయ ఏ రేంజ్‌లో ఉంటుందో అర్థంచేసుకోవచ్చు.

# 'గేమ్ ఛేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్‌గా ఏపీ డిప్యూటీ సీఎం.!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు(%ణఅశ్రీ ఝయబ%) నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ్ %-% శంకర్ %-% దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి.అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. ప్రీ రిలీజ్ వేడుకను ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించబోతున్న



విషయం తెలిసిందే. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను టీం ఇన్‌వైట్ చేయనున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే ఇదే విషయంపై నిర్మాత దిల్ రాజు నేడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో మంగళగిరి జనసేన కార్యాలయంలో భేటీ అయ్యాడు. దిల్ రాజు గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి చీఫ్ గెస్ట్‌గా పవన్ రావాలని దిల్ రాజు కోరడంతో జనసేనాని ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. ఇక ఈ ప్రీ రిలీజ్ వేడుకను సమాచారం.

## 2025 సంవత్సరం మాత్రం నిధి అగర్వాల్‌దే!



అందాల నిధికి 2024 సంవత్సరం నిరాశనే మిగిల్చింది. కానీ 2025 మాత్రం నాదే అని అంటోంది నిధి అగర్వాల్. రాబోయే నూతన సంవత్సరంలో ఆమె నటించిన రెండు భారీ సినిమాలు బాక్సాఫీస్‌ని పలకరించబోతున్నాయి. ఈ నేపథ్యంలో నూతన సంవత్సరంపై ఆమె ఎన్నో ఆశలు పెట్టుకుని, ఎంతో ఆశగా ఎదురు చూస్తోంది.నిధి అగర్వాల్.. పేరుకు తగ్గట్టే అందాల నిధి. కానీ అవకాశాలు మాత్రం అంతంత మాత్రమే. మంచి బ్రేక్ కోసం ఈ అమ్మడు ఎదురు చూస్తుంది. అయితే 2025 మాత్రం తనదే అంటుందీ భామ. 2025 తన కెరీర్‌లో మరిచిపోలేని అనుభూతుల్ని ఇస్తుందని కాన్ఫిడెంట్‌గా చెబుతూ.. న్యూ ఇయర్‌కి వెల్‌కమ్ చెబుతోంది. 2025పై ఆమె అంత కాన్ఫిడెంట్‌గా ఉండటానికి కారణం లేకపోలేదు.. అదేంటంటే..న్యూ ఇయర్ కోసం క్యూరియస్‌గా వెయిట్ చేస్తోంది బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ నిధి అగర్వాల్. ఆమె నటించిన రెండు బిగ్ టికెట్ మూవీస్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'హరి హర వీరమల్లు', రెబల్ స్టార్ ప్రభాస్ 'ది రాజా సాబ్' చిత్రాలు 2025వ సంవత్సరంలో రిలీజ్‌కు రెడీ అవుతున్నాయి. ఈ రెండు ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్స్ తనను ప్రేక్షకులకు మరింత దగ్గర చేయడమే కాకుండా.. బిజీ హీరోయిన్‌ని చేస్తాయని ఈ అందాల నిధి ఆశిస్తోంది.

## అభిమానులకు 'కెజియఫ్' స్టార్ సంచలన లేఖ



రాకింగ్ స్టార్ యష్.. రాబోతోన్న తన బర్త్‌డేను పురస్కరించుకుని అభిమానులకు ఓ సంచలన లేఖను రాశారు. నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుతూ.. అసలైన అభిమానం అంటే ఏమిటో చెబుతూ.. అభిమానులకు ఆయన రాసిన లెటర్‌లో ఏముందంటే.. రాకింగ్ స్టార్ యష్ 'కెజియఫ్' ఫ్రాంచైజీ చిత్రాలతో గ్లోబల్ రేంజ్ స్టార్ డమ్‌ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఆ సినిమాల తర్వాత ఆయన చేసే సినిమా కోసం అంతా ఎంతగానో ఎదురు చూస్తున్నారు. అయితే తనని ఇంతడి వాడిని చేసిన అభిమానులపై యష్ ఎంతో కృతాజ్ఞతాభావంతో ఉంటారు. అందుకే త్వరలో తన పుట్టినరోజు రానున్న తరుణంలో.. అభిమానులకు తన హృదయంలో ప్రత్యేకమైన స్థానం ఇచ్చిన యష్, వారికి ఓ ప్రత్యేకమైన లేఖను రాశారు. సినిమా థియేటర్లుఈ లేఖలో.. ఈ ఏడాది పూర్తవుతున్నందున అందరూ వేడుకలను నిర్వహించుకునే వారు, అలాగే తన పుట్టినరోజును సెలబ్రేట్ చేసుకునే అభిమానులు అందరూ ఆరోగ్యం, భద్రతలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ లెటర్‌లో యష్ పేర్కొన్నారు. ఇలాంటి వేడుకల్లో పాల్గొనటం కంటే అభిమానులు వారి గొప్ప లక్ష్యాలను చేరుకుంటున్నారని తెలిసి ఎంతో సంతోషపడతానని యష్ ఈ సందర్భంగా తెలియజేశారు. యష్ తన అభిమానులను ఉద్దేశించి రాసిన హృదయపూర్వక లేఖలో ప్రేమను వ్యక్త పరిచే విధానాన్ని మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు. అలా ఎందుకు ఆయన చెప్పారంటే..

## చెంచుల యువరాణిగా ప్రీతి ముకుందన్.. 'కన్నప్ప' నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్



ఒకవైపు ఫ్యామిలీ గొడవలతో సతమవుతున్న మంచు ఫ్యామిలీ.. మరోవైపు తమ కలల ప్రాజెక్ట్ కన్నప్పను పూర్తి చేసే పనిలో పడింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు.హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న ప్రీతి ముకుందన్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో ప్రీతి కన్నప్ప ఇష్టసఖి, చెంచుల యువరాణి నెమలి పాత్రలో నటిస్తుంది."అందంలో సహజం.. తెగింపులో సాహసం.. ప్రేమలో అసాధారణం.. భక్తిలో పారవశ్యం.. కన్నప్పకి సర్వస్వం చెంచుల యువరాణి నెమలి అంటూ" ప్రీతి ముకుందన్ ఫస్ట్‌లుక్‌ను పంచుకుంది.

## బన్నీ అరెస్టును సమర్థించిన పవన్ కళ్యాణ్.. సంధ్య థియేటర్ ఘటనపై స్పందించిన ఏపీ డిప్యూటీ సీఎం



పుష్ప 2 విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై తొలిసారి స్పందించారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.ఆయన మాట్లాడుతూ.. గోటితో పోయేదాన్ని గొడ్డలి దాకా తెచ్చారు. థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన అనంతరం ఆమె ఇంటికి వెళ్లి పరమర్శించాల్సింది. ఈ విషయంలో మానవతా దృక్పథం లోపించనట్లైంది. ఈ ఘటన జరిగిన తర్వాత అల్లు అర్జున్ సంతాపం తెలపకున్న.. చిత్రబృందం అయిన సంతాపం తెలపాల్సింది. సీఎం రేవంత్ రెడ్డి పేరు అల్లు అర్జున్ మర్చిపోవడంతో అతడిని అరెస్ట్ చేశారు అనడం సరికాదు. బన్నీ స్థానంలో రేవంత్ ఉన్న అలాగే అరెస్ట్ చేస్తారు. చట్టం ఎవరికీ చుట్టం కాదని.. ఈ విషయాన్ని గుర్తు చేసుకోవాలంటూ పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861